

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

నల్లగొండ fb.com/vaartha

PUBLISHED FROM NALGONDA, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

31-7-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 181 పేజీలు : 10+4 వెల : 6.50


**పాక్‌లో బాంబు పేలుడు.. 35 మంది మృతి**

5లో

**అప్పుల జాబితాలో అగ్రభాగాన ఎపి**


## భారీ అజెండాతో నేడు
# కేబినెట్ భేటీ

### 50 అంశాలపై చర్చించేందుకు కసరత్తు పూర్తి
### గవర్నర్ వెనక్కి పంపిన బిల్లులపై చర్చ
### వరద కారణంగా భారీగా ఆస్తి నష్టం- ప్రాణ నష్టం



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూలై30:** భారీ అజెండాతో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు అధ్యక్షతన రాష్ట్ర మంత్రి వర్గం సోమవారం సమావేశం కానుంది. మధ్యాహ్నం 2 గంటలకు డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర కేబినెట్ సమావేశం ప్రారంభం కానుంది. దాదాపు 40 నుంచి 50 అంశాలపై కేబినెట్ సమావేశంలో చర్చ జరగనున్నట్లు ముఖ్యమంత్రి కార్యాలయం తెలిపింది. రాష్ట్రంలో కురిసిన భారీ నుంచి అతి భారీ వర్షాల నేపథ్యంలో సంభవించిన వరదలు,సంబంధిత అంశాలు,ప్రభుత్వ చర్యలపై మంత్రివర్గం సమీక్షించనుంది. అకాల వర్షాల నేపథ్యంలో రాష్ట్ర వ్యవసాయ రంగంలో తలెత్తిన పరిస్థితులపై అంచనా వేస్తూ... అవనుసరించాల్సిన ప్రత్యామ్నాయ వ్యవసాయ విధానాలపై కూడా కేబినెట్ చర్చించనుంది. వర్షాలు,వరదల కారణంగా ఆస్తి నష్టం, పంట నష్టం,ప్రాణ నష్టం జరగడంతో మంత్రివర్గం ఈ విషయాలపై చర్చించేందుకు సన్నద్ధమైంది. రాష్ట్రంలో ఉధృతంగా కురిసన వర్షాల వల్ల వాగులు, వంకలు పొంగిపొర్లి రోడ్లు తెగిపోవడం,రవాణా మార్గాలకు జరిగిన నష్టంపై కూడా మంత్రివర్గం అంచనా వేయనుంది. యుద్ధ ప్రాతిపదికన రోడ్లను తిరిగి పునరుద్ధరించడం కోసం చేపట్టనున్న చర్యలపై మంత్రివర్గం చర్చించనుంది. విశ్వసనీయ సమాచారం ప్రకారం.. విఆర్ఏల క్రమబద్ధీకరణ, సర్దుబాటుపైనా... సమావేశంలో చర్చ జరిగే అవకాశం ఉంది. రైతు రుణమాఫీ,గృహలక్ష్మీ, బీసీ,మైనారిటీలకు లక్ష రూపాయల ఆర్థిక సాయం దళితబంధు సహా కీలకమైన పథకాలు అమలు,పురోగతి,తీసుకోవాల్సిన నిర్ణయాలపైనా చర్చ జరగనుంది. ఆర్థిక పర అంశాలు చర్చకొచ్చే అవకాశం ఉంది. రంగారెడ్డి జిల్లా బుద్వేల్‌లో ప్రభుత్వ భూములఅమ్మకానికి ప్రతిపాదనతోపాటు హైదరాబాద్ మెట్రో రైల్ విస్తరణ ప్రతిపాదనలు... కేబినెట్ ముందుకు రానున్నాయి. కొత్తగా ఐదు కారిడార్ల విస్తరణ... మెట్రో రెండో దశలో బిహెచ్ ఈఎల్ నుంచి లక్డీకపూల్‌వరకు.. నాగోల్‌నుంచి ఎల్‌బినగర్ వరకు విస్తరించే ప్రతిపాదన,ఓఆర్ఆర్

≫2



## ఇస్రో డబుల్ హ్యాట్రిక్

### అంతరిక్షంలోకి దూసుకెళ్లిన పిఎస్ఎల్‌వి సి-56
### ఖచ్చితమైన కక్ష్యలో ఏడు సింగపూర్ ఉపగ్రహాలు

**శ్రీహరికోట, జూలై 30, ప్రభాత వార్త:** అంతరిక్ష పరిశోధనలో ఇస్రో డబుల్ హ్యాట్రిక్ సాధించింది. ఈ ఏడాది ఇప్పటికి వరుసగా ఆరు

≫2



# కాలికింద కంకర గండం!



### వాన వెలియగానే గుంతలు తేలిన రోడ్లు
### హైదరాబాద్ సహా అన్ని నగరాలు, పట్టణాల్లో రహదారులు అస్తవ్యస్తం
### 1416 కి.మీ మేర పంచాయతి రోడ్ల ధ్వంసం
### మరమ్మతులకు రూ. 600 కోట్లు అంచనా
### కరీంనగర్ కేబుల్ బ్రిడ్జి మూసివేత

**హైదరాబాద్, జులై 30 ప్రభాతవార్త:** తెలంగాణవ్యాప్తంగా వర్షాలతో ధ్వంసమైన రహదారులు వాహన చోదకుల సహనానికి పరీక్షగా మారినాయి.కరీంనగర్‌లో మానేరు నదిపై ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని నిర్మించిన కేబుల్ బ్రిడ్జిరోడ్డు అప్రోచ్ రోడ్డు కుంగిపోయి పగుళ్ళు రావడంతో రాకపోకలు నిలిపివేశారు. మానేరునదిపై కేబుల్‌బ్రిడ్జి నిర్మాణంతో కరీంనగర్-వరంగల్ రహదారి మధ్య దూరం తగ్గింది. తెలంగాణ జిల్లాలో వర్షంతో ఎక్కడికక్కడ గోతులమయం కావడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. తెలంగాణలోని జాతీయరహదారులు, ఆర్అండ్‌బి, పంచాయతీ రాజ్, మునిసిపల్, వ్యవసాయమార్కెట్ రోడ్లు, బ్రిడ్జిలు, కల్వర్టులు ధ్వంసమైనాయి. కొన్నిచోట్ల కంకరతేలి వాహనాల టైర్లనుంచి కంకరాళ్ళు బంతుల్లా ఎగురుతూ ఎపుడు ఎవ్వరి ప్రాణం మీదికి వస్తుందోఅనే అనిశ్చితితో ఆయా మార్గాల్లో ప్రయాణించే పాదాచారులు, ద్విచక్రవాహన దారులు అరచేతిలో ప్రాణాలను పెట్టుకొని వెళ్ళాల్సిన పరిస్థితి దాపురించింది. తాజావానలతో ములుగు జిల్లా జంపన్నవాగుపై దొడ్ల గ్రామం వద్ద ఉన్న వంతెన, ములుగు-బుద్దారం మధ్యరాళ్ళ వాగు మీద వున్న వంతెన, భూపాలపల్లిజిల్లా టేకుమల్ల గ్రామంవద్ద ఉన్నవంతెన కొట్టుకుపోయింది.

≫2



## కలవర పెడుతున్న కండ్లకలక!

### తెలంగాణలో పెరుగుతున్న కేసులు
### సరోజినీ కంటి ఆసుపత్రికి రోజుకు దాదాపు 40 దాకా..

**హైదరాబాద్, జూలై 30, ప్రభాతవార్త:** తెలంగాణలో కండ్లకలక కేసులు కలవర పెడుతున్నాయి. రోజు రోజుకు కళ్ల కలక కేసులు పెరుగుతున్నాయి. హైరాబాద్‌లోని సరోజినీదేవి కంటి ఆసుపత్రితోపాటు ఎల్వీప్రసాద్ ఆసుపత్రిలోనూ కేసుల సంఖ్య రోజు రోజుకు పెరుగుతోంది. ఒక్క సరోజిని ఆసుపత్రిలోనే రోజుకు 30 నుంచి 40 కేసులు నమోదవుతున్నట్టు తెలుస్తోంది.కళ్లకలక కేసులు తెలంగాణలోనే కాకుండా అటు ఆంధ్రప్రదేశ్ తో పాటు ఒడిశాలోనూ పెరుగుతున్నట్టు తెలుస్తోంది. నెల రోజుల్లో ఈ మూడు రాష్ట్రాల్లో 1000కి పైగాకేసులు నమోదైనట్టు తెలిసింది. వర్షాకాలంలో వైరస్‌తో వచ్చే వ్యాధుల సంఖ్య పెరుగుతుంటుంది. అందులో భాగంగా వర్షాకాలంలో వైరస్ ఇన్ఫెక్షన్స్ లలో కళ్ల కలక కూడా ఉందని వైద్యులు చెబుతున్నారు. వర్షాల వల్ల గాలిలో తేమ, చెమ్మ కారణంగా వైరస్, ఫంగల్ ఇన్ఫెక్షన్లు వ్యాపిస్తుంటాయని వైద్యులు చెబుతున్నారు. ప్రస్తుతం కళ్ల కలకతో హాస్పిటల్‌కి వస్తున్న బాధితుల్లో ఎక్కువ మందికి అడెనో వైరస్ వంటి ప్రత్యేక వైరస్ కారణమని పరీక్షల్లో తేలినట్టు కంటివైద్యులు చెబుతున్నారు. వైరస్ వల్ల వచ్చే ఫోలిక్యులర్ కళ్ల కలకతోకంటి చూపునకు ప్రమాదం

≫2

## ఐటిఆర్ ఫైలింగ్‌కు నేటితో గడువు పూర్తి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూలై30:** భారత్‌లో ఆదాయ పన్ను రిటర్నులు (ఐటీఆర్) దాఖలు చేసేవారి సంఖ్య క్రమంగా పెరుగుతోంది. 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆదాయ పన్ను రిటర్నులను దాఖలు చేయడానికి సోమవారంతో గడువు ముగియనుంది. ఇప్పటికే గడువు పొడిగిస్తూ వచ్చిన కేంద్రం ఈసారి మాత్రం గడువు పొడిగించేది లేదని స్పష్టం చేసింది. ఐటీ రిటర్నుల దాఖలుకు సోమవారం(జులై 31) తుది గడువు కావడంతో భారీ సంఖ్యలో రిటర్నులు దాఖలయ్యాయి.ఇప్పటి వరకు

≫2

# ఆ 900 కోట్ల నుంచి ఇవ్వొచ్చు

### వరద సాయంపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి
### మృతుల కుటుంబాలకు ప్రకటించిన రూ.4 లక్షల్లో మూడు కేంద్రానివే..
### ముంపు ప్రాంతాలపై నిర్లక్ష్యం వల్లే ఇంతటి భారీ నష్టం
### పంట బీమాను నిలిపివేసింది రాష్ట్ర ప్రభుత్వమే
### పదివేల ఆర్థిక సహాయం ఇప్పటికి ఇవ్వలేదు



వరంగల్ జిల్లాలో ఆదివారం ముంపు బాధితులను ఓదార్చుతున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**ప్రభాతవార్త- హన్మకొండ:** ఇటీవల కురిసన భారీవర్షాల వలన హనుమకొండ, వరంగల్‌లో ముంపుకు గురైనటువంటి రామన్నపేట, ఎస్ఆర్ నగర్, బిఆర్‌నగర్ ప్రాంతాలలో కేంద్ర మంత్రి వర్యులు, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్‌రెడ్డితో బిజెపిబృందం పర్యటించి ప్రస్తుత పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పంట నష్టపోయిన రైతులకు పదివేలు ఇస్తామని ఇప్పటి వరకు ఇవ్వలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పంట భీమా పథకం నిలిపివేసింది. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన ప్రధానమంత్రి ఫసల్‌బీమాపథకం అమలు చేయడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఎలాంటి పంట భీమా పథకాన్ని అమలు చేయకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. దీనిపై రైతులు హైకోర్టుకు వెళ్లారు. హైకోర్టు ఆదేశాలు ఇచ్చినా రైతులకు న్యాయం జరగలేదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర

≫2

## నేడు రాష్ట్రానికి కేంద్ర బృందం

### వరద ప్రాంతాల పరిశీలన

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూలై30:** తెలంగాణలో వరదల నేపథ్యంలో పరిస్థితిని తక్షణమే అంచాన వేసేందుకు సోమవారంనాడు రాష్ట్రానికి కేంద్ర బృందం రానుంది.కేంద్ర హోమ్‌శాఖ మంత్రి అమిత్‌షా ఆదేశాల మేరకు వివిధ మంత్రిత్వ శాఖల కేంద్ర బృందాన్ని కేంద్ర హోం శాఖ నియమించింది. ఎనిమిది శాఖల అధికారులతో కేంద్ర బృందం రానుంది. నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ సలహాదారు కునాల్ సత్యార్థి నేతృత్వంలోని ఆరుగురు సభ్యుల కమిటీ ఈనెల 31న (సోమవారం)రాష్ట్రంలో పర్యటించనుంది. ఎనిమిది శాఖల అధికారులతో కేంద్ర బృందం రానుంది. క్షేత్ర స్థాయిలో నష్టాలను కేంద్ర బృందం అంచనా వేసిన తర్వాత తెలంగాణ ప్రభుత్వం అందించనున్న వివరాలను కూడా జత పరుస్తూ కేంద్రానికి సమర్పిస్తుంది. అనంతరం అవసరమైతే కేంద్ర బృందం మరోసారి క్షేత్ర స్థాయిలో పర్యటించి నివేదికను కేంద్ర హోం

≫2

## రైతు బీమా తరహాలో ఇక
# కార్మిక బీమా

### డిజిటల్ కార్డు రూపకల్పనకు స్పెషల్ డ్రైవ్
### కార్మికుడి కార్డు రెన్యువల్ 10 యేండ్లకు పెంపు
### మంత్రి హారీష్



భవన నిర్మాణ కార్మికుల మహాసభలో మంత్రి మల్లారెడ్డితో ఫోన్‌లో మాట్లాడుతున్న మంత్రి హారీష్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:** ఏ ప్రగతికైనా మూల అధారం కార్మికుడేనని..ప్రభుత్వ, ప్రైవేటు అయినా నడిచేది కార్మికుడి కష్టం మీదనే..సంపాదించే ధనానికి ఇంధనం కార్మికుడి చెమట చుక్కేనని రాష్ట్ర అర్థిక, అరోగ్యశాఖ మంత్రి తన్నీరు హారీష్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని కోండా భూదేవి గార్డెన్‌లో అదివారం ఏర్పాటు చేసిన భవన నిర్మాణ రంగాల కార్మికుల జిల్లా మహాసభలో అయన పాల్గొని మాట్లాడారు. నా శక్తినంతా ఉపయోగిస్తా..కార్మికుల సంక్షేమం కోసం కృషి చేస్తా మీవెంట మీకుతోడుగా ఉంటా మీ అశీర్వాదం నాపై ఉండాలన్నారు. ప్రతి భవన నిర్మాణ కార్మికుడు కార్డు కలిగి ఉండాలన్నారు. కార్డు ఉంటేనే ప్రభుత్వ పథకాలకు అర్హులవుతారని తెలిపారు. కార్మికులు పిల్లలను మంచిగా చదివించాలని చదువుతోనే కుటుంబాల్లో వెలుగులు నిండుతాయన్నారు. కార్మికులు అరోగ్యంపై శ్రద్ధ పెట్టాలన్నారు.రైతు బీమా తరహాలో కార్మిక బీమా చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. డిజిటల్ కార్డుల రూపకల్పనకు స్పెషల్ డ్రైవ్ చేపడుతామన్నారు. ఈ మేరకు అప్పటికప్పుడే కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి, కమిషనర్ రాణికౌముదితో మాట్లాడారు. ఒక్కసారి కార్డు తీసుకుంటే 5యేండ్ల వరకు పని చేసేదని తిరిగి రెన్యూవల్ కోసం కార్మికులు పడుతున్న బాధులు చూసి ప్రభుత్వం కాలపరిమితి 10 యేండ్లకు పెంచిందన్నారు. కార్మికులు సాధారణంగా చనిపోతే రూ.1.30 వేలు ఇచ్చేవారిని దానిని రూ. 3 లక్షలకు పెంచనున్నట్లు వివరించారు. రైతు బీమా తరహాలో కార్మిక బీమా అందించడం జరుగుతుందన్నారు. కార్మిక, వైద్య శాఖ కారి ్మకుడి వైద్య సేవలపై చర్చించి రూ. 5లక్షల వరకు ఉచితంగా అరోగ్య శ్రీ వైద్య సేవలు ప్రభుత్వ, ప్రైవేటు

≫2



## తెలుగు ఫిల్మ్ ఛాంబర్ అధ్యక్షుడిగా దిల్‌రాజు

సెక్రెటరీగా డి. వరప్రసాద్... సి కల్యాణ్ పరాజయం

7లో

# పంట నష్టం రూ.1,200 కోట్లు

### 14.76 లక్షల ఎకరాల్లో దెబ్బతిన్న పంటలు
### అత్యధికంగా నష్టపోయిన పత్తి, వరి
### 6.5 లక్షల ఎకరాల ముంపులో పత్తి
### వ్యవసాయ శాఖ తాజా అంచనాలు



**హైదరాబాద్, జూలై 30, ప్రభాతవార్త :** తెలంగాణలో వారం రోజుల పాటు కురిసిన అతి భారీ వర్షాలతో వివిధ పంటలు తీవ్ర స్థాయిలో దెబ్బతిన్నాయి. గోదావరి నది రెండు వైపులా ఉప్పొంగి కిలోమీటర్ల మేర పంటలను ముంచెత్తుకుంటూ పారింది. ప్రాజెక్టులు, చెరువులు, నదీ పరివాహక ప్రాంతాలు తదితర చోటన పంట చేలు నీట మునిగాయి. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకూ మొత్తం 14.76 లక్షల ఎకరాల్లో వివిధ పంటలకు తీరని నష్టం వాటిల్లిందని వ్యవసాయ శాఖ అధికార వర్గాలు తాజాగా అంచనా వేశాయి. ఇందులో 10.76 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు నేరుగా ముంపునకు గురికాగా, మరో 4 లక్షల ఎకరాల్లో మొలక స్థాయిలో ఉన్న చేలు, వరి నార్లకు నష్టం వాటిల్లింది. దెబ్బతిన్నన పంటల విలువ దాదాపు 1,200 కోట్ల రూపాయలుగా ఉంటుందని లెక్కకడుతున్నాయి.రాష్ట్రంలోని వరంగల్,ఆదిలాబాద్,ఆసిఫాబాద్, నిజామాబాద్, ములుగు, వరంగల్, కరీంనగర్, భూపాలపల్లి, సిరిసిల్ల, జనగామ, సిద్దిపేట్ జిల్లాల్లో ఎక్కువగా పంట నష్టం వాటిల్లింది. వర్షాల కారణంగా అత్యధికంగా పత్తి పంటకు అపార నష్టం చేకూరిందని లెక్కకడుతున్నాయి. రాష్ట్రంలో ఇప్పటి వరకూ 40.73 లక్షల ఎకరాల్లోన పత్తి సాగు చేసినట్లు వ్యవసాయ శాఖ నివేదిక వెల్లడించింది. అయితే ఇటీవల కురిసిన భారీ వర్షాల ప్రభావం ఎక్కువగా పత్తి పంటపైనే పడినట్లు చెబుతున్నారు. పత్తి విత్తనాలు వర్షాలకు మొలకెత్తకుండానే భూమిలోనే ముగిగిపోయాయి. ఇక మొలక స్థాయిలో ఉన్న పత్తి పంట పాడైంది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో 6.5 లక్షల ఎకరాల్లో పత్తి, 25 వేల ఎకరాల్లో కంది, 15 వేల ఎకరాల్లో మొక్కజొన్న, 15 వేల ఎకరాల్లో వేరుశనగ, 5 వేల ఎకరాల్లో పెసర, 30 వేల ఎకరాల్లో కూరగాయల తోటలు వరద ముంపునకు గురయ్యాయి. ప్రధానంగా రాష్ట్రంలోని ఆదిలాబాద్, మంచిర్యాల, కరీంనగర్, హన్మకొండ, వరంగల్, భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్, కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట్, నల్లగొండ జిల్లాల్లో పత్తి చేలపై తీవ్ర ప్రభావం పడింది. అలాగే నిజామాబాద్, కామారెడ్డి, ఖమ్మం, సూర్యాపేట్, వరంగల్, హన్మకొండ, ములుగు, కొత్తగూడెం తదితర జిల్లాల్లో అత్యధికంగా వరి పొలాలు నీట మునిగి చెరువులను తలపించాయి. ఇప్పటి వరకూ 15.63 లక్షల ఎకరాల్లో వరి నాట్లు పడగా, వీటిలో దాదాపు 6 లక్షలకు పైగా ఎకరాల్లో పూర్తిగా నీరు చేరిందని అంచనా. సోయాబీన్ సాగు సంబంధించి ఇంత వరకూ రాష్ట్రం మొత్తం మీద 4.14 లక్షల ఎకరాల్లో సాగు చేయగా, ఆదిలాబాద్ జిల్లాలో ఈ పంటపై ఎక్కువ ప్రభావం చూపించింది. వరదలకు అధిక శాతం పైరు కొట్టుకుపోగా, మిగిలిన చోట్ల ఇసుక, బురద మేటలు వేశాయి. వివిధ జిల్లాల్లో ఇంకా చేలు చెరువుల్లా కనిపించడంతో పంట నష్టం భారీగాపెరగడానికి కారణమయ్యాయని అధికారులు

≫2



ఆదివారం మణిపూర్‌లోని ఓ సహాయ శిబిరాన్ని సందర్శించి బాధితులను పరామర్శిస్తున్న ఎంపి కనిమొళి

# కాలికింద కంకర గండం!

>> మహబూబాబాద్ మున్నేరు వాగుమీద ఉన్న వంతెన అప్రోచ్ రోడ్డుకొట్టుకు పోయింది. వంతెన కూడా ధృడత్వం కోల్పోయిందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. జాతీయ రహదారుల సాంకేతిక అధికారగణం వర్షం వల్ల దెబ్బతిన్న రోడ్లను తాత్కాలికంగా మరమ్మతు చేయడానికి 36 కోట్ల రూపాయలు అవసరం అవుతాయని అధికారులు పేర్కొన్నారు. కొత్తగా వంతెనలు కల్వర్టులు శాశ్వతంగా నిర్మాణాలుచేపట్టడానికి రూ.148 కోట్ల రూపాయలు అవుతాయని అంచనాలు అధికారులు రూపొందించారు. భూపాలపట్నం జాతీయ రహదారిపై టేకుల గూడెం వద్ద రూ 50 కోట్ల వంతెన నిర్మాణంకు ప్రతిపాదనలు అధికారులు సిద్దం చేశారు. భారీ వర్షాలకు కాజ్‌వేలు వంతెనలు దెబ్బతినడంతో సుమారు 60 కొత్త వంతెనలు నిర్మించాలని ఆర్‌అండ్ బి అధికారులు ప్రతిపాధించింది. వీటి నిర్మాణంకు 1150 కోట్లు వ్యయం చేయాల్సి వస్తుందని ఆర్ అండ్ బి అంచనాలు వెల్లడిస్తున్నాయి. రాష్ట్ర రహదారులకు కూడా సుమారు 600కోట్ల రూపాయలు వ్యయం చేయాల్సి వుంటుందని అధికారుల ప్రాథమిక అంచనా. తాత్కాలిక మర్మతులకు కూడా 46 కోట్ల అవసరమవుతాయని అధికారులు ప్రభుత్వంకు నివేదించారు. వరంగల్, కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, జగిత్యాల, కామారెడ్డి మెదక్, భూపాలపల్లి, మంచిర్యాల, జనగామ, కొమురంభీం,మంచిర్యాల, పెద్దపల్లి జిల్లాలో రోడ్లు తీవ్రంగా ధ్వంసం అయినాయి. పెద్దపల్లిజిల్లా తారుపల్లి రోడ్డు కూనారం రోడ్డు, వడ్కాపూర్ రోడ్డు , కనుకుల-కాలువశ్రీరాంపూర్ వయా పొత్కపల్లి ఓదెల రోడ్డు కంకరతేలి ప్రయాణికులకు ముఖ్యంగా ద్విచక్రవాహన దారులకు ఆ రోడ్డుకు ఆనుకొని వున్న వ్యవసాయక్షేత్రాల రైతులకు దినదినగండంగా మారింది. హైదరాబాద్-మంచిర్యాల రాజీవ్ రహదారి, హైదరాబాద్-నిజామాబాద్ రహదారి, వరంగల్-హైదరాబాద్ రహదారులు గోతులు ఏర్పడి వాహనదారులకు ఇబ్బంది కలుగుతున్నది. జగిత్యాల జిల్లా అంతర్గాం బ్రిడ్జి దెబ్బతినడంతో జగిత్యాల నుంచి ప్రసిద్ద లక్ష్మీనరసింహుడి దేవాలయంకలిగిన ధర్మపురి క్షేత్రంకు రాకపోకలు నిలిచిపోయాయి. రాజన్నసిరిసిల్ల జిల్లా వీర్నపల్లి పెద్దవాగుపై బ్రిడ్జి దెబ్బతిన్నది. నిజామాబాద్ ఆదిలాబాద్ నుంచి వచ్చే భక్తులు ప్రయాణికులు కరీంనగర్ నుంచి చొప్పదండి వెలుగటూర్ మీదుగా వెళ్ళాల్సి వస్తున్నది. పంచాయతీరాజ్ రోడ్లకు కూడా భారీ నష్టం వాటిల్లింది.రాష్ట్రంలో 1416 కి.మీ మేరకు పంచాయతీరాజ్ రోడ్లు ధ్వంసం అయినవి, 837 కాజ్‌వే రోడ్లు, కల్వర్టులు ధ్వంసం దెబ్బతిన్నాయి. వీటి పునరుద్దరణకు 399.88 కోట్ల రూపాయలు అవుసరమవుతాయని పంచాయతీరాజ్ సాంకేతిక నిపుణులు అంచనావేశారు.294 చోట్ల రోడ్లు కొట్టుకొని పోయాయి. 57.95 కోట్లరూపాయలు వ్యయం చేయాల్సి వుంటుందని అధికారులు ప్రభుత్వంకు నివేదించారు.వరంగల్,కరీంనగర్, నిజామాబాద్, పెద్దపల్లి, మహబూబన్‌గర్, ఆర్మూర్, కామారెడ్డి, ఆదిలాబాద్‌తో పాటు మునిసిపల్ రోడ్లు 87, డ్రైన్‌లు 42, కాజువే లు వంతెనలు దెబ్బతిన్నాయని ప్రాథమికంగా అంచనా వేశారు.

# రాష్టానికి కేంద్ర బృందం

>> శాఖకు సమర్పిస్తుంది. కేంద్ర బృందంలో వ్యవసాయ, ఆర్థిక,జలశక్తి,విద్యుత్,రహదారుల శాఖలు,అంతరిక్ష విభాగంలోని నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్‌కు చెందిన అధికారులు ఉంటారు. తెలంగాణలో 2019-20,2020-21, 2021-22, 2022-23 సంవత్సరాల్లో సంబంధిత మంత్రిత్వ శాఖలు అమలు చేసిన వివిధ పథకాలు, కార్యక్రమాల కింద చేసిన కేటాయింపులు, నిధులు విడుదల,ఖర్చుల వివరాలను కూడా కేంద్ర బృందానికి ఇవ్వాలని సంబంధిత శాఖలను కేంద్ర హోం శాఖ ఆదేశించింది.

# నేడు కేబినెట్ భేటీ

>> వెంట మెట్రోలైన్ ఏర్పాటు ప్రతిపాదనలున్నట్లు సమాచారం. మహబూబ్‌నగర్ జిల్లాలో ఉద్యావన కాలేజీ ఏర్పాటు,నిమ్స్ విస్తరణ వ్యయాన్ని రూ.1571 నుంచి 1678 కోట్లకు పెంచడం, అందుకోసం బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర నుంచి రుణానికి అనుమతి తదితర అంశాలు చర్చకు వచ్చే అవకాశం ఉంది. వరంగల్ శివారులోని మామునూరు విమానాశ్రయం అభివృద్ధి పనులు...అక్కడ టెర్మినల్ బిల్డింగ్, రన్‌వే విస్తరణకు భూసేకరణ అంశం మంత్రివర్గం ముందుకు రానున్నట్లు తెలిసింది. కొత్త గ్రామ పంచాయతీలు, మండలాలు, మున్సిపాలిటీల ఏర్పాటు ప్రతిపాదనలు... అనాధ చిన్నారుల కోసం విధానం రూపకల్పన అంశాలు చర్చకు రానున్నట్లు సమాచారం. ఐదువేల కోట్ల... రుణం తీసుకునేందుకు ట్రాన్స్‌కోకు ప్రభుత్వ గ్యారంటీ ఇచ్చే అంశం ఉండవచ్చని తెలిసింది. ఆర్టీసి ఉద్యోగులకు జీతభత్యాల పెంపు,తదితర అంశాలపై చర్చించి మంత్రివర్గం నిర్ణయం తీసుకోనుంది. గవర్నర్ వెనక్కు పంపిన నాలుగు బిల్లులపై కేబినెట్‌లో చర్చించే అవకాశం ఉంది. మున్సిపల్ నిబంధనలు-2022 చట్టం, డీఎంఈ పదవీ విరమణ వయస్సు పెంపు సహా... పంచాయతీరాజ్,ప్రైవేటు విశ్వవిద్యాలయాల చట్ట సవరణ బిల్లుల విషయంలో తదుపరి కార్యాచరణపై చర్చించనున్నారు. కొత్తగా తెలంగాణ అల్లోపతిక్ ప్రైవేట్ మెడికల్ కేర్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ బిల్లు, తెలంగాణ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ బిల్లుల ముసాయిదా మంత్రివర్గం చర్చించనుంది. ఆ బిల్లులను ఆమోదిస్తే గురువారం నుంచి ప్రారంభమయ్యే అసెంబ్లీ,మండలి సమావేశాల్లో ప్రవేశపెడతారు. భారీ వర్షాలతో జరిగిన నష్టంపై విపత్తు నిర్వహణ శాఖ, దెబ్బతిన్న రహదార్ల విషయమై రోడ్లు భవనాల శాఖ కసరత్తు చేసింది. నష్టానికి సంబంధించిన నివేదికలు ఇప్పటికే సిద్దం చేసినందున కేబినెట్‌కు వివరించనున్నారు. వాటితో పాటు పలు ఇతర అంశాలు మంత్రివర్గంలో చర్చకు అవకాశం ఉంది. శాసనసభ వర్షాకాల సమావేశాల్లో చర్చించాల్సిన అంశాలు,బిల్లులపై కేబినెట్‌లో చర్చించనున్నారు. సమావేశాల ద్వారా ప్రజలకు చెప్పాల్సిన అంశాలు,విపక్షాలు ఎదుర్కోవడం, ఇతర అంశాలు చర్చకు రానున్నాయి. వివిధ అభివృద్ధి,సంక్షేమ పథకాల అమలు, పురోగతి,తీసుకోవాల్సిన చర్యలు, రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులు, రాజకీయపరమైన అంశాలు సహా ఇతర అంశాలపై చర్చ జరగనుంది. ఎన్నికలు సమీపిస్తున్న వేళ ప్రభుత్వ పరంగా పూర్తి చేయాల్సిన పనులపైనా మంత్రివర్గంలో చర్చించి... నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.

# ఇస్రో డబుల్ హ్యాట్రిక్

>> రాకెట్లు విజయవంతంగా ప్రయోగించింది. మన తెలుగు నేల శ్రీహరికోట ఇందుకు వేదికగా నిలిచి భారత గఘన కీర్తిని ప్రపంచానికి చాటిచెప్పింది. ఆదివారం ఉదయం ఉషోదయ వేళ శ్రీహరికోటలోని మొదటి ప్రయోగ వేదిక నుంచి పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్ సిరీస్‌లో 58వ రాకెట్‌ను ప్రయోగించారు. ఎన్‌ఎస్‌ఐఎల్ ఆధ్వర్యాన ఇస్రో శాస్త్రవేత్తలు ఈ రాకెట్ ప్రయోగం చేపట్టారు. ఉదయం సరిగ్గా 6.31 గంటలకు పిఎస్‌ఎల్‌వి సి-56 రాకెట్ మంచుతెరలను ఉదయ సూర్యుని కిరణాలను దాటుకొని గగనతలానికి వడివడిగా దూసుకెళ్లింది. సింగపూర్ దేశానికి చెందిన ఏడు ఉపగ్రహాలను అంతరిక్ష కక్ష్యలో ప్రవేశపెట్టారు. ఇందుకు కేవలం 23 నిమిషాల సమయం మాత్రమే పట్టింది. ఈ ప్రయోగ విజయంతో ఇస్రో మరో సారి వాణిజ్య లాభాలను ఆర్జించింది. ఈ ఏడాది ఇది మూడవ వాణిజ్య ప్రయోగం.

**డీఆర్బిటింగ్ ఎక్స్‌పెరిమెంట్ విజయవంతం**

విదేశీ ఉపగ్రహాలను ప్రయోగించి భారత్‌కు డాలర్ల పంట పండటమే కాకుండా పనిలో పనిగా ఇస్రో అంతరిక్షంలో తన సమర్ధతను మరోసారి ఈ ప్రయోగం ద్వారా చాటిచెప్పింది. ఇటీవల ఐక్యరాజ్య సమితిలో తీర్మానించిన మేరకు అంతరిక్షంలోని వ్యర్థాలను ఎప్పటికప్పుడు నిర్మూలించాలన్న దానిపై కట్టుబడి డీఆర్బిటింగ్ ఎక్స్‌పెరిమెంట్ ప్రయోగం చేపట్టింది. రాకెట్ ఉపగ్రహాలను క్షేమంగా అంతరిక్షంలో విడిచిపెట్టిన తర్వాత దాని నాలుగో దశ మరింత కిందికి వచ్చి మరో కక్ష్యలో పరిభ్రమించడమే ఈ డీఆర్బిటింగ్ లక్ష్యం. ఆదివారం ప్రయోగించిన పిఎస్‌ఎల్‌వి సి-56 రాకెట్ 535.9 కిలోమీటర్ల అంతరిక్ష కక్ష్యలో ఉపగ్రహాలను విడిచిపెట్టింది. ఈ ఉపగ్రహాలు వృత్తాకార కక్ష్యలో క్షేమంగా పరిభ్రమిస్తున్నట్లు షార్, పోర్ట్‌బ్లెయిర్‌లలోని ట్రాకింగ్ కేంద్రాలు పసిగట్టి శాస్త్రవేత్తలకు సమాచారం అందించాయి. అయితే అక్కడే రాకెట్‌లోని నాలుగవ ద్రవ ఇంధన దశ ఉండాల్సి ఉంది. ఈ ప్రయోగంలో ఈ నాలుగో దశ ఇతర ఉపగ్రహాలకుఅడ్డంకి లేకుండా కిందికి దించారు. ఇందుకు గాను ఈదశలో అదనపు ద్రవఇంధనాన్ని సమకూర్చారు.ఈ కారణంగా భూకేంద్రాల నుంచి దీన్ని మండించి భూమికి 300 కిలోమీటర్ల ఎత్తుకు చేర్చారు. అంటే అంతరిక్షం నుంచి 235 కిలోమీటర్ల దూరంకిందికిదిగింది. ఇందుకు గాను 862 సెకన్ల సమయం పట్టింది. భారత శాస్త్రవేత్తలకు దశాబ్దాలుగా గఘన విజయాలు తెచ్చిన పిఎస్‌ఎల్‌వి సిరీస్‌లో ఆదివారం ప్రయోగించిన రాకెట్ ఖచ్చితమైన కక్ష్యకు దూసుకెళ్లింది. ఈ రాకెట్ మొత్తం ఏడు ఉపగ్రహాలను శాస్త్రవేత్తలు అనుకున్న సమయానికి అనుకున్న చోట విడిచిపెట్టింది. మొదట ఉపగ్రహాల శ్రేణిలో పెద్దది అయిన సింగపూర్ శాస్త్రవేత్తలు రూపొందించిన భూపరిశీలన ఉపగ్రహం డిఎస్-సార్ 19 నిమిషాల 45 సెకన్లలో కక్ష్యలోకి ప్రవేశించింది. అనంతరం ఈ ఉపగ్రహ శ్రేణిలో అత్యంత తక్కువ బరువు కేవలం 3 కిలోల న్యూలియన్ ఉపగ్రహం మరో 10 సెకన్లలోనే కక్ష్యకు చేరింది. ఆ తర్వాత 13 కిలోల బరువు ఉన్న ఓఆర్‌బి-12 స్ట్రైడర్ ఉపగ్రహం, ఆ వెంటనే 3.5 కిలోల బరువు ఉన్న గెలాసియా-2 ఉపగ్రహం, ఆ తర్వాత 4 కిలోల బరువు ఉన్న స్కూబ్-2 ఉపగ్రహాలు కక్ష్యకు చేరుకున్నాయి. మరికొద్ది సేపట్లో 24 కిలోల బరువు ఉన్న ఆర్కేడ్ ఉపగ్రహంతో పాటు 23 కిలోల బరువు ఉన్న వెలాక్స్ఎఎం ఉపగ్రహం కూడా అంతరిక్ష కక్ష్యలో చేరడంతో శ్రీహరికోటలోని మిషన్ కంట్రోల్ సెంటర్‌లో ఉన్న సింగపూర్ శాస్త్రవేత్తలు ఆనందంతో చప్పట్లు చరిచారు. ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్‌ను పలువురు శాస్త్రవేత్తలు అభినందించారు.

# పంట నష్టం రూ.1,200 కోట్లు

>> అంటున్నారు. ఇటీవలే విత్తిన, మొలక దశలో ఉన్న వివిధ రకాల పంటలు ఇప్పటికీ నీటిలో నానుతున్నాయి. మొలక దశలో ఉన్న సమయంలో కుండపోత వర్షాలతో పత్తి పంటలో వరద నీరు నిలిచిపోయింది. పత్తి, సోయా, మొక్కజొన్న వంటి పైర్లు ప్రస్తుతం చిన్న మొక్కల దశలో ఉండడంతో ఎక్కువ రోజులు నీటిలో మునిగి ఉన్న కారణంగా తేమను తట్టుకోలేక అవి చనిపోతున్నాయి. అంతేకాకుండా అధిక తేమకు తెళ్లు వ్యాపిస్తున్నాయని రైతులు కన్నీటి పర్యాంతమవుతున్నారు. మొక్కజొన్న పంట ప్రస్తుతం మొలకదశ నుండి మొకాళ్ల ఎత్తు దశలో ఉండగా ఈ దశలో ముంపు నీటిని తట్టుకునే పరిస్థితి లేకుండా పోయింది. చేలల్లో నీరు చేరంతో పత్తి, పెసర, కంది తదితర ఆరుతడి పంటలు మురిగిపోతున్నాయి. కొన్ని చోట్ల వరద నీటి ప్రవాహానికి వరి నాట్లు, నారు కొట్టుకుపోయాయి. పత్తి మొక్కలు నీట మునిగినా వర్షాలు తగ్గాక కోలుకునే అవకాశాలు తక్కువగా ఉన్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రధానంగా వరి, సోయాబీన్, మొక్కజొన్న, పెసరతో సహా వివిధ పంటలు చేతికి వచ్చే పరిస్థితి లేకుండా పోయిందని పలువురు కన్నీటి పర్యాంతమవుతున్నారు.

# ఐటిఆర్ ఫైలింగ్‌కు నేటితో గడువు పూర్తి

>> 5.83 కోట్లకు పైగా ఐటీఆర్‌లు దాఖలయ్యాయని, ఆదివారం మధ్యాహ్నం ఒంటి గంట వరకు 10.39 లక్షల ఐటీఆర్‌లు దాఖలయ్యాయని ఆదాయపు పన్ను శాఖ తెలిపింది. ఆదివారం ఒక్కరోజే భారీ సంఖ్యలో ఐటిఆర్‌లు దాఖలు అయ్యాయి. చివరి ఒక్క గంట వ్యవధిలోనే 3.04 లక్షల రిటర్నులు దాఖలయ్యాయి. శనివారం ఒక్కరోజే ఐటీ విభాగం పోర్టల్‌లోకి 1.78 కోట్ల మంది లాగిన్ కాగా, ఆదివారం కూడా అదే ఒరవడి నెలకొంది. ఇంకా 2 కోట్ల మందికి పైగా ఐటిఆర్‌లు దాఖలు చేయాల్సి ఉండగా, చివరి రోజున(జులై 31) ఐటీ విభాగం పోర్టల్‌కు పోటెత్తే అవకాశాలు ఉన్నట్లు అంచనా వేస్తున్నారు. కాగా, జూలై 31 తర్వాత రిటర్నులు దాఖలుకు జరిమానాతో అవకాశం కల్పిస్తారని భావిస్తున్నారు. ఆలస్య రుసుముతో ఈ ఏడాది డిసెంబర్ వరకు చెల్లించే అవకాశం ఉంది.

ఆలస్యంగా ఐటిఆర్‌లు దాఖలు చేసిన పక్షంలో సెక్షన్ 324ఎఫ్ కింద రూ.వెయ్యి నుంచి రూ.5వేల వరకు జరిమానా విధించే అవకాశాలు ఉన్నాయి. 2022లో మొత్తం 7.4 కోట్ల మంది ఐటీ రిటర్నులు దాఖలు చేయగా... ఈ ఏడాది ఇప్పటి వరకు దాదాపు ఆరు కోట్ల మంది ఐటిఆర్‌లు దాఖలు చేశారు. పెద్ద ఎత్తున ఒకేసారి ఐటిఆర్‌లు ఫైల్ చేస్తుండటంతో చెల్లింపుదారుల నుంచి వెబ్‌సైట్ మొరాయిస్తున్నట్లు పలు ఫిర్యాదు వచ్చాయి.అయితే,పోర్టల్ బాగానే పని చేస్తుందని ఐటీ శాఖ తెలిపింది. అయితే,పన్ను చెల్లింపుదారులు చివరి వరకు గడువు పొడిగింపు కోసం ఎదురుచూడొద్దని, పెనాలిటీ లేకుండా చెల్లించేందుకు ఐటీఆర్‌లను ఫైల్ చేయాలని నిపుణులు సూచిస్తున్నారు.



ఆదివారం ఇండోర్ సమీపంలోని జనపావ్ ఆలయాన్ని సందర్శించిన అమిత్‌షా, సిఎం శివరాజ్ సింగ్

# ఆ 900 కోట్ల నుంచి ఇవ్వొచ్చు

>> ప్రభుత్వం పంట భీమా పథకాన్ని అమలు చేయాలన్నారు. వరద బాధితులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. వరదల విషయం తెలియగానే కేంద్ర హోమ్‌మంత్రి హామీద్‌షాతో మాట్లాడాము. ఆయన వెంటనే రెండు ఆర్మీ హెలిక్యాప్టర్లను పది ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందాలను పంపించారు. వరద బీభత్సం కారణంగా జరిగిన నష్టాన్ని అంచనా వేసేందుకు వివిధ శాఖల కేంద్ర ప్రభుత్వ అధికారులు నేటి నుంచి ముపు ప్రాంతాల్లో పర్యటిస్తారు. 900 కోట్లకు పైగా ఉన్నా ఎస్‌డిఆర్‌ఎఫ్ నిధులతో రాష్ట్ర ప్రభుత్వం వరద బాధితులకు సహాయం అందిచవచ్చున్నారు. ఎస్‌డీఆర్‌ఎఫ్ క్రింద మృతులకు నాలుగు లక్షల రూపాయలు ఇవ్వచ్చున్నారు. పట్టణ ప్రాంతాల్లో కాల్వలు కబ్జాలు కావడం పూడిక తీత పనులు చేయకపోవడం వల్లే వరదలు ముంచెత్తాయి. వరంగల్ నగరంలో ప్రతి యేటా వరదలు వస్తున్నాయి. ఈ వరదలకు శాశ్వత పరిష్కారం ఆలోచించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానికి లేదా? వరదల వల్ల జరిగిన ప్రాణ, ఆస్థి నష్టాలను అంచనా వేసి నష్ట పోయిన వారిని తెలంగాణ ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలన్నారు. వరద బాధితులకు యుద్ద ప్రాతిపాదికన సహాయ సహకారాలు అందించాలన్నారు. అనేక జిల్లాల్లో ప్రజలు నష్టపోయారన్నారు. పంట నష్టం, పశునష్టం, ఎక్కువగా జరిగింది. చాలా చోట్ల రోడ్లు దెబ్బతిన్నాయి. బిజెపి పార్టీ బృందాలు వరద సహాయక కేంద్రాలలో తిరుగుతున్నాయన్నారు. కేంద్రం బాధితులకు అండగా ఉంటుంది. విపత్తు నిర్వాహణకు సంబంధించి కేంద్రం విడుదల చేసిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం వరద బాధితులను ఆదుకోవడానికి ఉపయోగించాలన్నారు.వరద బాదితులకు నేటి నుంచి వరద నష్టం వివరాలు సేకరిస్తారన్నారు. మృతుల కుటుంబాలకు ఇచ్చే రూ.4లక్షల పరిహారంలో రూ.3లక్షలు కేంద్రానివే అన్నారు. ముంపు ప్రాంతాలను రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వదిలివేయడం వల్ల నష్టం ఎక్కువగా జరిగిందన్నారు. ప్రజల ప్రాణాలు వారి ఆస్తులు, పశు సంపద అంటే రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం ఈ వరదల వల్ల స్పష్టంగా తెలంగాణ ప్రజలకు అర్థమైందన్నారు. ఈ పర్యటనలో కిషన్‌రెడ్డితో పాటు బిజెపి హన్మకొండ, వరంగల్ జిల్లాల అధ్యక్షులు రావు పద్మ, కొండేటి శ్రీధర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ప్రేమేందర్‌రెడ్డి, మాజీ మంత్రి విజయరామారావు, మాజీ ఎంపిలు గరికపాటి మోహన్‌రావు, చాడ సురేష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు ధర్మరావు, రేవూరి ప్రకాష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

**31-7-2023 సోమవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
అధిక శ్రావణ మాసం, శుక్ల పక్షం, కార్తి పుష్యమి
చతుర్దశి రా.02-56; పూర్వాషాఢ సా.06-21
శే.వ.ఉ.06-12
తిరిగి వర్జ్యం రా.01-52 ల 03-22
రా.కా.ఉ.7-30 - 9-00 వ
యమగండం ఉ.10-30 ల 12-00 వ
దుర్ముహూర్తం మ.12-24 ల 1-12;
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** అనుకోని సంఘటనలు జరుగుతాయి. ఆరోగ్య సమస్యలుంటాయి.

**వృషభం:** బంధు, మిత్రులను కలుసుకుంటారు. స్త్రీలకు శుభ యోగం.

**మిథునం:** ఆరోగ్య సమస్యలుంటాయి. క్రయ-విక్రయాలు బాగుంటాయి.

**కర్కాటకం:** వ్యాపారులకు లాభాలుంటాయి. ఉద్యోగులకు ప్రశంసలుంటాయి.

**సింహం:** ప్రయాణ సూచనలున్నాయి. శుభ కార్యాల్లో పాల్గొంటారు.

**కన్య:** దేశాంతర ప్రయాణ సూచనలున్నాయి. ఉద్యోగ ప్రయత్నం ఫలిస్తుంది.

**తుల:** వృత్తి వ్యాపారులకు బాగుంటుంది. కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది.

**వృశ్చికం:** ఉద్యోగులకు పనివత్తిడి ఉంటుంది. స్వల్ప ఆరోగ్య సమస్యలు.

**ధనుస్సు:** దూర ప్రాంత ప్రయాణ సూచనలున్నాయి. శుభ వార్తలు వింటారు.

**మకరం:** మీ శక్తి సామర్థ్యాలకు గుర్తింపు లభిస్తుంది. వాహన యోగం.

**కుంభం:** దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారమవుతాయి. శుభ వార్తలు వింటారు.

**మీనం:** స్వల్ప ధన నష్ట సూచనలున్నాయి. వ్యాపారులకు యథాతథంగా ఉంటుంది.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# కలవర పెడుతున్న కండ్లకలక!

>> లేదని వైద్యులు చెబుతున్నారు. అలాగని నిర్లక్ష్యం చేయకూడదని సూచిస్తున్నారు. ఈ సీజన్‌లో కళ్లను శుభ్రంగా ఉంచుకోవాలని వైద్యులు చెబుతున్నారు. బయట నుంచి వచ్చాక గోరువెచ్చని నీటితో కళ్లు, ముఖం కడుక్కోవాలని వైద్యులు సూచిస్తున్నారు. తీవ్రమైన కళ్ల కలక విషయంలో అప్రమత్తత అవసరమని డాక్టర్లు చెబుతున్నారు.

కళ్ల కలక ఎక్కువ ఇబ్బందికరంగా ఉంటే తప్పకుండా వైద్యులను సంప్రదించాలని నిపుణులు చూపిస్తున్నారు. కళ్ల కలకకు సంబంధించిన లక్షణాల్లో కళ్లు ఎరుపెక్కడం, దురద రావడం, కాంతిని చూడలేకపోవడం.. జ్వరం గొంతునొప్పి తదితర లక్షణాలు ఉంటాయని వైద్యులు చెబుతున్నారు. కళ్ల కలక అంటువ్యాధని డాక్టర్లు చెబుతున్నారు. కళ్ల కలక ఇంట్లో ఒకరికి వస్తే వెంటనే మిగతా వారికి అంటుకుంటుందని హెచ్చరిస్తున్నారు. దురదగా ఉందని కళ్లను నలపడం సొంత వైద్యం చేసుకోవడం చేయకుండా వైద్యులను సంప్రదించి అవసరమైన చికిత్సను తీసుకోవాలని కంటిరంగ నిపుణులు చెబుతున్నారు.

# రైతు బీమా తరహాలో ఇక కార్మిక బీమా

>> అసుపత్రుల్లో వర్తించేలా చర్యలు తీసుకున్నామన్నారు.అలాగే క్యాన్సర్, గుండె, కిడ్ని తదితర ప్రమాద కరమైన వ్యాధుల చికిత్సలకు రూ.10 లక్షల అరోగ్య బీమా వర్తించేలా అగస్టు నెల నుంచి అమలు చేయడం జరుగుతుందన్నారు. సిద్దిపేటలో కార్మిక భవన నిర్మాణాకి ఎకరం స్థలం కేటాయించడంతో పాటు భవన నిర్మాణానికి నిధులు ముంజూరు చేయడం జరుగుతుందన్నారు. క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్మిక కార్డు సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. సీఎం కెసిఆర్ అశీస్సులతో భవన నిర్మాణ రంగ కార్మిక సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని తెలిపారు.

**అసక్తికరంగా ఫోన్ లైనులో మంత్రుల సంభాషణ**

సిద్దిపేటలో జరిగిన భవన నిర్మాణ కార్మికుల బహిరంగ సభలో అసక్తికరంగా ఫోన్ లైనులో కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి, అరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు సంభాషణ జరిపారు. ఈ మేరకు కార్మికులను ఉద్దేశించి మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ పాలు అమ్మిన..పూలు అమ్మిన ఎమ్మెల్యేగా, మీ కార్మిక మంత్రి ఇవాళ మీతో మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. మంత్రి హరీష్‌రావు సూచన మేరకు రాష్ట్రంలోని అన్ని జిల్లాలో కార్మిక భవనలు మంజూరు చేయడం జరుగుతుందని ప్రకటించారు. బిఅర్ఎస్ నాయకులు మచ్చ వేణుగోపాల్‌రెడ్డి, జడ్పీటిసి సిద్దప్ప, భవన నిర్మాణ రంగా కార్మిక సంఘం రాష్ట్ర, జిల్లా నాయకులు సారంగపాణి, శ్రీశైలం, ప్రశాంత్ తదితరులు మాట్లాడారు.

SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:30/07/23

DAY - SINGAM SERIES Dr No:197
1st Prize Rs.100000/- 855929
2nd Prize Rs.7000/- 47582
3rd Prize Rs.3500/-
05376 22702 37440 39709 79708
81893 84243 89824 90520 94759
4th Prize Rs.200/-
2307 2439 2940 3425 4019 4478 4869
6104 8922 9603
5th Prize Rs.100/-
0034 0983 1675 3178 4667 4934 5245
5852 6576 9012
6th Prize Rs.50/-
0083 1593 2874 5441 7197 8417 9321
0145 1866 3063 5735 7272 8419 9333
0148 1868 3086 6041 7285 8439 9350
0165 1881 3278 6052 7374 8448 9454
0257 1910 3344 6067 7518 8581 9462
0297 2112 3632 6106 7585 8654 9503
0346 2205 4099 6200 7668 8828 9610
0402 2406 4234 6268 7761 8857 9636
0481 2573 4398 6436 7822 8870 9826
0519 2610 4424 6481 7848 8902 9967
0535 2670 4476 6533 7881 8939
0542 2705 4647 6831 7959 8966
0664 2751 4857 6847 8141 9086
1560 2757 4933 6987 8150 9252
1578 2769 5289 7116 8201 9255

DAY - KUIL SERIES Dr No:197
1st Prize Rs.100000/- 528416
2nd Prize Rs.7000/- 87357
3rd Prize Rs.3500/-
05325 06547 43181 44333 46048
58675 59804 70968 72220 95480
4th Prize Rs.200/-
0789 3088 3538 4300 5353 6742 7557
8487 9064 9413
5th Prize Rs.100/-
1125 2912 4611 5404 6739 8046 8249
9310 9916 9971
6th Prize Rs.50/-
0226 1633 2918 4087 5628 7203 8791
0288 1696 2920 4093 5652 7381 8820
0414 1705 2930 4341 5689 7639 9068
0434 1819 2953 4345 5924 7703 9070
0472 1931 3042 4347 6015 7733 9216
0615 2107 3126 4521 6034 7734 9288
1051 2148 3187 4610 6053 7801 9560
1080 2237 3192 4684 6131 7886 9619
1088 2247 3325 4726 6141 7904 9845
1097 2455 3364 4844 6557 8166 9974
1236 2492 3481 4913 6620 8167
1291 2625 3499 4937 6648 8369
1432 2686 3847 4987 7049 8631
1448 2734 3942 5242 7136 8666
1483 2811 3979 5494 7154 8718

ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:30/07/23

DAY - ROSA SERIES Dr No:197
1st Prize Rs.100000/- 521534
2nd Prize Rs.7000/- 12553
3rd Prize Rs.3500/-
14925 18046 18564 19901 44009
53005 59543 61445 66211 87751
4th Prize Rs.200/-
0451 2567 3998 4281 5908 6875 8624
8916 9212 9266
5th Prize Rs.100/-
2416 2962 3400 4032 4115 5092 5349
7965 8088 9853
6th Prize Rs.50/-
0023 1908 3028 4213 5849 7087 8859
0094 1942 3032 4291 5933 7150 9017
0107 2029 3082 4349 6019 7242 9072
0303 2125 3234 4663 6084 7565 9120
0477 2126 3260 4734 6120 7567 9121
0806 2159 3288 4851 6194 7585 9265
0895 2201 3412 4918 6229 7639 9277
0909 2414 3418 4924 6347 7685 9284
1111 2446 3429 5089 6365 7962 9843
1232 2458 3490 5185 6470 8367 9985
1641 2602 3528 5489 6481 8385
1695 2737 3685 5634 6529 8651
1787 2858 3924 5783 6793 8682
1828 2982 4011 5791 6879 8719
1852 2992 4133 5839 7083 8734

DAY - DEAR SERIES Dr No:197
1st Prize Rs.100000/- 468892
2nd Prize Rs.7000/- 95140
3rd Prize Rs.3500/-
05347 11555 12348 16093 24784
33891 43105 46304 53613 61012
4th Prize Rs.200/-
0510 2722 3854 3908 4079 4752 6979
7788 9112 9821
5th Prize Rs.100/-
0789 1642 2835 5188 5890 6678 7792
8022 8980 9759
6th Prize Rs.50/-
0053 1036 2876 4603 5720 6734 8282
0121 1079 3257 4614 5740 6827 8328
0131 1205 3440 4637 5833 6961 8375
0159 1390 3445 4649 5879 6986 8604
0168 1430 3460 4715 6026 7073 8763
0256 1629 3653 4853 6045 7109 9386
0409 1699 3736 5021 6138 7326 9478
0559 1738 3809 5056 6230 7459 9617
0667 1747 3832 5063 6392 7488 9634
0690 2134 3871 5078 6448 7602 9851
0735 2179 4048 5122 6618 7676
0768 2581 4067 5241 6619 7779
0799 2604 4302 5498 6674 7926
0888 2651 4305 5500 6694 7971
1025 2756 4369 5668 6706 8176

THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:30/07/23

DAY - THANGAM SERIES Dr No:197
1st Prize Rs.100000/- 597347
2nd Prize Rs.7000/- 26332
3rd Prize Rs.3500/-
35482 43033 57248 75036 75195
75472 77027 77083 86399 99288
4th Prize Rs.200/-
1733 2355 2477 3317 3551 4448 6443
7922 8005 9372
5th Prize Rs.100/-
0927 1018 2303 2514 5601 5739 8330
8800 8849 9078
6th Prize Rs.50/-
0046 1552 2819 4178 6920 8227 9180
0064 1842 2825 4438 6976 8288 9223
0100 1870 2991 4548 6992 8303 9261
0179 1872 3096 4723 7000 8370 9281
0203 1936 3273 4853 7152 8618 9326
0322 2147 3315 5157 7158 8636 9355
0431 2162 3436 5312 7226 8643 9356
0455 2186 3521 5448 7321 8655 9415
0717 2194 3594 5609 7351 8977 9601
0785 2274 3621 5690 7641 9087 9785
0848 2338 3635 5698 7646 9088
0877 2445 3670 6236 7650 9089
1111 2498 3854 6248 7739 9108
1214 2499 3999 6493 7998 9109
1250 2507 4170 6605 8064 9164

DAY - VAIRAM SERIES Dr No:56
1st Prize Rs.50000/- 158653
2nd Prize Rs.7000/- 54303
3rd Prize Rs.3500/-
05623 09735 11546 32934 35513
43459 48909 58274 77734 86947
4th Prize Rs.200/-
3406 4377 4435 4815 5766 6903 7508
8622 9084 9878
5th Prize Rs.100/-
0955 1381 2589 2604 2958 4114 5364
6623 6823 9304
6th Prize Rs.50/-
0024 1394 2657 4032 5444 7440 8966
0036 1444 2665 4055 5481 7592 9253
0110 1480 2956 4107 5663 7599 9333
0122 1663 3038 4115 5982 7611 9343
0211 1675 3215 4288 6021 7742 9351
0290 1725 3216 4290 6142 7750 9381
0421 1820 3491 4488 6160 7891 9422
0426 1934 3528 4499 6163 8031 9488
0528 2020 3579 4790 6230 8458 9506
0624 2027 3699 5164 6468 8550 9779
0769 2082 3709 5169 6529 8561
0845 2208 3841 5258 6961 8646
1235 2224 3862 5400 7222 8755
1250 2525 3960 5424 7305 8762
1341 2628 4011 5436 7353 8772

NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:30/07/23

DAY - NALLANERAM SERIES Dr No:197
1st Prize Rs.50000/- 154912
2nd Prize Rs.7000/- 61278
3rd Prize Rs.3500/-
08913 10781 15460 25581 29854
48703 50332 53816 94708 99985
4th Prize Rs.200/-
0125 0223 1249 1615 2545 4904 5321
5938 8700 9745
5th Prize Rs.100/-
2038 2518 3473 3820 4580 7446 8401
8897 9142 9181
6th Prize Rs.50/-
0000 1638 2932 4100 5577 6982 8755
0127 1652 3039 4153 5657 6991 8794
0188 1810 3157 4208 5870 7318 9131
0306 1836 3185 4323 5913 7410 9169
0314 1919 3197 4575 5920 7490 9209
0459 2062 3267 4594 5948 7508 9244
0534 2074 3274 4624 5956 7527 9728
0585 2208 3293 4848 5977 7530 9896
0655 2444 3430 5171 6165 7548 9911
0795 2529 3446 5313 6251 7604 9958
1082 2626 3669 5320 6262 7653
1145 2693 3681 5450 6424 7743
1330 2800 3702 5458 6717 7984
1341 2854 3954 5547 6819 7987
1532 2916 4085 5576 6907 8023

DAY - MANI SERIES Dr No:56
1st Prize Rs.50000/- 494245
2nd Prize Rs.7000/- 64981
3rd Prize Rs.3500/-
10682 19095 21058 26939 30490
32599 39871 88190 96837 99696
4th Prize Rs.200/-
0878 1925 2474 3406 4655 5077 6025
6044 6151 6923
5th Prize Rs.100/-
0002 2113 2202 3940 5010 6535 7003
8046 9408 9831
6th Prize Rs.50/-
0001 1365 3388 4474 5696 7310 8574
0032 1488 3564 4509 5775 7311 8586
0164 1534 3655 4575 5814 7367 8589
0207 1631 3715 4808 5816 7584 8693
0221 1653 3781 4867 5831 7616 8923
0326 1714 3789 4876 5876 7722 9202
0425 1750 3932 4997 5916 7740 9229
0483 1799 3936 5004 6005 7852 9304
0510 1811 4043 5054 6357 7892 9315
0561 1975 4192 5232 6371 7993 9367
0600 2165 4217 5321 6378 8041
0608 2209 4235 5423 6760 8110
0754 2249 4399 5560 7077 8200
0833 2377 4428 5575 7222 8268
1240 2492 4444 5582 7259 8278

KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:30/07/23

DAY - KUMARAN SERIES Dr No:197
1st Prize Rs.50000/- 939732
2nd Prize Rs.7000/- 24974
3rd Prize Rs.3500/-
03352 03782 09831 15238 17514
21238 28098 32414 89341 99169
4th Prize Rs.200/-
1524 1749 2855 4507 5033 5307 6262
7519 8109 8222
5th Prize Rs.100/-
1590 1594 1816 2808 3009 3290 3596
7004 8388 9157
6th Prize Rs.50/-
0082 1469 3174 5127 6452 8131 9358
0344 1596 3216 5128 6581 8162 9377
0501 1788 3228 5140 6739 8237 9420
0513 1869 3698 5315 7005 8314 9455
0687 1870 3891 5554 7067 8333 9459
0702 1885 4039 5737 7256 8438 9514
0825 2064 4074 5805 7384 8617 9533
0862 2193 4080 5864 7448 8637 9720
0921 2194 4133 5953 7506 8679 9756
1077 2387 4528 5962 7705 8787 9980
1169 2490 4560 6003 7764 8870
1262 2511 4587 6088 7819 8897
1329 2524 4745 6267 7884 8926
1379 2652 4990 6272 7965 9090
1428 2901 5037 6426 7992 9103

DAY - VISHNU SERIES Dr No:197
1st Prize Rs.50000/- 635653
2nd Prize Rs.7000/- 72895
3rd Prize Rs.3500/-
05364 05728 12061 13198 22395
26618 32887 33774 58812 69974
4th Prize Rs.200/-
0340 0465 0661 1801 2308 4320 5674
8283 8326 8454
5th Prize Rs.100/-
0128 0912 1276 3090 5112 5463 6431
6797 8038 8713
6th Prize Rs.50/-
0011 1320 3087 4313 6645 8044 9462
0092 1398 3204 4350 6674 8119 9563
0180 1508 3444 4429 6869 8542 9568
0228 1598 3449 4442 7009 8601 9607
0247 1691 3464 4453 7017 8773 9633
0318 1761 3488 4634 7046 8810 9720
0378 1773 3521 4664 7060 8821 9807
0505 2191 3556 5017 7113 8867 9817
0776 2209 3722 5041 7186 8908 9882
0810 2286 4028 5240 7284 8918 9994
0869 2760 4032 5501 7363 9109
0956 2776 4080 5894 7582 9124
0962 2797 4085 6420 7669 9197
1162 2863 4139 6424 7766 9270
1215 3034 4272 6521 7911 9406

SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:30/07/23

SWARNALAXMI SERIES Dr No:197
1st Prize Rs.50000/- 843677
2nd Prize Rs.7000/- 65993
3rd Prize Rs.3500/-
19633 21802 32217 32918 43148
54324 65447 76835 87583 98336
4th Prize Rs.200/-
1407 2357 2959 3119 5244 7690 7849
7911 8222 9245
5th Prize Rs.100/-
0024 1541 3685 4202 5567 5889 6864
9194 9280 9742
6th Prize Rs.50/-
0084 2004 3100 4625 5855 7279 8694
0334 2075 3192 4642 5886 7385 8743
0338 2238 3254 4669 5925 7417 8784
0359 2243 3346 4685 5956 7559 8895
0634 2386 3352 4689 6037 7603 9055
0826 2455 3626 4697 6087 7632 9083
0906 2470 3644 4791 6330 7656 9125
1132 2571 3892 5254 6364 7710 9753
1149 2614 4048 5342 6424 7779 9916
1264 2621 4181 5452 6543 7903 9998
1327 2703 4287 5588 6548 7906
1444 2764 4319 5614 6573 7972
1469 2828 4377 5632 6737 8029
1789 2880 4412 5720 6906 8239
1936 3019 4419 5811 6972 8471

DAY - LION SERIES Dr No:56
1st Prize Rs.50000/- 153385
2nd Prize Rs.7000/- 64133
3rd Prize Rs.3500/-
18678 29644 31249 31806 42416
64756 75677 86939 97372 97780
4th Prize Rs.200/-
0160 0311 1631 2287 3532 3533 3925
5850 6738 8179
5th Prize Rs.100/-
0183 1088 1466 2161 3344 3400 3709
5218 6197 9866
6th Prize Rs.50/-
0026 0863 3298 4960 6230 7724 9150
0030 0893 3437 4970 6278 7807 9177
0031 0932 3468 5158 6340 7853 9216
0092 0979 3688 5290 6535 7984 9219
0119 1151 3718 5340 6560 8058 9307
0124 1296 3739 5369 6575 8440 9455
0171 1362 4067 5409 6629 8457 9539
0321 1575 4076 5607 6830 8463 9611
0337 1745 4091 5699 7068 8756 9624
0464 1771 4130 5718 7154 8787 9964
0558 1928 4153 5729 7344 8812
0578 1981 4177 5757 7398 8833
0639 3163 4208 5868 7515 9005
0782 3178 4362 5873 7516 9079
0813 3294 4693 6044 7615 9088

# రేవంత్‌రెడ్డిపై దాసోజు శ్రవణ్ వ్యాఖ్యలు అర్ధరహితం

## టిపిసిసి అధికార ప్రతినిధి

**హైదరాబాద్, జులై 30, ప్రభాతవార్త:** దాసోజు శ్రవణ్ నీవు ప్రజాస్వామ్యవాది కాస్తా గడిల బానిసగా మారి వ్యాఖ్యలు చేస్తున్నావని, దొరల గడిలో కుక్కకు బొక్క ఆశ అన్నట్లుగా ఎదరుచూస్తున్నాడని టిపిసిసి అధికార ప్రతినిధి డాక్టర్ లింగయ్య యాదవ్ బైకానీ ఆరోపించారు. ఆదివారం గాంధీ భవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ హైదరాబాద్ వరదలను పరిశీలించిన రేవంత్‌రెడ్డిపై దాసోజు చేసిన వ్యాఖ్యలు అర్థరహితం అని అన్నారు. రేవంత్ వ్యాఖ్యలు పత్రికా విలేఖరుల మీద దాడిగా శ్రవణ్ వర్ణించడం దురదృష్టకరం అని చెప్పారు.


దాసోజు నీవు ప్రజాస్వామ్యవాది కాస్తా గడిల బానిసగా మారి వ్యాఖ్యలు చేయడంతో తెలంగాణ సమాజం పట్టించుకోవడంలేదని ఆయన చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో రైతులకు అన్యాయం జరిగిందని ప్రశ్నించిన నువ్వే గడిలో చేరి ఊడిగానికి పాల్పడుతున్నావని లింగయ్య ఎద్దేవా చేశారు. కెసిఆర్ అసమర్థ పాలనలో రైతులకు అన్యాయం జరుగుతుందని రైతుల ఆత్మహత్యల్లో తెలంగాణ దేశంలోనే నెంబర్ వన్ అని ఆయన పేర్కొన్నారు.

గాంధీ భవన్‌లో జరిగిన మరో ప్రెస్ మీట్‌లో గ్రేటర్ హైదరాబాద్ ఫ్లోర్ లీడర్ దర్పల్లి రాజశేఖర్ మాట్లాడుతూ దాసోజు శ్రవణ్ పార్టీలు మార్చినట్లు చెరువుల ఆక్రమణకు సంబంధించిన లెక్కలు మారవని గుర్తుపెట్టుకోవాలని అన్నారు. కడెం ప్రాజెక్టు గేట్లు తీయలేని పరిస్థితి లో మీ బిఆర్ఎస్ ప్రభుత్వం ఉంది అని ఆయన అవహేళన చేశారు. భారీ వర్షాలకు గచ్చిబౌలి ధనికులు ఉండే కాలనీ కూడా స్లమ్‌గా మారిందని కార్లు మునిగాయని రాజశేఖర్ దుయ్యబట్టారు.

తెలంగాణ ఏర్పాటు అనంతరం చెరువులు కబ్జా అయినాయని రేవంత్ చేసిన వ్యాఖ్యలు కాదని మీ ప్రభుత్వంకు చెప్పే ధైర్యం ఉందా అని ఆయన ప్రశ్నించారు.

# ఏకాభిప్రాయం వస్తేనే శాంతి

## ఉక్రెయిన్ యుద్ధంపై రష్యా అధ్యక్షుడు పుతిన్



**మాస్కో, జులై 30:** ఉక్రెయిన్ విషయంలో శాంతి చర్చలపై రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ కీలక వ్యాఖ్యలు చేశారు. శాంతి చర్చల ఆలోచనలను తాను తిరస్కరించడం లేదన్నారు. అయితే ఈ ప్రక్రియ జరపాలంటే ఇరు దేశాల మధ్య ఏకాభిప్రాయం అవసరమని అన్నారు. సెయింట్ పీటర్స్ బర్గ్‌లో ఆఫ్రికా నేతలతో సమావేశం అయిన తర్వాత ఆయన మాట్లాడారు. ఆఫ్రికా, చైనా చేపడుతున్న కార్యక్రమాలు శాంతిని నెలకొల్పడానికి ఓ ప్రాతిపదికగా ఉపయోగపడతాయని అన్నారు. కాల్పుల విరమణ అంశంపై పుతిన్ స్పందిస్తూ ఉక్రెయిన్ ఆర్మీ దూకుడుగా ఉంది. వాళ్లు దాడులు చేస్తున్నారు. పెద్ద ఎత్తున వ్యూహాత్మక ఆపరేషన్‌ను చేపడుతున్నారు. మేం దాడికి గురయ్యాం. అలాంటప్పుడు కాల్పుల విరమణను అమలు చేయడం సాధ్యం కాదు అని చెప్పారు. శాంతి చర్చలు జరిపే అంశంపై మాట్లాడుతూ మేం తిరస్కరించడం లేదు. ఈ ప్రక్రియ ప్రారంభించాలంటే ఏకాభిప్రాయం అవసరం అని చెప్పుకొచ్చారు.

# కెనడా నదిలో భారతీయ కుటుంబం దుర్మరణం

**టొరంటో, జులై 30:** అమెరికాకు అక్రమంగా వలస వెళ్లే ప్రయత్నంలో రెండు కుటుంబాలకు చెందిన 8 మంది సభ్యులు ప్రాణాలు కోల్పోయారు. వీటిలో ఒక కుటుంబం భారత్‌కు, మరొకటి రొమేనియాకు చెందినదిగా కెనడా అధికారులు ప్రకటించారు. మృతి చెందిన భారతీయుల పేర్లు ప్రవీణ్ చౌదరి



(50), ఆయన భార్య దక్షాబెన్ (45), వారి కుమార్తె విధి (23), కుమారుడు మేత్ (20) అని వెల్లడించారు. భారత్‌లోని వారి బంధువుల ద్వారా నిర్ధారించుకున్న తర్వాతే ఈ వివరాలను అధికారులు బహిర్గతం చేశారు. ఈ యేడాది మార్చి 29న కెనడాలోని సెయింట్ లారెన్స్ నదిలో వీరు ప్రయాణిస్తున్న పడవ ప్రమాదానికి గురైంది. తొలి రోజు ఆరు, రెండో రోజు రెండు మృతదేహాలను కెనడా అధికారులు స్వాధీనం చేసుకున్నారు. వీరిని పడవలో అమెరికాకు అక్రమంగా తీసుకెళ్లడానికి ప్రయత్నించిన కెసి ఓక్స్ అనే వ్యక్తి జాడ తెలియడంలేదని అతని కుటుంబసభ్యులు ఫిర్యాదు చేశారు. అప్పటి నుంచి నెలరోజుల పాటు అన్వేషించినా ఓక్స్ ఆచూకీ తెలియరాలేదు. ఈ నెల 3న సెయింట్ లారెన్స్ నదిలో ఓ శవం లభించగా అతి కష్టం మీద అది అదృశ్యమైన కెసి ఓక్స్‌దేనని పోలీసులు గుర్తించారు. దీంతో ఓక్స్‌తో పాటు నాలుగు నెలల క్రితం అభ్యమైన మృతదేహాల వివరాలను కెనడా అధికారులు వెల్లడించారు.

# శారీరకంగా, మానసికంగా వేధిస్తున్నాడు

- ఎపి మాజీమంత్రి నారాయణపై

## తమ్ముడి భార్య పోలీసులకు ఫిర్యాదు

**హైదరాబాద్ (గచ్చిబౌలి), జులై 30, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ మాజీమంత్రి, టిడిపి నాయకుడు పి.నారాయణపై అతని తమ్ముడి భార్య రాయదుర్గం పోలీసులకు ఫిర్యాదు చేశారు. మాజీమంత్రి నారాయణతోపాటు తన భర్త, నారాయణ తమ్ముడు తనను మానసికంగా, శారీరకంగా వేధిసుస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. రాయదుర్గం పోలీస్ స్టేషన్‌లో చోటుచేసుకున్న ఈ సంఘటనకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి, టిడిపి నాయకుడు పొంగూరు నారాయణపై పలు ఆరోపణలు చేస్తూ అతని తమ్ముడి భార్య ప్రియా రెండు రోజులుగా సోషల్ మీడియాలో పలు వీడియోలను విడుదల చేసిన విషయం తెలిసిందే. తన భార్య మానసిక ఇబ్బందులతో బాధపడుతున్నదని, దాని కారణంగానే ఆ ఆరోపణలు చేస్తుందంటూ నారాయణ తమ్ముడు సుబ్రహ్మణ్యం మీడియా ముందుకు రావడంతో అతని భార్య ఆదివారం రాయదుర్గం పోలీసులను ఆశ్రయించింది. తన భర్త సుబ్రహ్మణ్యంతోపాటు తన బావ, మాజీమంత్రి నారాయణ తనను శారీరకంగా, మానసికంగా వేధిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొంది. తాను కొంతకాలంగా క్యాన్సర్‌తో బాధపడుతూ కీమో థెరపీ చేయించుకుంటున్నానని, తన భర్త తనకు మానసిక ఇబ్బందులు ఉన్నాయని అసత్య ప్రచారం చేస్తున్నాడని ఆ ఫిర్యాదులో తెలిపింది. కొన్ని సంవత్సరాలుగా తాను నారాయణతో పాటు కుటుంబీకులతో ఎదుర్కొన్న ఇబ్బందులను సోషల్ మీడియా ద్వారా బయటపెడుతున్నానని, కానీ తన సోషల్ మీడియా




రాయదుర్గం పోలీసులకు ఫిర్యాదు అందజేస్తున్న ప్రియా

ఖాతాలను నిలిపివేయించారని వాపోయింది. తన కారణంగా వారికి రాజకీయంగా ఇబ్బంది కలుగుతుందనే ఉద్దేశంతో తనను హింసిస్తూ, వేధింపులు ఎక్కువ చేశారని ఫిర్యాదు చేసింది. కాగా రాయదుర్గం పోలీసులకు ప్రియా ఫిర్యాదు చేస్తున్న సమయంలోనే అక్కడికి వచ్చిన కుటుంబసభ్యులు ఆమెను అక్కడి నుంచి తీసుకువెళ్లారు. దీనిపై పోలీసులను సంప్రదించగా, ప్రియా ఫిర్యాదు అందిందని, ప్రస్తుతానికి కేసు నమోదు చేయడం లేదని, విచారణ చేపడుతున్నామని పోలీసులు తెలిపారు.

# స్పౌజ్ బదలీలు చేపట్టాలి

## విద్యా శాఖ మంత్రి సబితకు బాధితులు విజ్ఞప్తి

**హైదరాబాద్, జులై 30, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ ఉపాధ్యాయుల స్పౌజ్ బదలీలను చేపట్టేలా చర్యలు తీసుకోవాలని మహిళా ఉపాధ్యాయులు ప్రభుత్వాన్ని కోరారు. ఎస్‌జీటీ, పీఈటీ, భాషా పండితులు, మిగిలిపోయిన స్కూల్ అసిస్టెంట్, మిస్సింగ్ స్పౌజ్ బదలీలను చేపట్టాలని బాధిత మహిళా ఉపాధ్యాయులు ఆదివారం విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డికి విజ్ఞప్తి చేశారు. గత జనవరిలో ప్రభుత్వం కేవలం 615 మంది స్కూల్ అసిస్టెంట్ స్పౌజ్‌బదలీలను మాత్రమే చేపట్టిందని బాధితులు గుర్తు చేశారు. ఇంకా మిగిలిన 1500 ఎస్‌జీటీ, భాషా పండితులు, పీఈటీల స్పౌజ్‌బదలీల విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించేలా చూడాలని మంత్రినికోరారు. బదలీలు కావల్సిన వారిలో ఎక్కువ మంది మహిళలే ఉన్నారని తెలిపారు. మహిళలు ప్రతి రోజూ కుటుంబాన్ని వదిలిపెట్టి వందల కిలోమీటర్లు ప్రయాణం చేసి తీవ్ర శారీరక మానసిక ఆందోళనకు గురవుతున్నారని తెలిపారు. స్పందించిన మంత్రి సబితా ఇంద్రారెడ్డి సమస్యను సీఎం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చినట్టు బాధిత మహిళా ఉపాధ్యాయులు తెలిపారు.

# నా పరిస్థితే ఇలా ఉంటే సాధారణ ప్రజల సంగతేమిటి?

## గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్

**హైదరాబాద్, జులై 30, ప్రభాతవార్త:** రెండు నెలలు గడిచినప్పటికీ పాస్‌పోర్టు వెరిఫికేషన్ చేయకపోవడంపై గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మే 25వ తేదిన తాను పాస్‌పోర్టుకు దరఖాస్తు చేస్తున్నానని, ఇప్పటి వరకు వెరిఫికేషన్ చేయలేదన్నారు. ఎమ్మెల్యే అయిన తనకే ఇలాంటి పరిస్థితులు ఉంటే సాధారణ ప్రజల పరిస్థితి ఎలా ఉంటుందని ట్విట్టర్ వేదికగా ప్రశ్నించారు. ఎందుకు వెరిఫికేషన్ ప్రాసెస్ చేయడం లేదని, తెలంగాణ డిజిపి, హైదరాబాద్ సిపికి ట్విట్టర్‌లో ట్యాగ్ చేశారు.

# 12వ వేతన సవరణల అమలుకు కేంద్రం సానుకూలమని ఆశ




జ్యోతి వెలిగించిన సభను ప్రారంభిస్తున్న ఎస్‌బిఐ డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్, నేషనల్ కాన్‌ఫెడరేషన్ ఆఫ్ బ్యాంక్ ఎంప్లాయీస్ జాతీయ ప్రధాన కార్యదర్శి, సంజీవ్ కె.బండ్లేష్

## నేషనల్ కాన్‌ఫెడరేషన్ ఆఫ్ బ్యాంక్ ఎంప్లాయీస్ జాతీయ ప్రధాన కార్యదర్శి సంజీవ్ కె.బండ్లేష్

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జులై 30, ప్రభాతవార్త:** దేశంలో బ్యాంకింగ్ రంగంలో పనిచేస్తున్న ఉద్యోగులకు 12వ వేతన సవరణలు అమలు చేయడానికి కేంద్రం సానుకూలంగా నిర్ణయం తీసుకుంటున్న తామంతా ఆశిస్తున్నామని నేషనల్ కన్ఫడరేషన్ ఆఫ్ బ్యాంక్ ఎంప్లాయిస్ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఆలిండియా ఎస్‌బిఐ స్టాఫ్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి సంజీవ్ కె.బండ్లేష్ పేర్కొన్నారు. ఇప్పటికే ఈ అంశాన్ని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతా రామన్‌తో పలు దఫాలుగా చర్చలు జరిపామని, ఒక సానుకూలంగా నిర్ణయం కేంద్రం నుంచి వస్తుందని భావిస్తున్నామన్నారు. ఆదివారం బాగ్‌లింగంపల్లి ఆర్టీసి కళాభవన్‌లో నేషనల్ కన్ఫడరేషన్ ఆఫ్ బ్యాంక్ ఎంప్లాయిస్ తెలంగాణ స్టేట్ ఫెడరేషన్ రాష్ట్ర సర్వసభ్య సమావేశం రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.సాయికృష్ణ అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా సంజయ్‌కె.బండ్లేష్ మాట్లాడుతూ ఇండియన్ బ్యాంక్ అసోసియేషన్ ద్వారా కూడా తమ సమస్యలను ప్రస్తావించడం జరిగిందని అన్నారు. తామంతా మొదటి నుంచి బ్యాంకులను ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ వస్తున్నామని, ఇదే విషయాన్ని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖవద్ద ప్రస్తావించామని అన్నారు. ముఖ్యంగా వారానికి ఐదు రోజుల పనిదినాలను అమలు చేయాలని, శని, ఆదివారాలను సెలవు దినాలుగా ప్రకటించాలని డిమాండ్‌చేశారు. ఎస్‌బిఐ డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ అమిత్ జింగ్రాన్‌మాట్లాడుతూ బ్యాంకు అభివృద్ధికి ప్రతి ఒక్క ఉద్యోగి తోడ్పాటును అందించాలని అన్నారు. నేషనల్ కన్ఫడరేషన్ ఆఫ్ బ్యాంక్ ఎంప్లాయీస్ జాతీయ అధ్యక్షుడు ఆర్.బాలాజీ కీలక ప్రసంగం చేయగా కార్యక్రమంలో ఆలిండియా ఎస్‌బిఐ స్టాఫ్ ఫెడరేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అరుణ్ భగోలివాల్, ఎ.సాయిప్రసాద్, సీనియర్ ఉపాధ్యక్షులు పి.కె.భైష్యా, జి.కృపాకరన్, అలేష్ మోహన్, ఫిలిప్ కోషీ, రెసిప్షన్ కమిటీ ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎస్‌బిఐ స్టాఫ్ యూనియన్ హైదరాబాద్ సర్కిల్ అధ్యక్షుడు కె.శ్రీనివాస్ శర్మను పదవీ విరమణ చేసిన సందర్భంగా సత్కరించారు.

# మూసీలో చిక్కుకున్న వృద్ధుడిని కాపాడిన అగ్నిమాపక కేంద్రం సిబ్బంది, ఎన్‌డిఆర్ఎఫ్ బృందం

**హైదరాబాద్ (చార్మినార్), జులై 30, ప్రభాతవార్త :** పాతబస్తీ బహదూర్‌పుర ప్రాంతంలోని మూసీనదిలో చిక్కుకున్న ఓ వృద్ధుడు చందూలాల్ బారాదరి అగ్నిమాపక కేంద్రం సిబ్బంది, ఎన్‌డిఆర్ఎఫ్ బృందం కలిసి కాపాడారు.



మూసీనదిలో చిక్కుకున్న వృద్ధుడు

ఆదివారం బుచ్చిరెడ్డి (70) అనే వృద్ధుడు బహదూర్‌పుర హౌసింగ్ బోర్డు కాలనీ వెనుక ఉన్న మూసీనదిలోకి వెళ్లాడు. మూసినది మధ్యలో ఉన్న ఓ పెద్దరాయిపై కూర్చున్నాడు. అదే సమయంలో వరదనీరు ఎక్కువ రావటంతో తిరిగి వృద్ధుడు రాలేక పోయాడు. సమాచారం అందుకున్న చందూలాల్ బారాదరి అగిమాపక కేంద్రం సిబ్బంది, ఎన్‌డిఆర్ఎఫ్ బృందం అక్కడకు చేరుకుని తాళ్ల సహాయంతో మూసీనదిలో చిక్కుకున్న వృద్ధుడిని రక్షించి ఒడ్డుకు చేర్చారు. ఆ సమయంలో వృద్ధుడు బుచ్చిరెడ్డి మద్యం సేవించి ఉన్నాడు. కాగా బహదూర్‌పుర పోలీసులకు బుచ్చిరెడ్డిని అప్పగించారు.

# ఉత్తర తెలంగాణకు భారీ వర్ష సూచన

## మూడు రోజులపాటు ఒక మోస్తరు వర్షాలు

**హైదరాబాద్, జులై 30, ప్రభాతవార్త:** ఉత్తర తెలంగాణ జిల్లాలకు భారీ వర్ష సూచన ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఉత్తర తెలంగాణ జిల్లాలైన నిర్మల్, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, ములుగు, కొత్తగూడెం, మహబూబాబాద్‌లో మంగళవారం మళ్లీ అక్కడక్కడా భారీ వర్షాలు కురిసే వీలుందని తెలిపింది. కాగా రాష్ట్ర వ్యాప్తంగా మంగళవారం నుండి మూడు రోజుల పాటు తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం డైరెక్టర్ డాక్టర్ నాగరత్న తెలియచేశారు. రాష్ట్రంలోకి దిగువ స్థాయిలోని గాలులు పశ్చిమ దిక్కు నుండి వీస్తున్నాయని పేర్కొన్నారు.

# విద్యుత్ ఉద్యోగినికి సిఐడి డిఎస్‌పి లైంగిక వేధింపులు

**హైదరాబాద్, (ఎల్‌బినగర్) జులై 30, ప్రభాతవార్త:** నగరంలోని విద్యుత్ శాఖలో సీనియర్ అసిస్టంట్‌గా పనిచేస్తున్న ఓ మహిళను సిఐడిలో డిఎస్‌పిగా పనిచేస్తున్న కిషన్ సింగ్ లైంగికంగా వేధించిన ఉదంతం ఇది. దీనిపై బాధితురాలి ఫిర్యాదు మేరకు చైతన్యపూరి పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాలు ఇలావున్నాయి. సరూర్‌నగర్ ప్రాంతంలో వుండే ఓ మహిళ విద్యుత్ శాఖలో సీనియర్ అసిస్టంట్‌గా పనిచేస్తున్నారు.

అదే ప్రాంతంలోని ఇండోర్ స్టేడియంలో 2020లో మార్నింగ్ వాక్ సమయంలో ఆమెకు సిఐడిలో డిఎస్‌పిగా పనిచేస్తున్న కిషన్ సింగ్ పరిచయం అయ్యారు. డిఎస్‌పితో పరిచయం అయిన సమయంలోనే సదరు మహిళా ఉద్యోగిని ఒక క్రీడాంశంలో జాతీయ స్థాయి పోటీలకు సన్నద్దమవుతున్నారు. అయితే తాను ఈ పోటీలకు సన్నద్దం అయ్యేందుకు సహాయం చేస్తానని డిఎస్‌పి కిషన్ సింగ్ హామీ ఇచ్చి ఆమె సెల్‌ఫోన్ నంబర్ తీసుకున్నారు. అప్పటి నుంచి ఆ మహిళా ఉద్యోగినికి కిషన్ సింగ్ ఫోన్‌లు చేస్తూ అసభ్యకరంగా మాట్లాడసాగారు. చీరలో కనిపించాలని, ఒంటరిగా వున్న ఫోటోలను తనకు పంపాలని కోరడంతో పాటు మెసేజ్‌లు పెట్టారు. దీంతో పాటు హిందీ భాషలోని రొమాంటిక్ పాటలు వుంచే వారు. రోడ్డు ప్రమాదం గురించి ఒకసారి బాధిత మహిళ కిషన్‌సింగ్‌కు ఫోన్‌చేస్తే మరింత అసభ్యకరంగా మాట్లాడి తనతో చనువుగా వుంటే అన్ని పనులు జరుగుతాయని చెప్పారు. ఇలాంటి పద్దతులు తనకు నచ్చవని ఆ ఉద్యోగిని చెప్పినా సదరు డిఎస్‌పి వినిపించుకోలేదు. దీంతో బాధితురాలు నేరుగా షీ బృందాలను ఆశ్రయించి చైతన్యపూరి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు మేరకు చైతన్యపూరి పోలీసులు డిఎస్‌పి కిషన్ సింగ్‌పై 354 (డి) సెక్షన్ కింద కేసు నమోదు చేసి విచారణ చేబట్టారు. మరోవైపు కిషన్ సింగ్ వ్యవహారంపై సిఐడి విభాగం కూడా అంతర్గతంగా విచారణ చేయసాగిందని తెలిసింది. కాగా కిషన్‌సింగ్‌పై ఇంతకు ముందు కూడా కొన్ని కేసులున్నట్లు తెలిసింది.

# 7న తిరుపతిలో అఖిలభారత ఒబిసి మహాసభ

## బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్

**హైదరాబాద్, జులై 30, ప్రభాతవార్త:** దేశంలో ఆర్థిక, సామాజిక అసమానతలు పోవాలంటే మండల్ కమిషన్ సిఫార్సులు వెంటనే అమలు చేయాలని బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్ చేశారు. ఈమేరకు ఆదివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన కార్యక్రమంలో ఆగస్టు 7న తిరుపతిలో నిర్వహించే ఓబిసిల మహాసభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా జాజుల శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ 60శాతం ఉన్న బిసిలకు దేశవ్యాప్తంగా జరుగుతున్న అన్యాయంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను రాజకీయ పార్టీలను నిలదీశారు. మండల్ కమిషన్ అమలు విషయంలో జాతీయ పార్టీలైన కాంగ్రెస్, బిజెపి పార్టీ అలసత్వం వహిస్తున్నాయని తీవ్ర



మహాసభ పోస్టర్ ఆవిష్కరిస్తున్న శ్రీనివాస్‌గౌడ్, డా.విజయ్‌భాస్కర్, చంద్రశేఖర్‌గౌడ్ తదితరులు

స్థాయిలో మండిపడ్డారు. తిరుపతిలో నిర్వహించే ఈమహాసభలో దేశవ్యాప్తంగా ఉన్న బిసిలకు మార్గనిర్దేశం చేయనున్నట్లు తెలిపారు. రాజకీయ పార్టీలు రాజకీయ పరంగా బిసిలకు ఎందుకు ప్రాధాన్యత ఇవ్వడం లేదని ప్రశ్నించారు. పార్టీలకు, జెండాలకు అతీతంగా 29రాష్ట్రాలకు చెందిన బిసిలందరూ పెద్దసంఖ్యతో తరలి వచ్చి బిసిల సత్తా ఏమిటో చూపించాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, విద్యార్థి సంఘం కేంద్రకమిటీ అధ్యక్షులు తాటికొండ విక్రంగౌడ్, డాక్టర్ వినయ్‌భాస్కర్, చంద్రశేఖర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి మాఫియాపై చర్యలకు ఇస్రో సహాయం ఇంకెప్పుడు?



## మావోయిస్టుల కదలికలపై పోలీసులకు సమాచారం అందుతున్నా.. గంజాయిపై ఎందుకో అలక్ష్యం

**హైదరాబాద్, జులై 30, ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల్లో రోజు రోజుకు తీవ్రంగా మారుతున్న గంజాయి సాగును సమూలంగా నిర్మూలనకు భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) సహాయాన్ని తీసుకోవాలని రెండు రాష్ట్రాల పోలీసు విభాగాలు నిర్ణయించి నాలుగేళ్లు కావస్తున్నా ఆచరణలో ఇది ఎప్పటి నుంచి అమలవుతుందనేది తెలియరావడం లేదు. తెలుగు రాష్ట్రాలతో పాటు దేశ వ్యాప్తంగా మావోయిస్టుల ప్రభావం ఎక్కువగా వున్న ప్రాంతాలలో నక్సలైట్ల కట్టడికి ఇస్రో సహాయం తీసుకుంటున్న పోలీసు విభాగాలు గంజాయిని సమూలంగా నిర్మూలించేందుకు ఆ దిశగా చర్యలు తీసుకోకపోవడంపై అన్ని వర్గాల నుంచి విమర్శలు రాసాగాయి. తెలంగాణతో పాటు ఎపిలో గంజాయి పట్టుబడని రోజు, వీటి సాగుకు సంబంధించిన విషయాలు వెల్లడికాని సందర్భాలు లేదంటే అతిశయోక్తి కాదు. మద్యపానాన్ని మించి యువతను మత్తులో ముంచుతూ వారి జీవితాలను నిర్వీర్యం చేస్తున్న గంజాయి మాఫియాపై పోలీసుల దాడులు మరింతగా పెరగాలంటే ఇస్రో సహాయం అవసరమని నిపుణులు చెబుతున్నారు.

దేశంలో అనేక రాష్ట్రాలకు సవాల్‌గా మారిన గంజాయి మాఫియాపై ఉక్కుపాదం మోపేందుకు కేంద్రంతో పాటు ఆయా రాష్ట్రాలు తమవంతు కృషి చేస్తున్నా ఈ విషయంలో సమిష్టి పోరు కనబడడం లేదనే విమర్శలు వున్నాయి. గంజాయికి సంబంధించిన కేసుల విషయంలో ఒక్కో రాష్ట్రంలో ఒక్కో తరహా నిబంధనలు వుండడం ఇందుకు కారణమన్న వాదనలు వున్నాయి. తెలుగు రాష్ట్రాల వరకు వస్తే ఈ తరహా కేసుల్లో నెల రోజుల నుంచి రెండు నెలల వ్యవధిలో నిందితులకు బెయిలు లభిస్తుండగా ఉత్తరాది రాష్ట్రాల్లో ఏడాది సమయం పడుతోంది. తూర్పు రాష్ట్రాల్లో ఈ నిబంధన మరింత కఠినంగా వుంటోంది. ఇక చాలా కేసుల్లో గంజాయి పట్టుబడిన తరువాత అనేక అంశాలు చోటుచేసుకుంటూ నిందితులు అమాయకులుగా విడుదలవుతున్నారు. గంజాయితో పట్టుబడిన నేరగాళ్లు నెలల వ్యవధిలోనే అమాయకులుగా ఎలా మారుతున్నారనేది మిస్టరీగా మారుతోంది. నేరగాళ్ల విషయం అలావుంచితే గంజాయి సాగు, రవాణా అంతా పక్కాగా జరుగుతున్నా దీని నిర్మూలనకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విభాగాలు సమిష్టిగా, సమన్వయంగా పనిచేయడం లేదని గంజాయి కేసుల ఉదంతాలు తేటతెల్లం చేస్తున్నాయి. ఎపిలోని వైజాగ్, ఉభయ గోదావరి జిల్లాల మారుమూల ఏజెన్సీ ప్రాంతంలో సాగవుతున్న గంజాయి అక్కడి నుంచి రోడ్డు, రైలు మార్గాల్లో తెలంగాణతో పాటు ఇక్కడి నుంచి ఉత్తర, పశ్చిమ రాష్ట్రాలకు దర్జాగా తరలిపోతుండడం గమనార్హం. వందల కిలోల నుంచి వేలాది కిలోల గంజాయి ఇలా స్మగ్లింగ్ అవుతున్నా ఒకటి అరా సందర్భాలలోనే పట్టుబడుతుండగా మెజారిటీ ఘటనల్లో సర్కారీ విభాగాలకు కనీసం సమాచారం కూడా వుండడం లేదు. ఈ నేపథ్యంలోనే మావోయిస్టుల కట్టడికి ఇస్రో సహాయం తీసుకుంటున్న రెండు రాష్ట్రాల పోలీసు విభాగాలు పనిలో పనిగా గంజాయి మాఫియా పైనా చర్యలకు ఆ విభాగాన్ని ఆర్థించాయి. ఇందుకు ఇస్రో కూడా సరేనని అంగీకరించింది. ఇదంతా జరిగి నాలుగేళ్లు కావస్తున్నా గంజాయి మాఫియా నిర్మూలనకు ఇస్రో సహాయం అందిన ఘటనలు లేక పోవడం గమనార్హం. ఇదే సమయంలో తెలుగు రాష్ట్రాల్లో గంజాయి సాగు నానాటికీ పెరుగుతూనే వుంది. పట్టణాల నుంచి పల్లెల వరకు గంజాయి సేవనం మద్యపానాన్ని మించి పోయింది. తెలుగు రాష్ట్రాల్లోని మెజారిటీ పట్టణాలు, పల్లెలతో యువత గంజాయి మత్తులో జోగుతున్న ఇందుకు గల కారణాలనే అన్వేషించి, వాటి నిర్మూలనకు సర్కారీ విభాగాలు చర్యలు తీసుకోవడం లేదు.

**మావోయిస్టుల కట్టడికి ఇస్రో సహాయం తీసుకుంటున్న పోలీసులు గంజాయి మాఫియా విషయంలో నో**

తెలుగు రాష్ట్రాలతో పాటు ఒడిషా, ఛత్తీస్‌ఘడ్, బిహార్, ఝూర్కండ్, పశ్చిమ బెంగాల్, మహారాష్ట్రలలో ప్రస్తుతం మావోయిస్టుల ప్రాబల్యం ఎక్కువగా వుండగా ఈ సమస్య నుంచి బయట పడేందుకు ఆయా రాష్ట్రాలు అనేక ఇబ్బందులు పడుతున్న తరుణంలో ఇస్రో ఉపగ్రహాల సహాయంతో నక్సలైట్ల కదలికలపై నిఘా వుంచి వారి కార్యకలాపాలను నివారించడంలో పోలీసులు పైచేయి సాధించారు. ఈ విషయంలో మహేందర్ రెడ్డి డిజిపిగా వున్న సమయంలో ఇస్రోతో అవగాహన కుదుర్చుకున్నారు. ఇందులో భాగంగా తెలంగాణతో పాటు ఎపి సహా ఇతర రాష్ట్రాల గ్రామాలలో మావోయిస్టుల కదలికలకు సంబంధించిన ఫోటోలను ఇస్రో పోలీసులకు అందిస్తోంది. ఇలా మావోయిస్టుల కట్టడికి ఇస్రో సహాయం తీసుకుంటున్న తెలుగు రాష్ట్రాలు సవాల్‌గా మారిన గంజాయి సాగు నిర్మూలనకు కూడా ఇదే పంథాను అనుసరించనుందని వార్తలు వచ్చినా వాస్తవంలో ఇది ఏమేరకు అమలయ్యిందనేది తెలియరావడం లేదు. గంజాయి మాఫియాపై ఉక్కుపాదం మోపేందుకు ఇస్రో సహాయం తీసుకుంటామని అధికారులు అప్పట్లో వెల్లడించినా ఇది అమలు కావడం లేదని అధికారులే చెబుతున్నారు. తెలంగాణతో పోలిస్తే ఎపిలో గంజాయి సాగు ఎక్కువగా వుండడం విశేషం. ఒకటి అర సందర్భాలలో ఇస్రా అధికారులు ఇచ్చిన సమాచారంతోనే గంజాయి పంటలను ధ్వంసం చేశామని అధికారులు చెప్పినా ఇందులో వాస్తవం లేదని క్షేత్రస్థాయి సిబ్బంది వెల్లడించడం విశేషం.

వార్త


మానవాళికి అద్భుతాలపైన గల అభిలాషయే మూఢనమ్మకాలకు హేతువు.

-డేవిడ్ హ్యూమ్

# జీవజలాలు సముద్రంపాలేనా!


'అన్నీఉన్నా అల్లుడినోట్లో శని' అన్నట్లుగా ఉంది నీటిపారుదల రంగం పరిస్థితి. తెలుగు రాష్ట్రాల్లో చిన్నాపెద్ద కలిపి మొత్తం నలభై నదులకుపైగా పొంగిపొర్లుతున్నాయి. కోట్లాది ఎకరాల బీడుభూములున్నాయి. కోట్లాదిమంది శ్రమజీవు లున్నారు. బీడుభూములకు ఆ నీటిని తరలించడంలో అనాదిగా పాలకులు ఘోరంగా విఫలం కావడంతో ఆ వనరుల్లో అధికశాతం నీరు నిరుపయోగం అవుతున్నది. ఈ పార్టీ, ఆపార్టీ అనికాకుండా అధికారంలో ఎవరున్నా నిన్నమొన్నటివరకు సాగునీటి విషయంలో సమర్థవంతంగా వ్యవహరించలేదేమోననిపిస్తున్నది. దీనికితోడు పాలకుల పక్షపాతం, అవగాహనారాహిత్యం, కొందరు అధికారుల దుర్బుద్ధి కారణంగా తెలుగురాష్ట్రాల్లో కొన్ని ప్రాంతాలకు తీరని అన్యాయం జరిగింది. తెలంగాణ, రాయలసీమతోపాటు ఆంధ్రాలోని ప్రాంతాలు కూడా కొన్ని ఇందులో ఉన్నాయి. ఫలితంగా వరుస కరవు, దుర్భిక్షం, వలసలు, ఆకలిచావులు, మరొకపక్క వరదలతో ఆయా ప్రాంతాలు అల్లాడిపోతున్నాయి. అతిపెద్ద నీటి వనరులైన గోదావరి, కృష్ణానదులు ఆంధ్రప్రదేశ్ నుంచి ప్రవహిస్తున్నా బంగారం పండే సారవంతమైన భూములున్నా ఆరుగాలం కష్టపడి స్వేదాన్ని చిందించి ఉత్పత్తులను పెంచే శ్రమజీవులున్నా సాగునీటి సౌకర్యాలు లేని కారణంగా అవన్నీ నిరుపయోగం అవుతున్నాయి. యేటా లక్షలాది ఎకరాలకు సరిపోయే వేలాది టిఎంసిల నీరు పాలకుల చేతకానితనాన్ని రుజువు చేస్తూ కళ్లముందు సముద్రంలో కలిసిపోతున్నది. యేటా గోదావరి, కృష్ణా రెండు నదుల్లో కలిపి దాదాపు వెయ్యి టిఎంసిలకు తగ్గకుండా నికర జలాలు సముద్రంలో కలిసిపోతున్నాయి.ఇక వరదజలాల గురించి చెప్పాల్సిన పనిలేదు. ఈ యేడాది ఇప్పటివరకు 507 టిఎంసిలకుపైగా నీరు గోదావరి నుంచి సముద్రం పాలైనట్లు అధికార లెక్కలే వెల్లడిస్తున్నాయి. గత యేడాది ఆరువేలకుపైగా టిఎంసిలు సముద్రం పాలయ్యాయి. 2018- 19లో 2,446 టిఎంసిలు 2019-20లో 3,797 టిఎంసిలు, 2020-21లో 3,400 టిఎంసిలు గోదావరిలో నీరు సముద్రంలో కలిసిపోయింది. ఇక కృష్ణానది విషయంలో ఆ స్థాయిలో లేకపోయినా గత యేడాది 1331 టిఎంసిలు, 2020-21లో 1270 టిఎంసిలు సముద్రంలో కలిసింది. మరొకపక్క తెలుగు రాష్ట్రాల్లోనే అనేక గ్రామాలు గుక్కెడు మంచినీటికోసం అలమటిస్తున్నాయి. తమకు పాలకులు అన్యాయం చేస్తున్నారని, ఎవరు వచ్చినా ఒరిగేదేమీలేదనే భావన ఆయా ప్రాంతాల్లో పెరిగిపోతున్నది. ఇటీవల కాలంలో వాతావరణంలో చోటుచేసుకుంటున్న మార్పుల కారణంగా సముద్రంలో వాయుగుండమో, సుడిగుండమో ఏర్పడడంతో ప్రకృతి విరుచుకుపడుతున్నది. ఈ వర్షాలు కుంభవృష్టిగా మారి విరుచుకుపడినప్పుడు అవసరానికి మించి కుండపోతగా కురియడంతో కుంటలు, చెరువులు నిండి తెగిపోయిన సంఘటనలు కోకొల్లలు.ఈసారి కూడా ఇటీవల వరదల్లో వందవరకు చిన్ననీటి వనరులకు గండ్లుపడినట్లు అధికార వర్గాలు అంటున్నాయి. అన్నింటికంటే ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రజల కలల పంట లక్షలాది ఎకరాలను సస్యశ్యామలం చేసే పోలవరం ప్రాజెక్టు రకరకాల కారణాలతో నిర్మాణంలో ఊహించని జాప్యం జరుగుతున్నది. అసలు ఏ ముహూర్తాన ఆ ప్రాజెక్టు ప్రారంభించారో కానీ అడ్డంకుల మీద అడ్డంకులు వస్తున్నాయి. దశాబ్దాల తరబడి పెండింగ్‌లో పడిపోతున్నది. వాస్తవంగా ఆంధ్ర రాయలసీమ ప్రాంతాల్లో నిత్యం తాండవించే కరవును పారద్రోలేందుకు పోలవరం ప్రాజెక్టు ఏకైక మార్గమని దాదాపు ఎనిమిది దశాబ్దాల క్రితం అంకురార్పణ చేశారు.1941లో అప్పటి మద్రాస్ ప్రభుత్వ చీఫ్ ఇంజినీరింగ్ దివాన్ బహదూర్ వెంకటకృష్ణయ్యర్ దీనిని మొట్టమొదటిగా ప్రతిపాదించారు. ఆనాటి నిజాం సర్కార్ కొంత నిర్మాణం కూడా చేపట్టింది. అప్పటి అంచనాల ప్రకారం 208 అడుగుల ఎత్తున ఆనకట్ట కట్టి మొత్తం 830 టిఎంసిల నీటిని నిల్వ చేయాలని రూపకల్పన చేశారు. ఆ తర్వాత డాక్టర్ కె.ఎల్‌రావు పోలవరం నుంచి కాలువ తవ్వి కృష్ణా నది మీద అక్విడేట్ నిర్మించి గోదావరి నీటిని గుంటూరు జిల్లాకు తీసుకుపోవాలని ప్రతిపాదించారు. ఆ ప్రతిపాదన కూడా అటకెక్కింది. 1980లో ముఖ్యమంత్రి టంగుటూరి అంజయ్య మధ్యప్రదేశ్, ఒడిశా ముఖ్యమంత్రులతో చర్చలు జరిపి పోలవరం నిర్మాణానికి అనుమతి సంపాదించారు.ఈ మూడు రాష్ట్రాలమధ్య ఒప్పందం కూడాజరిగింది. దాని ప్రకారం ప్రాజెక్టు ఎత్తును 150 అడుగులు తగ్గించాలని తద్వారా ముంపునకు గురయ్యే భూమిని తగ్గించవచ్చని నిర్ణయించారు.ఆ తర్వాత ఎగువన ఉన్న రాష్ట్రాల అభ్యంతరాలు, కేసులు, వివాదాలతో ప్రాజెక్టు నిర్మాణం మరుగునపడిపోయిందనే చెప్పొచ్చు. రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత మళ్లీ దీనికి ప్రాణం పోశారు. ఏ పరిస్థితుల్లోనూ పోలవరం కట్టితీరాలని ఢిల్లీలో కాలికి బలపం కట్టుకొని అన్ని ఆఫీసులచుట్టూ తిరిగి అనుమతులు సంపాదించారు. గోదావరి నుంచి80టిఎంసిల నీటిని కృష్ణానదిలో కలపడం ద్వారా అంతమేర శ్రీశైలం రిజర్వాయర్ నుంచి తీసుకొని రాయలసీమ బీడుభూములను సస్యశ్యామలం చేయాలని కలలుగన్నారు. మరొకపక్క విశాఖపట్నం వరకు కాలువ తవ్వి ఆనగరానికి తాగునీటితోపాటు పరిశ్రమలకు కూడా నీరు ఇవ్వాలనే పథకానికి రూపకల్పన చేశారు.దీంతో గోదావరిలో వృధాగా కలిసిపోయే నీటిని వాడుకునే అవకాశం ఉంటుందని ఇంజినీర్లు కూడా అంగీకరించారు. ఇది ఏకోణంలో చూసినా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వరప్రసాదమే. కానీ ఎందుకోఏమోకానీ ఇప్పటికీ వాయిదాల మీద వాయిదాలు పడుతున్నది. ఇప్పటికైనా రాజకీయాలకు అతీతంగా నేతలు విశాల దృక్పథంతో వ్యవహరించి పోలవరం పూర్తి చేసేందుకు నడుం కట్టాల్సిన అవసరం ఉంది. త ద్వారా గోదావరి ద్వారా యేటా సముద్రం పాలవుతున్నా వేలాది టిఎంసిల నీటికి కొంతమేరకైనా అడ్డుకట్టవేయవచ్చు.

మంచి మాటయే గొప్ప అలంకారం. ఆభరణాలన్నీ నశిస్తాయి కాని, వాక్కు అనే ఆభరణం ఎన్నటికీ నశించదు.



భర్తృహారి

వ్యర్థమైన మాటలు వేలాదిగా చెప్పడం కన్నా శాంతిని, కాంతిని ప్రసాదించే ప్రయోజనకరమైన మాట ఒక్కటి చాలు.



గౌతమ బుద్ధుడు

## ప్రజావాక్కు



### చిట్‌ఫండ్స్ మోసాలు అరికట్టాలి

రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ చిట్‌ఫండ్స్ మోసాలు శృతిమించిపోతూ ఉన్నాయి. ముఖ్యంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో కొన్ని చిట్‌ఫండ్స్ సంస్థలు,ప్రజలు ఉద్యోగులు,ఉపాధ్యాయుల నుండి చిట్టీలు వేయించుకుని ప్రతి నెలా చిట్టి డబ్బులు తీసుకుని చిట్టి పూర్తి అయిన తర్వాత కూడా చిట్టీల డబ్బులు ఇవ్వకపోవడంతో వారు నరకయాతన పడుతూ ఆయా చిట్‌ఫండ్స్ సంస్థలు ముందు ధర్నాలు, గొడవ చేస్తున్న సందర్భాలు ఎక్కువగా ఉంటున్నాయి. అనేక చిట్‌ఫండ్స్ సంస్థలు చిట్ వసూళ్ల పేరు మీద కోట్లాది రూపాయలు కూడబెట్టి, ఇల్లు, భూములు కొంటూ వారిఆస్తులు పెంచుకుంటూ చీటీలు వేసేవారికి ఎగనామం పెడుతూ ఉన్నారు. ప్రభుత్వం, పోలీసుశాఖ స్పందించి చిట్‌ఫండ్స్ సంస్థల ఆగడాలను అరికట్టి చిట్టీదారులకు డబ్బులు అందేలా చర్యలు తీసుకోవాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### చేతులు కాలాక...

మణిపూర్‌లో పరిస్థితులు పూర్తిగా దిగజారక ముందే కేంద్రం జాగ్రత్తపడవలసింది. కఠిన చర్యలు తీసుకోవలసింది. రాష్ట్ర పగ్గాలను సమర్థుడైన నాయకుడికి అప్పగించవలసి ఉంది. అదికాకుంటే మణిపూర్ రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించవలసింది. ఇవేవీ చేయలేదు. చేయడానికి కేంద్ర ప్రభుత్వానికి మనసురాలేదు.మణిపూర్‌సర్వనాశనమై మహిళలమాన ప్రాణాలు పోయాక ఈ ఘటనలు సిగ్గుచేటని, నిందితులని కఠినంగా శిక్షిస్తామని అది చేస్తామని ఇది చేస్తామని తాపీగా స్టేట్‌మెంట్లు ఇవ్వడం ప్రధాని మోడీకే చెల్లింది. విపక్షాలను విమర్శించడమే కాదు ప్రజలకు రక్షణ కల్పించడంలోనూ శ్రద్ధ చూపించాలి.

-మిథునం, హైదరాబాద్

### నలిగిపోతున్న మధ్యతరగతి ప్రజలు

ప్రభుత్వం మోస్తున్న, సపోర్టుచేస్తున్న అత్యంత ధనవంతులు, ప్రభుత్వం సృష్టించినపేదవారు బాగానేఉన్నారు. మధ్యతరగతి వాళ్లు నలిగిపోతున్నారు. బ్యాంకుల్లో చాలా పెద్ద మొత్తంలో అప్పులుతీసుకొని విదేశాలకు పారిపోయిన అత్యధిక ధనవంతులకు కేంద్రం సపోర్టుచేస్తూ ఉన్నారు. నిజానికి భారతదేశంలో కష్టపడగల మనస్తత్వం ఉన్న జనాభా ఎక్కువ మంది ఉన్నారు. అందరూ కష్టపడితే భారతదేశం ధనిక దేశం అవుతుంది. పరిపాలన బాగుంటే అవినీతి లేకుండా ఉంటే ప్రపంచానికి ఒక సూపర్ పవర్‌గా ఎదగగలదు. కానీ అలా ఎదగడానికి కేంద్రం సహకరించడం లేదు. అత్యధిక శక్తివంతులని, ఆలోచనాపరులని అమెరికా పంపించేస్తున్నారు.

-వీరగంట భాస్కర్‌రావు, బొబ్బిలి

### ప్రజలను మోసం చేస్తున్న పార్టీలు

తాము లెక్కలేనన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని గతంలో పనిచేసిన కాంగ్రెస్ ప్రభుత్వాలు ఎప్పుడూ తమలా సంక్షేమపథకాలు అమలు చేయలేదని అక్కడి బిజెపి ప్రభుత్వం ఇక్కడి బిఆర్‌ఎస్ ప్రభుత్వం చెప్పుకుంటున్నాయి. ఇంటింటికి వెళ్లి తమ పథకాలకు ప్రచారం చేసుకుంటున్నాయి. లక్షలాది మంది తమ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుంటూ సంతోషంగా ఉన్నారని కూడా వాళ్లు ప్రచారం చేసుకుంటున్నారు. రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని మరిన్ని సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టే ఆలోచన చేస్తున్నారు.మేనిఫెస్టో తయారీలో నిమగ్నమై ఉన్నారు. ఇలా ఇంకా ఎన్ని సంక్షేమ పథకాలు ప్రవేశపెడతారు? ఎన్ని మేనిఫెస్టోలు రూపొందిస్తారు? ఇదంతా ప్రజలనుమోసం చేయడానికే కదా! ఇంతకన్నా తమ పనితీరుకి సంబంధించిప్రొగ్రెస్‌రిపోర్టును ప్రజలముందు పెడితే సరిపోదా!

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### రహదారుల మరమ్మతులు చేపట్టాలి

తెలంగాణ రాష్ట్రంలోని ఈ మధ్య కురిసిన భారీ వర్షాల వలన రోడ్లు కంకర తేలడం, రోడ్లుపైడులకు కయ్యకోయడం, మట్టి కొట్టుకుపోవడం, గుంతలుపడడం,రోడ్లపై వాహనాలు నడవకుండా ఆటంకాలు కలగడం, అంతరాయం ఏర్పడడం జరుగుతుంది.వాహనదారులు గతంలోవలె కాకుండా చాలా జాగ్రత్తగా వాహనాలు నడపాల్సిన అవసరంఉంది.కనుక రాష్ట్ర ప్రభుత్వం జాతీయరహదారులను కేంద్రప్రభుత్వంమరమ్మతులు చేసివాహనదారులకు, ప్రయాణికులకు తగినసౌకర్యాలు కల్పించాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

### నాయకత్వం అంటే..

ఇతరుల బాధ్యతను తనమీద వేసుకుని నడిపించే వాడే నాయకుడు. అటువంటినాయకుడు ఎందరికో మార్గదర్శకుడవుతాడు. నేడు నాయకత్వ లక్షణాలు ఏ మాత్రం లేని చాలామంది నాయకులుగా చెలామణి అవుతున్నారు. సమస్యలు ఎదురవగానే ఆవేశంతో ఊగిపోయే వారు నాయకులు కాలేరు. నాయకుడికి ఆత్మనిగ్రహం అవసరం.పదవి, హోదాకావాలి. బరువు, బాధ్యతలు వద్దు అనేవారు నాయకులు కాలేరు. ఇది దిగజారుడు నాయకత్వానికి నిదర్శనం అనిచెప్పవచ్చు. ఇలాంటి నాయకులు కాదు మనకి కావాల్సింది. భిన్నంగా ఆలోచిస్తూ, మంచి ప్రవర్తన కలిగి హుందాగా ప్రదర్శించగలిగిన నాయకత్వం అవసరం.ఆలోచనల్లో దార్శనికత మాటల్లో సూటిదనం, నిర్ణయాల్లో పరిపక్వత, చర్చల్లో మేధావితనం వంటి లక్షణాలు ఉన్న వ్యక్తి విలక్షణ నాయకుడవుతాడు.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

# అస్తవ్యస్త విధానాలతో ఆహార భద్రతకు ముప్పు!

*భారతబియ్యం ఎగుమతులను నిషేధించడం ప్రపంచం మొత్తంపై ప్రభావం చూపుతుందని పరిశ్రమ వర్గాలు అంటున్నాయి. ఇప్పటికే ఉక్రెయిన్, రష్యా యుద్ధ ప్రభావం వల్ల ప్రపంచవ్యాప్తంగా ఆహార ధాన్యాల ధరలు విపరీతంగా పెరిగాయి. అత్యధికంగా బియ్యం ఉత్పత్తిదారులు అయినటువంటి చైనాలో కూడా వాతావరణం అనుకూలించకపోవడంతో దిగుబడి బాగా పడిపోయింది. ఈ నేపథ్యంలో భారత ప్రభుత్వం తెలివిగా జాతీయ, అంతర్జాతీయంగా పంట లపై దృష్టిపెట్టి మన రైతుల పంటలకు సరైన గిట్టుబాటు ధరలు లభించేలా చూడాల్సిన బాధ్యత కేంద్రప్రభుత్వంపై ఉందనే విషయాన్ని ఎప్పటికి తెలుసుకుంటుందో.*

డాక్టర్ కోలాహలం రామ్‌కిశోర్

దేశ ప్రజల అవసరాలకు ఎంత మేరకు ఆహార ధాన్యాల అవసరం అవుతాయో కూడా మన కేంద్ర ప్రభుత్వం దగ్గర సరైన అంచనాలు లేవంటే, ఎంత అసమర్థతగా, ఎంత అధ్వాన్నంగా పాలిస్తుందో దేశ ప్రజలకు ఇప్పుడిప్పుడే అర్థంఅవుతుంది. ఇక కేంద్రప్రభుత్వంలో ఆహార ప్రజాపంపిణీ శాఖమంత్రి పీయూష్ గోయల్ అంత అయోమయం మంత్రి మనకు ఎంత గాలించినా, ఈ దేశంలో కాదుకదా మరే దేశంలో కూడా దొరకరు. ఈ పెద్దమనిషి రెండు, మూడు నెలల వ్యవధిలో నాలుగుసార్లు మాటలు మార్చారు. ఉదాహరణకు తెలంగాణ రాష్ట్ర మంత్రులు బిఆర్‌ఎస్, యంపిలు ఎన్ని సార్లు ఢిల్లీ చుట్టూ ప్రదిక్షణలు చేస్తూ 'మా రాష్ట్రంలో వరి పంట విస్తారంగా పండింది, కనుక దయచేసి మీ ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (యఫ్.సి.ఐ) ద్వారా ఈ ధాన్యాన్ని సేకరించవలసిందిగా అనేక సార్లు విజ్ఞప్తులు చేశారు. అప్పుడు ఇదే కేంద్రమంత్రి పీయూష్ గోయల్ 3, డిసెంబర్ 2021న ఏ మన్నారంటే 'మా దగ్గరే అవసరానికి మించి గోదాముల్లో ధాన్యం నిల్వలు నాలుగు సంవత్సరాలకు సరిపడా ఉన్నాయని, డాంభికాలు పలికారు. పైగా మీ పంటను బహిరంగ మార్కెట్లో అమ్ముకోండి అని హేళనంగా మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వానికి ఉచిత సలహా కూడా ఇచ్చారు. అలాగే తెలంగాణలో మర ఆడించిన బియ్యం తీసుకోవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వంకోరితే, కేంద్రం అనేకసార్లు కొర్రీలు పెట్టి పూర్తిస్థాయిలో కొనుగోలు చేయకుండా ఏదో మొక్కుబడికి, నామమాత్రంగా కొనుగోలు చేసింది. ఇప్పుడు దేశంలో,విదేశాల్లో బియ్యం కొరత ఏర్పడింది. కనుక బియ్యానికి కేంద్రప్రభుత్వం గగ్గోలు పెడుతుంది. పైగా రైతులు తమ ధాన్యాన్ని అవసరం ఉన్న పొరుగు,ఇరుగు పొరుగు రాష్ట్రాలకు, ఇతర దేశాలకు ఎగుమతులు చేయకుండా నిషేధం కూడా విధించింది. రైతులకు నష్టం కలిగించే ఇలాంటి తెలివి తక్కువ నిర్ణయాలు చూసి ప్రజలు నివ్వెరపోతున్నారు. వాస్తవానికి ఇప్పుడు అమెరికాలో బియ్యం, గోధుమల నిల్వలు తరిగిపోయాయి. ముఖ్యంగా మన ప్రవాస తెలుగు ప్రజలకు బియ్యం కొరత ఏర్పడింది. ఇప్పుడు మన రైతులు అమెరికా,ఇతర యూరోపియన్ దేశాలకు బియ్యం ఎగుమతి చేస్తే, తెలుగు రైతులకు మంచి లాభాలు వస్తాయి. ఈ తరుణంలో బియ్యం ఎగుమతులపై నిషేధం విధించడాన్ని రైతులు తీవ్ర ఆగ్రహంగా ఉన్నారు. విదేశీ అవసరాలు మార్కెట్‌లో ఎగుమతులు, దిగుమతులపై సరైన అవగాహన లేని ఈకేంద్ర ప్రభుత్వ అనాలోచిత చర్యవల్ల రైతుల ప్రయోజనాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి.గతంలో కేంద్ర వ్యవసాయ మంత్రి పీయూష్ గోయల్ దేశంలో రైతులు పండించే వరి ధాన్యానికి అంతర్జాతీయంగా మార్కెట్ లేదు అన్నారు. కనుక ఒక గింజను కూడా తెలంగాణ నుంచి తాము సేకరించేది లేదనీ, ఖరాకండిగా చెప్పారు. పైగా వరి పంట పండించవద్దని, ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాలని మీ రైతులకు చెప్పుకోండని సలహా కూడా ఇచ్చారు. దానితో మన రైతులు కూడా గిట్టుబాటు ధర లేని వరి సాగుకు సగానికి తగ్గించారు. ఇప్పుడు దేశ, విదేశాల్లో వరి ధాన్యానికి బాగా డిమాండ్ పెరిగింది. ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి.కేంద్ర గోదాముల్లో నిలువలు నిండుకున్నాయి. ముందుచూపులేని కేంద్ర సర్కార్ ప్రజల ఆకలితో రైతుల జీవితాలతో ఆటలు ఆడుకుంటుంది. తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన వెంటనే కెసిఆర్ రైతుల ఆత్మహత్యలు గణనీయంగా తగ్గించడానికి వ్యవసాయ రంగానికి తొలి ప్రాధాన్యతను ఇచ్చారు. మిషన్ కాకతీయ పథకం ద్వారా వేల చెరువులలో పూడికలు తీయించారు. పొరుగునున్న కర్ణాటక రాష్ట్రంతో ఒప్పందం చేసుకుని, వాయువేగంతో రికార్డుస్థాయిలో కాళేశ్వరం ప్రాజెక్టును, ఇతర పెండింగ్ ప్రాజెక్టులను కూడా సకాలంలో పూర్తిచేశారు. రిజర్వాయర్లను,చెక్ డ్యాములతోసహా నీటిపారుదల సౌకర్యాలు మెరుగుపరిచారు. 24 గంటల



ఉచిత కరెంటును రైతులకు అందించారు. సకాలంలో ఎరువులను, నాణ్యమైన విత్తనాలను సమకూర్చారు. ముఖ్యంగా రైతులకు అవసరమైన పెట్టుబడిని 'రైతుబంధు పథకం' ద్వారా అందించారు.దానితో తెలంగాణ రాష్ట్రం గత 9ఏళ్ల అతి తక్కువ కాలంలోనే ఎన్నడూ లేనంతగా ధాన్యం ఉత్పత్తిని 200 శాతం పెంచగలిగింది. అలాంటప్పుడు కేంద్రం తలచుకుంటే రైతు సంక్షేమం ఎందుకు సాధ్యంకాదు? రైతులు ఒకపక్క వినియోగదారులు మరో పక్క ప్రశ్నిస్తున్నారు. అదే సమయంలో విపరీతంగా పండిన వరి పంటను కొనడం చేతకాక 2022 మార్చి 24న మీ రాష్ట్రంలోని ప్రజలకు నూకలు తినడం అలవాటు చేయండి అంతేకానీ మేము నూకలు సేకరించే ప్రసక్తే లేదు అని కేంద్ర మంత్రిపలికారు. అర్ధ సంవత్సరం దాటకుండానే మాటమార్చి నూకల అవసరం ఉందని ఆలస్యంగా గమనించి నూకల ఎగుమతిపై కూడా నిషేధం విధించాడు. ఇదీ ఆయన తెలివి. తిరిగి జులై 6,2022 దేశంలో వరి సాగు తగ్గింది.భవిష్యత్తులో బియ్యంకొరత ఏర్పడుతుంది. అందువల్ల ప్రస్తుత పరిస్థితుల్లో ఆహార కొరత రాకుండా మీ రైతులను వరి సాగు చేసేలా ప్రోత్సహించండి అని నాలుక మడతతిప్పారు. ఆయన ఎప్పుడు ఏం మాట్లాడుతాడో ఎవరికీ అర్థంకాదు. సకాలంలో సరైన నిర్ణయాలు తీసుకోలేని కేంద్ర మంత్రి ఇంతపెద్ద వ్యవసాయ ఆధారితదేశంలో ఇంత అయోమయంలో ఉంటే ఎలా? అంతేనా ఆ తర్వాత కేంద్ర ప్రభుత్వం బాస్మతియేతర బియ్యం ఎగుమతిపై 20 శాతం పన్నును విధించింది. దీనిపై విమర్శలు రావడంతో ఆ నిర్ణయాన్ని తిరిగి వెనకకు తీసుకుంది. ఇలాంటి తత్తరపాటు నిర్ణయాలను తీసుకోవడం ఆయనకు పరిపాటే. కేంద్ర ప్రభుత్వం ఇలాంటి అనాలోచిత,అసమర్థ నిర్ణయాలు తీసుకోవడం వల్ల తెలంగాణతోపాటు వరి,గోధుమలు పండించే ఇతర రాష్ట్రాలకు కూడా పెను శాపంగా మారనుంది. ఎగుమతి నిషేధించిన కొన్ని రకాలను తెలంగాణలో అధికంగా పండిస్తున్నారు. వీటిని ప్రైవేట్ వ్యాపారులు కొనుగోలు చేసి విదేశాలకు ఎగుమతులు చేస్తారు. తద్వారా రైతులకు మద్దతుకు మించిన ధర లభిస్తున్నది. కానీ ఇప్పుడు కేంద్రప్రభుత్వం ఎగుమతులు నిషేధం విధించింది. దానితో వ్యాపారులు అధిక ధరవెచ్చించి ఈ రకం ధాన్యాన్ని కొనుగోలు చేసే పరిస్థితి లేదు.ఇప్పుడు రైతులను నష్టపోయే ప్రమాదం ఏర్పడింది. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఇలాంటి తొందరపాటు నిర్ణయాలతో దేశ,విదేశాల్లో ఉంటున్నటువంటి మన భారత పౌరులను కూడా తీవ్ర బాధలకు గురి చేస్తుంది. బియ్యం ఎగుమతి నిషేధం విధించడంతో అమెరికాలోని భారతీయులకు ముఖ్యంగా బియ్యం అధికంగా వినియోగించే తెలుగువారు ఆహాకారాలు చేస్తున్నారు. ఇక ముందుబియ్యం కొరత ఉండవచ్చుఅన్న భయంతో ముందస్తు జాగ్రత్తతో షాపింగ్ మాల్స్‌పై పడి బస్తాలకు బస్తాలు బియ్యం కొనుగోలు చేస్తున్నారు. దీంతో తెలుగువారు అధికంగా ఉండే ప్రాంతాల్లో మాల్స్‌లో బియ్యం నోస్టాక్ అని బోర్డులు పెడుతున్నారు. అనేక మాల్స్‌ల్లో బియ్యం కొనేందుకు ప్రజలు కిలోమీటర్ల దూరంలో నిలబడ్డారు. ఈ దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. అమెరికాలోని ఓహియోలోని మేషన్ పట్టణంలో ఉన్న స్టోర్లలో ఒక కొనుగోలుదారునకు ఒక్కటే బియ్యం బ్యాంకు విక్రయిస్తానని అక్కడ షరతు విధించారు. బాస్మతి రైస్‌తోపాటు అన్ని రకాల బియ్యం కొన్ని గంటల్లోనే అమ్ముడుపోయాయని మాల్స్ యజమానులు చెబుతున్నారు. బియ్యంకోసం ప్రజలు ఒక్కసారిగా ఎగబడటంతో మాల్స్‌లో రెండు రోజుల్లోనే బియ్యం ధరలు 11 శాతంపైగా పెరిగాయి. భారతీయులు అత్యధికంగాఉండే టెక్సాస్‌లో 20 పౌండ్ల సాధారణ బియ్యం సంచి 34 డాలర్లకు అంటే (రూ.2,787.68) రూపాయలకు అమ్ముతున్నారు. భారతబియ్యం ఎగుమతులను నిషేధించడం ప్రపంచం మొత్తంపై ప్రభావంచూపుతుందని పరిశ్రమ వర్గాలు అంటున్నాయి. ఇప్పటికే ఉక్రెయిన్, రష్యా యుద్ధ ప్రభావం వల్ల ప్రపంచవ్యాప్తంగా ఆహార ధాన్యాల ధరలు విపరీతంగా పెరిగాయి. అత్యధికంగా బియ్యం ఉత్పత్తిదారులు అయినటువంటి చైనాలో కూడా వాతావరణం అనుకూలించకపోవడంతో దిగుబడి బాగా పడిపోయింది. ఈ నేపథ్యంలో భారత ప్రభుత్వం తెలివిగా జాతీయ, అంతర్జాతీయంగా పంటలపై దృష్టిపెట్టి మన రైతుల పంటలకు సరైన గిట్టుబాటు ధరలు లభించేలా చూడాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందనే విషయాన్ని ఎప్పటికి తెలుసుకుంటుందో. ●

# ప్రతిపక్షాల అస్త్రం అవిశ్వాస తీర్మానం!

ఐ.పి.రావు

ప్రజాస్వామ్య దేశంలో అధికార, ప్రతిపక్ష పార్టీలు ప్రజల సమస్యల్ని పరిష్కరించడానికి సభా సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలి. కానీ ఇటీవల కాలంలో వారివారి సొంత అజెండాలకు,పట్టింపులకుపోయి సభా సమయాన్ని వృధా చేయడం జరుగుతుంది. గత పార్లమెంటు సమావేశాల్లో అదాని ఆర్థిక వ్యవహారాలపై జెపిసి వేయాలని విపక్షాలు పట్టుబడుతున్నా, ఏ మాత్రం లెక్క చేయకుండా అధికారపక్షం కాలం వెలిబుచ్చారు. దాంతో విలువైన సభాసమయం వృధా అయింది. దీంతో పార్లమెంటు జరిగే ప్రతినిమిషానికి కొన్ని లక్షల రూపాయలు ప్రజాధనం వృధా అవుతుంది అనిగ్రహించాలి. పార్లమెంటు సమావేశాల్లో ప్రజలకు అవసరమైన వివిధ చట్టాలను ప్రవేశపెట్టడం, సమగ్రమైన చర్చజరిగి, అధికార/విపక్ష పార్టీలు సభ్యులు సూచించిన ఆమోదయోగ్యమైన సలహాలు పరిగణనలోకి తీసుకుని చట్టాలను తయారు చేయాలి. ప్రజల సమస్యలు పరిష్కారం కోసం పరితపించాలి.కానీ ఇటీవలకాలంలో అలా జరగడంలేదు. ప్రస్తుతం దేశం తలదించుకునేలా చేసిన మణిపూర్ అమానుష సంఘటనలపై ప్రస్తుతం పార్లమెంటు సమావేశాల్లో దేశ ప్రధాని మాట్లాడాలని విపక్షాలు పట్టుబడుతున్నా, నేటికీ ప్రధాని మాట్లాడకపోవడం శోచనీయం. ఎలాగైనా ప్రధాని చేత మాట్లాడించాలని ప్రతిపక్షాలు ప్రయత్నాలుచేసినా లాభంలేకపోయింది. దీంతో విపక్షాలకు బలం లేకపోయినా, ప్రధాని చేత నోరు విప్పించాలని, వాస్తవాలు వెలుగులోకి రప్పించాలని ఒకే ఒక్క ఉద్దేశ్యంతో దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత 28వ అవిశ్వాస తీర్మానం నోటీసు, ప్రస్తుత మోడీ ప్రభుత్వానికి 2వ అవిశ్వాస తీర్మానం పెట్టడం జరిగింది. స్పీకర్ ఆమోదం పొందడం జరిగింది. త్వరలో చర్చ,ఓటింగ్ జరగనుంది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత 1962లో చైనా చేతిలో భారత్ ఓడిన సందర్భంగా ఆచార్య కృపలాని, అప్పటి ప్రధాని నెహ్రూపై 1963లో అవిశ్వాస తీర్మానం మొదటిసారిగా ప్రవేశపెట్టినారు. లాల్‌బహదూర్ శాస్త్రిపై మూడుసార్లు, అత్యధికంగా ఇందిరాగాంధీపై 15 సార్లు అవిశ్వాస తీర్మానం పెట్టడం జరిగింది. కేవలం ఒకే ఒక ఓటు తేడాతో వాజ్‌పయి ప్రభుత్వం పడిపోయిన సందర్భం కూడా మన కళ్లముందు కనపడుతుంది. ప్రస్తుతం ఈశాన్య రాష్ట్రం అయిన మణిపూర్‌లో అనేక హింసాసంఘటనలు జరుగుతున్నా, గత మూడు నెలలుగా మంటల్లో కాలిపోతున్నా అధికారంలో ఉన్న ప్రధాని కనీసం ఒక్కసారైనా ఆ రాష్ట్రాన్ని సందర్శించకపోవడం బాధాకరం. కనీసం వాస్తవ పరిస్థితులు దేశ ప్రజలకు పార్లమెంటు వేదికగా తెలపకపోవడం శోచనీయం. ప్రతిపక్షాల ఒత్తిడి చేసినా నోరు విప్పకపోవడంతో, ఇక ఆఖరి అస్త్రంగా అవిశ్వాస తీర్మానం ద్వారా, ప్రధాని చేత మాట్లాడించాలని నిర్ణయించారు. గెలుపు ఓటములు ఎలాగున్నా, దేశంలో జరిగే వివిధ సమకాలీన సమస్యల్ని ఉద్దేశించి పాలకులు ప్రజలకు వివరించాలి. అనుమానాలను, భయభ్రాంతులను పటాపంచలు చేయాలి. అన్యాయం జరిగిన వారికి ధైర్యం, భరోసా ఇవ్వాలి. వ్యక్తిగత బెట్టుకుపోరాదు. 332 మంది పార్లమెంటు సభ్యుల బలం మనకుంది అనే ధోరణితో, ప్రజలకు వాస్తవాలు తెలపకుండా ఉండటం సమంజసంకాదు. అధికార, ప్రతిపక్ష పార్టీలు తమ సొంత మైలేజ్ కోసం పనిచేయడం మాని, దేశ ప్రజలు సమస్యలు పరిష్కారంకోసం పనిచేయాలి. ఎంతో ప్రజాధనాన్ని వెచ్చించి నడుపుతున్న పార్లమెంటు,వివిధ రాష్ట్రాల శాసనసభల, శాసనమండలి సమావేశాలు ప్రజాసమస్యలు పరిష్కారం కోసం, ప్రజాశ్రేయస్సుకోసం, అభివృద్ధి కోసం వేదికలుగా వాడుకుంటూ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా ఉన్న భారత్ ప్రజాస్వామ్య వ్యవస్థను సమోన్నంతంగా ఉంచడానికి ప్రజాప్రతినిధులు కృషిచేయాలి. మూడోసారి మరలా అవకాశం ఇవ్వండి, నన్ను ప్రధానిని చేయండి దేశాన్ని మూడో పెద్ద ఆర్థిక వ్యవస్థగా తీర్చి దిద్దుతాను అని చెబుతున్న పాలకులు ప్రస్తుతం దేశంలో ఉన్న నిరుద్యోగం, అధిక ధరలు, పేదరికం, మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు, కుల, మత, జాతి, వర్గ, లింగ, ప్రాంతీయ భాష వివక్షతలు ఆధారంగా చేసుకుని జరుగుతున్న అమానుషాలను పారద్రోలే విధంగా పారదర్శకంగా పాలన అందించాలి. అప్పుడే ఏ పాలకులైనా ప్రజల ఆదరణ పొందుతారు. ●

# ఓట్ల సంపాదనకే సోషల్ మీడియా 'వల'



అన్నవరపు బ్రహ్మయ్య

స్వేచ్ఛ పేరుతో సోషల్ మీడియాలో పెడుతున్న పోస్టులపై ఎవరి అదుపు లేకుండా ఉంది. రాజకీయ పార్టీల నేతలు ఓట్లు సంపాదించడమే పరమావధిగా సోషల్ మీడియాను వినియోగిస్తున్నారు.ఏది నిజం, ఏది అబద్ధం, ఏది అసలు, ఏది నకిలి ఓ మహాత్మ అని మహాకవి అన్నట్లుగా రాజకీయపార్టీలు, రాజకీయ వేత్తలకు సంబంధించి సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతున్న అంశాలలో ఏదినిజమో, ఏది అబద్ధమో, ఏది గ్రాఫిక్, ఏది వాస్తవమో గుర్తించడం కష్టంగాఉంది.గ్రాఫిక్ ద్వారా తలలు మార్చేస్తున్నారు.వాయిస్‌ను మిమిక్రీ చేస్తున్నారు. లోకేషన్లు మార్పు చేస్తున్నారు. తమకు ఇష్టంలేని నాయకులను ప్రధానంగా మహిళలను ఎంత దారుణంగా చూపించాలో అంత దారుణంగా చూపిస్తున్నారు. స్వార్థపరులైన నాయకులు తమ అవసరాల కోసం సోషల్ మీడియాను దుర్వినియోగం చేస్తున్నారు. సోషల్ మీడియా పుణ్యమా అని ఆనాటి ఉద్దండ రాజకీయ వేత్తలు, మహారచయితలు, అగ్రశ్రేణి పాత్రికేయులు, సంస్కరణవేత్తలకు, విద్యావంతులకు నిలయమైన ఆంధ్రప్రదేశ్‌ను చివరకు కులాల కంపు కొట్టేరాష్ట్రంగా దిగజార్చారు. ఒక్కమాటల్లో చెప్పాలంటే సోషల్ మీడియా వెర్రి తలలు వేస్తోంది. సోషల్ మీడియాను చూసి సాధారణ టెలివిజన్ ఛానళ్లు కూడా ప్రభావితమవుతున్నాయి. ప్రింట్ మీడియాలో వార్తలు ప్రచురించే విషయంలో మంచి,చెడు విజ్ఞతతో వ్యవహరించే సంప్రదాయం ఉంది. ఏదైన ప్రాంతంలో ఘర్షణ, ఉద్రిక్తత పరిస్థితులు ఉంటే మతం, కులం, వ్యక్తుల పేర్లు ప్రస్తావించకుండా వార్తలు ఇచ్చేవారు. ఎలక్ట్రానిక్ మీడియా వచ్చిన కొత్తలో కూడా ఇంచు మించు ఈ విలువలనే పాటించేవారు. ప్రింట్ మీడియాకు సంబంధించి వార్తా పత్రికలు ప్రారంభించాలన్నా, టెలివిజన్ ఛానళ్లు ఏర్పాటు చేయాలన్నా వందల కోట్ల రూపాయలు, ప్రభుత్వపరంగా లైసెన్స్ కావాలి. సోషల్ మీడియాకు ఎటువంటి పెట్టుబడి అవసరం లేదు. ఎవరి అనుమతి అవసరం లేదు. చేతిలో ఉన్న అండ్రాయిడ్ ఫోన్‌తో ఇష్టం వచ్చినట్లు పెట్టుకోవచ్చు. మీడియా ధనవంతులు, పలుకుబడి కలిగిన వారికే పరిమితమైన నేపథ్యంలో సోషల్ మీడియా అందుబాటులోకి రావడం వల్ల సామాన్య వ్యక్తులు కూడా తమ అభిప్రాయాన్ని స్వేచ్ఛగా వ్యక్తం చేసుకోవడానికి వీలు కలిగింది. ప్రస్తుతం సోషల్ మీడియా సామాన్యులకు ఉపయోగపడటం కంటే రాజకీయపార్టీలకు, వివిధ వ్యాపార సంస్థలకు ఎక్కువగా ఉపయోగపడుతోంది. రాజకీయ వర్గాలు టెలివిజన్ ఛానళ్ల ఏర్పాటు కోసం కోట్ల రూపాయలుఖర్చు చేయకుండానే సోషల్ మీడియా సెంటర్లను ఏర్పాటు చేసుకొని సమాజాన్ని కలుషితం చేస్తున్నారు. వివిధ రాజకీయ పార్టీలు సొంతంగా సోషల్‌మీడియా సెంటర్లను నిర్వహిస్తున్నాయి. ఒక్కొక్క సెంటర్లలో ఆయా పార్టీల నేతలు వేల సంఖ్యల కార్యకర్తలను నియమించుకొని బోగస్, బినామీ యుట్యూబ్ ఛానళ్ల ద్వారా ఏది నిజమో ఏది అబద్ధమో తెలియని రీతిలో వందల సంఖ్యలో పోస్టులు పెడుతున్నాయి. తమకుఇష్టం లేని ఒక వ్యక్తి గురించి తొలుత ఫలానా నాయకుడు లేదా వ్యక్తి మంచివాడని పోస్టు పెడతారు. ఆ తర్వాత ఆ పోస్టును ఆసరా చేసుకొని ఆ వ్యక్తిని ఎన్ని రకాలుగా అభాసుపాలు చేయాలో అన్నిరకాలుగా అభాసుపాలు చేస్తారు. పోస్టులను ఫార్వడ్ చేసినందుకే అరెస్టు చేసే పోలీసులు విచ్చలవిడిగా పోస్టులు పెట్టేవారిపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం బాధాకరం. స్వదేశంలో ఉన్న ప్రబుద్ధులే కాకుండా విదేశాలలో ఉన్నవ్యక్తులు కూడా ఇంగితం లేకుండా సోషల్ మీడియాను ఉపయోగిస్తున్నారు. ఈ వ్యక్తులు విదేశాలలో ఉండటమే కాకుండా మారు పేర్లు ఉపయోగించడం వల్ల వారిపై చర్యలు తీసుకోవడం కూడా అంతతేలికైన అంశం కాదు. అధికారమే పరమావధిగా రాజకీయ పార్టీలు, నాయకులు నిస్సిగ్గుగా వ్యవహరిస్తున్నారు. ఓట్ల కోసం, అధికారం కోసం,నీతి నియమాలకు తిలోదకాలు ఇచ్చారు. తమను తాము బజారున వేసుకోవడమే కాకుండా చివరకు భార్యలను, కుటుంబ సభ్యులను వీధిన పడేస్తున్నారు. సినిమాలకు సెన్సార్ బోర్డు ద్వారా యు-ఎ-యుఎ సర్టిఫికెట్లు ఇస్తున్నారు. ఆ సర్టిఫికెట్లను బట్టి పిల్లల హింస, సెక్స్‌తో కూడిన సినిమాలు చూడకుండా జాగ్రత్తలు తీసుకునేవారు. కానీ నేడు కొంత మంది రాజకీయ నాయకులు సోషల్ మీడియా ద్వారానే కాకుండా టెలివిజన్ల ఛానళ్లలో కూడా పచ్చిబూతులు మాట్లాడుతున్నారు. కొంతమంది రాజకీయ నాయకులు మాటలకు బూతు సినిమాలకు, ఎక్స్..డబుల్స్, ఎక్స్,త్రిబుల్స్, ఎక్స్ సర్టిఫికెట్లు ఇవ్వాల్సి ఉంటుంది. రాజకీయ నాయకులు వాడుతున్న బూతుపదాలు విన్న చిన్న పిల్లలు అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పడం ఇబ్బందిగా మారింది. ఉచ్చం నీచం లేని కొంత మంది నేతల తిట్లు వింటుంటే వీరేనా మన ప్రజాప్రతినిధులు అని సిగ్గుతో తలవంచుకోవాల్సి వస్తోంది. సోషల్ మీడియా భాగోతం చాలదన్నట్టుగా టెలివిజన్ ఛానళ్లలో నాయకులు చెప్పులుచూపించుకొంటున్నారు. రికార్డింగ్ డాన్స్‌లు వేస్తున్నారు. తప్పుడు సమాచారం ఇస్తున్నారు. ప్రభుత్వపరంగా రాతపూర్వ కంగా ఇచ్చే ఉత్తర్వుల విషయంలో కూడా ఇదే ధోరణి కనిపిస్తోం ది. ఇటీవల వరకు నైతిక విలువలు కలిగిన వారిని మాత్రమే రాజ్యాంగ పదవులలో నియమించే సంప్రదాయం ఉంది. కానీ ప్రస్తుతం పార్టీ కార్యకర్తగా ఉంటూ పార్టీ అధినేత భజను చేస్తూ, ప్రభుత్వం గురించి ఉన్నవి లేనట్టుగా, లేనివి ఉన్నట్టు చెప్పగలిగితే చాలు రాజ్యాంగ పదవుల్లో నియమిస్తున్నారు. అంతేకాకుండా నియామకాల్లో కులం,మతం షరామామూలే. అత్యంత బాధకరమైన విషయం ఏమిటంటే చనిపోయిన వ్యక్తులకు సంబంధించిన అంశాలను కూడా వక్రీకరణ చేస్తున్నారు. సోషల్ మీడియా పుణ్య మా అని జీవించి ఉండగా ఎంతో మంచిపేరు తెచ్చుకొన్న నేతలు సైతం మరణించిన అనంతరం చెడ్డవారిగా మారిపోతున్నారు.రెండో వివాహం, అక్రమసంబంధాలు వంటి అంశాలను మర్యాద లేకుండా పోస్టుచేస్తున్నారు. జీవించి ఉన్న నాయకులపై ఒకవేళ ఆరోపణలు వచ్చినా కనీసం సంబంధిత వ్యక్తి వివరణ ఇచ్చుకొనే అవకాశం ఉంటుంది. చనిపోయిన వ్యక్తి సంబంధించి అవాస్తవాలు ప్రచారం చేసినప్పుడు కనీసం వివరణ ఇచ్చుకొనే అవకాశం కూడా ఉండదు. ఒక సినిమా కవి 'పోయినోళ్లందరూ మంచోళ్లు ఉన్నోళ్లు పోయిన తీపిగుర్తులు' అన్నారు. కానీ సోషల్ మీడియా పుణ్యమా అని జీవించి ఉన్నోళ్లు తీపి గుర్తులు కాదు చేదు గుర్తులుగా అనిపిస్తున్నారు. ●

(రచయిత: సీనియర్ పాత్రికేయులు)

# అమరవీరుల కోసం 'మేరీ మాటి మేరా దేశ్'

## మన్‌కీ బాత్‌లో ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, జులై 30:** ప్రతి నెలా చివరి ఆదివారం ప్రధాని మోడీ మన్ కీ బాత్ కార్యక్రమం ద్వారా ఆల్ ఇండియా రేడియోలో మాట్లాడుతారు. ఈ వారం 103 ఎపిసోడ్‌లో మోడీ కీలక ప్రకటన చేశారు. మేరీ మాటి మేరా దేశ్ పేరుతో కొత్త ప్రచారానికి శ్రీకారం చుడుతున్నట్లు ప్రకటించారు. దేశ రక్షణ కోసం ప్రాణత్యాగం చేసిన వారిని గౌరవించుకునేందుకు ఈ ప్రచారాన్ని ప్రారంబి. స్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా దేశవ్యాప్తంగా అమరవీరుల గౌరవార్ధం పలుకార్యక్రమాలు నిర్వ హించనున్నట్లు చెప్పారు. అమరవీరులకు గౌరవ సూచ కంగా దేశంలోని వివిధ గ్రామాల్లో ప్రత్యేక శాసనాలను ఏర్పాటు చేస్తాం. దాంతోపాటు అమృత్ కలశ యాత్ర పేరుతో దేశంలోని వేర్వేరు ప్రాంతాల నుంచి 7,500 కలశాల్లో మట్టి, మొక్కలను సేకరించి ఢిల్లీలోని జాతీయ యుద్ధ స్మారక స్తూపం పక్కనే అమృత్‌వాటిక పేరుతో ప్రత్యేక స్తూపాన్ని నిర్మించనున్నాం. ఏక్‌భారత్ శ్రేష్ట్ భారత్‌కు ప్రతీకగా ఈ అమృత్ వాటిక నిలుస్తుంది అని ప్రధాని తెలిపారు. అకాల వర్షాలు కారణంగా దేశంలోని వేర్వేరు రాష్ట్రాల్లో సంభవించిన వరదల్లో చిక్కుకున్న వారిని ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందాలు కాపాడిన తీరును ప్రధాని అభినందించారు. ఈ కార్యక్రమంలో అమెరికాకు ప్రధాని మోడీ కృతజ్ఞతలు తెలిపారు. తన పర్యటన సం దర్భంగా భారత్‌లోని వివిధ ప్రాంతాలకు చెందిన సుమారు 100కు పైగా కళాఖండాలను అమెరికా తిరిగి వెనక్కు ఇచ్చిందని చెప్పారు. 2016, 2021లో తన అమెరికా పర్యటన సందర్భంగా కూడా అమెరికా కొన్ని కళాఖండాలను భారత్‌కు తిరిగి ఇచ్చినట్లు తెలిపారు. సుమారు రూ.12 వేల కోట్ల విలువైన 10 లక్షల కేజీల మత్తు పదార్థాలను భారత్ నాశనం చేసి రికార్డు సృష్టిం చిందని ప్రధాని మోడీ వెల్లడించారు. డ్రగ్స్‌కు వ్యతిరే కంగా దేశ యువత సమష్టిగా చేస్తున్న పోరాటం అభినం దనీయమన్నారు. ఉత్తరప్రదేశ్‌లో ఒక్కరోజులో 30 కోట్ల మొక్కలు నాటి రికార్డునెలకొల్పారని, ప్రజాభాగస్వామ్య మంతోనే ఇది సాధ్యమైందని అన్నారు. భారత్‌లోని యాత్రా స్థలాలకు ప్రపంచం నలుమూలల నుంచి భక్తులు వస్తున్నారని, కాలిఫోర్నియా నుంచి అమర్‌నాథ్ యాత్రకు ఇద్దరు యాత్రికులు వచ్చారని ప్రధాని చెప్పారు. గతేడాది అక్టోబర్ ఉత్తరాఖండ్ మహిళల నుంచి తాను ప్రత్యేకంగా అందుకున్న భోజ్‌పత్ర గురించి ప్రధాని మోడీ ఈ కార్యక్రమంలో మాట్లాడారు. విభిన్నమైన కళాకృతిని భోజ్‌పత్రంపై వారు తనకు బహూకరించినట్లు తెలిపారు. పురాతనకాలం నుంచి గ్రంథాలు, పుస్తకాలను భోజ్‌పత్రాలలోనే భద్రపరుస్తున్నట్లు మోడీ చెప్పారు. ఉత్తరాఖండ్‌కు వెళ్లే పర్యాటకులు స్థానిక ఉత్ప త్తులను ఎక్కువగా కొనేందుకు ప్రయత్నించాలని సూచిం చారు. ఐరోపా, ఆసియాతోపాటు హిమాలయాల్లో పెరిగే బెతులా యుటిలిస్ లేదా హిమాలయన్ బిర్చ్ అనే మొక్క బెరుడునే భోజ్‌పత్ర అని పిలుస్తారు. కాగితం కని పెట్టక ముందు ఈ చెట్టు బెరడుపైనే గ్రంథాలు రాసేవారు.



## కాశ్మీర్‌లోయలోకి తేజస్ యుద్ధ విమానాలు

### పైలట్లకు మెరుగైన అభ్యాసాలు

**జమ్ము, జులై30:** పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో భారత్ అభివృద్ధి చేసిన తేలికపాటి యుద్ధ విమానం తేజస్. ఈ విమానాలను తాజాగా భారత వైమానిక దళం జమ్మూకాశ్మీర్‌కు తరలించింది. పాకిస్థాన్‌లో సరిహద్దు పంచుకుంటున్న కశ్మీర్‌లోయలో వీటి అభ్యాసాలను మెరుగుపరచడానికి ఈ నిర్ణయం తీసుకుంది. లోయలో ప్రయాణించడంలో అనుభవం సంపాదించేందుకు, ఇతర ఆపరేషన్ల కోసం తేలికపాటి యుద్ధ విమానం సమూహాన్ని ఫార్వర్డ్ బేస్‌లకు తరలించాం. ఫైటర్ పైలట్లు అక్కడ విస్తృతంగా ఈ విమానాలను నడపనున్నారని రక్షణశాఖ అధికారులు వెల్లడించారు. ఈ కేంద్రపాలితప్రాంతంలో భారత వైమానిక దళం స్థావరాలున్నాయి. చైనా, పాక్‌లను ఎదుర్కోవడానికి ఈ స్థావరాలు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయి. జమ్మూకాశ్మీర్‌లోనే కాకుండా లద్ధాఖ్‌కు సైతంభారత వైమానిక దళం ఎంతోప్రాధాన్యతనిస్తోంది. దశలవారీగా ఈ విమానాలకు సరికొత్త సామర్థ్యాలను జోడిస్తోంది. మొదటి కార్యాచరణ క్లియరెన్స్‌లో భాగంగా ఐఎఎఫ్ ఇప్పటికే రెండు తేజస్ స్క్వాడ్రన్‌లను ప్రవేశపెట్టింది. తుది కార్యాచరణ క్లియరెన్స్ వెర్షన్ల 83మార్క్ 1ఎ కోసం ఒప్పందంపై సంతకాలు పూర్తయ్యాయి. మరి కొన్నేళ్లలో అవి అందుబాటులోకి రానున్నాయి. భారత రక్షణ పరిశోధన, అభివృద్ధిసంస్థ అభివృద్ధి చేస్తున్న ఎల్‌సిఎ మార్క్2, ఎఎంసిఎలపై సైతం వైమానిక దళం దృష్టిసారించింది. ప్రస్తుతం భారత్ అభివృద్ధి చేసిన తేజస్ యుద్ధ విమానాలు సమర్ధవంతంగా పనిచేస్తున్నాయి. ఇవి పాక్, చైనా కలిసి అభివృద్ధి చేసిన జెఎఫ్ 17 యుద్ధవిమానాల కంటే మెరుగ్గా ఉన్నట్లు వెల్లడయింది.



రాకెట్ ప్రయాణాన్ని ఆసక్తిగా తిలకిస్తున్న సింగపూర్ శాస్త్రవేత్త

## మన రాకెట్ల ద్వారా మరిన్ని సింగపూర్ ఉపగ్రహాలు

### ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్



షార్‌లో మాట్లాడుతున్న ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్

**శ్రీహరికోట (తడ), జూలై 30 ప్రభాతవార్త:** సింగపూర్ దేశానికి చెందిన మరిన్ని ఉపగ్రహాలను అంతరిక్షంలో ప్రవేశపెట్టడానికి సిద్ధంగా ఉన్నామని భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఛైర్మన్ ఎస్.సోమనాథ్ పేర్కొన్నారు. ఆదివారం శ్రీహరి కోటలోని మిషన్ కంట్రోల్ సెంటర్ నుంచి ఆయన మాట్లాడారు. పార్లమెంటు సమావేశాలు జరుగుతున్న కారణంగా రాకెట్ ప్రయోగ విజయం అనంతరం జరిగే ప్రెస్‌మీట్ రద్దయింది. ఈ కారణంగా ఛైర్మన్ ఎంసిసి నుంచి మాత్రమే మాట్లాడారు. న్యూ స్పేస్ ఇండియా లిమిటెడ్, సింగపూర్ అంతరిక్ష పరిశోధన సంస్థలకు పిఎస్ఎల్‌వి సి-56 ప్రయోగ విజయాన్ని అంకితం చేస్తున్నట్లుగా సోమనాథ్ పేర్కొన్నారు. ఇప్పటికే పలుసార్లు సింగపూర్ ఉపగ్రహాలను మన శ్రీహరికోట రాకెట్ల ద్వారా ప్రయోగించామని, వారికి ఎప్పుడూ అందుబాటులో ఉంటామని చెప్పారు. ఈ ఏడాది మరో నాలుగు ప్రయోగాలను అతిత్వరలో చేపట్టనున్నట్లు సోమనాథ్ పేర్కొన్నారు. ఎస్ఎస్ఎల్‌వి డీ-3 రాకెట్‌తో పాటు మరో పిఎస్ఎల్‌వి రాకెట్‌ను త్వరలోనే ప్రయోగిస్తామన్నారు. పిఎస్ఎల్‌వి సి-57 ద్వారా ఆదిత్య ఎల్1 ప్రయోగం ఉంటుందని చెప్పారు. జిఎస్ఎల్‌వి రాకెట్ ద్వారా ఇన్‌శాట్ ఉపగ్రహాన్ని ప్రయోగిస్తామన్నారు. గగన్‌యాన్ టెస్ట్ వెహికల్ మిషన్‌ను కూడా త్వరలోనే శ్రీహరికోట నుంచి ప్రయోగిస్తున్నట్లు చెప్పారు. ఆదివారం రాకెట్ ప్రయోగంలో డీఆర్బిటింగ్ ఎక్స్ పెరిమెంట్ చేపట్టి అంతరిక్షంలోని వ్యర్థాలను తగ్గించడానికి భారత్ తమవంతుగా కృషి చేసిందని ఛైర్మన్ పేర్కొన్నారు. ఎన్ఎస్ఐఎల్ సిఎండి రాధాకృష్ణన్ మాట్లాడుతూ 2015లోనే టిలోఎస్-1 ద్వారా సింగపూర్ దేశానికి చెందిన ఉపగ్రహాలను తాము ప్రయోగించామని గుర్తు చేశారు. ఇప్పటికి మూడుసార్లు తమను నమ్మి సింగపూర్ దేశస్తులు ముందుకు వచ్చారని, ఇది నాలుగోసారిగా ఆయన చెప్పారు. మా మీద నమ్మకాన్ని ఉంచిన సింగపూర్ దేశస్తులకు ఇంకా ఇంకా అవకాశం ఇచ్చి వారి ఉపగ్రహాలను ప్రయోగిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

మిషన్ డైరెక్టర్ ఎస్ఆర్ బిజు మాట్లాడుతూ పిఎస్ఎల్‌వి సిరీస్‌లో 58వ ప్రయోగం అయితే, 56 విజయాలు సాధించి నట్లు చెప్పారు. కేవలం 16 రోజుల్లోనే ఇస్రో రెండు పెద్ద ప్రాజెక్టులను విజయవంతం చేసినం దుకు సహచర శాస్త్రవేత్తలు, ఇస్రో కేంద్రాల అధికారులు, ప్రైవేటు కంపెనీలు వంటి వారికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా తమ మీద నమ్మకం ఉంచుతున్న విదేశీ కస్టమర్లకు కూడా ఆయన అభినందనలు చెప్పారు.



## అక్రమ వలసదారులను గుర్తించేందుకు మణిపూర్ ప్రభుత్వం కీలక నిర్ణయం

**ఇంఫాల్, జులై 30:** జాతుల మధ్య ఘర్షణలతో అట్టుడుకుతున్న ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లో శాంతి నెలకొల్పేందుకు అధికారులు దిద్దుబాటు చర్యలు ప్రారంభించారు. ఇందులో భాగంగా మయన్మార్ నుంచి అక్రమంగా రాష్ట్రంలోకి ప్రవేశించిన వారిని గుర్తించే ప్రక్రియను చేపట్టారు. ఇందుకోసం మణిపుర్ ప్రజల నుంచి బయోమెట్రిక్ డేటాను సేకరిస్తున్నట్లు ప్రభుత్వ యంత్రాంగం తెలిపింది. మయన్మార్ నుంచి అక్రమంగా రాష్ట్రంలోకి ప్రవేశించి ఇక్కడే ఉంటున్న వారిని గుర్తించేందుకు బయోమెట్రిక్ డేటా సేకరణ ప్రారంభించాం. ఈ ప్రక్రియ సెప్టెంబరు చివరినాటికి పూర్తి చేస్తాం. రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి డేటా సేకరించేందుకు జాతీయ నేరాల నమోదు సంస్థ నుంచి మణిపుర్‌కు ప్రత్యేక బృందాలు వచ్చాయి అని మణిపుర్ హోంశాఖ జాయింట్ సెక్రటరీ పీటర్ సలామ్ తెలిపారు. మణిపుర్‌లో హింసకు మయన్మార్ నుంచి వచ్చిన శరణార్థులతోపాటు, నార్కో టెర్రరిజమ్ కూడా కారణమని ఇంటెలిజెన్స్ వర్గాలు భావిస్తున్నాయి. ఈ క్రమంలోనే మయన్మార్ నుంచి మణిపుర్‌కు అక్రమంగా ఆయుధాలు సరఫరా చేస్తున్న వ్యక్తులను రెండు నెలల క్రితం ఇంటెలిజెన్స్ అధికారులు అరెస్టు చేశారు. గత వారం రెండు రోజుల వ్యవధిలో సుమారు 700 మంది సరైన ప్రయాణ పత్రాలు లేకుండా మయన్మార్ నుంచి మణిపుర్‌లోకి ప్రవేశించినట్లు అధికారులు గుర్తించారు. ఈ నేపథ్యంలో ముందుగా అక్రమ వలసదారులను గుర్తించి వారిని తిరిగి మయన్మార్‌కు పంపేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. మరోవైపు కల్లోలిత మణిపుర్‌లో ఇండియా కూటమి నేతలు పర్యటించారు. బాధిత కుటుంబాలను పరామర్శించారు. దేశంలోని అన్ని పార్టీలు కలిసి మణిపుర్ సమస్యకు శాంతియుత పరిష్కారం కనుగొనాలని కూటమి నేతలు అభిప్రాయపడుతున్నారు. మణిపుర్‌లో పర్యటిస్తున్న ఇండియా కూటమి నేతలు ఆదివారం గవర్నర్ అనుసూయ ఉకెయ్‌ను కలిశారు. ఇంఫాల్‌లోని రాజ్‌భవన్‌లో గవర్నర్‌తో భేటీ అయిన 21 మంది ఎంపిలు మెమోరాండం సమర్పించారు. మణిపుర్‌లో శాంతి పునరుద్ధరించాలని గవర్నర్‌కు విజ్ఞప్తి చేశారు.

## దేశంలో కరోనా తాజా కేసులు-50

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూలై30:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 50 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,95,536కు చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబసంక్షేమశాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,62,165మంది కోలుకోగా 1456 మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారిసంఖ్య 5,31,915కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,70,135కి చేరగా, 80,21,509మంది వరకు కోలుకున్నారు. 1,48,556 మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనాపాజిటీవ్ కేసుల సంఖ్య 69,07,105కి చేరింది. అందులో 68,34,145మంది కోలుకున్నారు. 71,945మంది మరణించారు.

# శాంతిభద్రతల రక్షణలో మణిపూర్ ప్రభుత్వ యంత్రాంగం దారుణ వైఫల్యం

## రాష్ట్ర గవర్నర్‌కు ఇండియా కూటమి ఎంపిల ఉమ్మడి లేఖ



**న్యూఢిల్లీ, జులై 30:** మణిపూర్‌లో గత మే నెల 3వ తేదీ నుంచి మొదలైన హింసాత్మక సంఘటనలు, రెండు జాతుల మధ్య కొనసాగుతున్న సంక్షోభాన్ని, సాయుధ సంఘర్షణలను దాదాపు మూడు నెలల నుంచి నియంత్రించడంలో రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం పూర్తిగా విఫలమైందనేది స్పష్టమవుతున్నది. ఈ మేరకు ఇండియా కూటమికి చెందిన 21 మంది ఎంపిల సంతకాలతో కూడిన ఓ ఉమ్మడి లేఖలో రాష్ట్ర గవర్నర్ అనుసూయ ఉకీకు తెలిపారు. ఇండియా కూటమి ఎంపిల ప్రతినిధి బృందం మణిపూర్‌లోని చురాచాంద్‌పూర్, మోయిరాంగ్, ఇంఫాల్‌లో రెండు రోజులపాటు పర్యటించారు. ఈ సందర్భంగా వారు ఆయా ప్రాంతాల్లోని పునరావాస శిబిరాలను సందర్శించి బాధితులో మాట్లాడారు. తమ పర్యటనపై ప్రతినిధి బృందం మాట్లాడుతూ శిబిరాల్లోని బాధితుల హృదయ విదారక సంఘటనలు విని దిగ్భ్రమ చెందామన్నారు. కనివిని ఎరుగనిరీతిలో చోటుచేసుకున్న హింసాత్మక ఘటనలు, అనిశ్చిత పరిస్థితులు, ఒక్కొక్కరి విషాదగాథలు తమను కదిలించి వేశాయని గవర్నర్‌కు రాసిన ఉమ్మడి లేఖలో ఎంపిల బృందం పేర్కొన్నది. రాష్ట్రంలోని రెండు గిరిజన తెగలు మధ్య మొదలైన ఘర్షణల కారణంగా పరస్పరం కోపావేశాలు, తాము పరాయివారమనే భావాలు పొడసూపాయని ఈ విపత్కర పరిస్థితిని ఇక ఎంతమాత్రం ఆలస్యం చేయకుండా చక్కదిద్దాల్సిన అవసరమెంతైనా ఉందని ఎంపిల ప్రతినిధి బృందం తెలిపింది.

మణిపూర్‌లో రాష్ట్రంలోని రెండు జాతుల మధ్య నెలకొన్న ఘర్షణల కారణంగా ఎన్నో ఆస్తులకు, ఎంతోమంది ప్రాణాలకు రక్షణ లేకుండా పోయిందని, ప్రజల ప్రాణాలు, వారి ఆస్తులను కాపాడడంలో పూర్తిగా విఫలమయ్యారని దీనికి ఇటు రాష్ట్ర ప్రభుత్వం, అటు కేంద్రప్రభుత్వానిదే బాధ్యత అని ఇండియా కూటమి ప్రతినిధి బృందం పేర్కొన్నది. గత మూడు నెలల కాలంలో దాదాపు 60 వేల మంది చెల్లాచెదురైపోయారని ఆ బృందం తెలిపింది. గత కొద్ది రోజులుగా ఎడతెగని కాల్పులు జరుగుతున్నట్లు, గృహదహనాలు జరిగినట్లు ఆయా ప్రాంతాల నుంచి సమాచారం అందుతున్నదని గవర్నర్‌కు రాసిన లేఖలో ఆ బృందం పేర్కొన్నది. గత మూడు నెలల కాలంలో మణిపూర్‌లో శాంతిభద్రతలు పూర్తిగా మృగ్యమయ్యాయని, పరిస్థితులను చేజారిపోకుండా నియంత్రించడంతో రాష్ట్రప్రభుత్వ యంత్రాంగం పూర్తిగా విఫలమైందనడంతో ఎటువంటి సందేహం లేదన్నారు.

ఇదిలా ఉండగా రాష్ట్రంలోని ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన పునరావాస శిబిరాల్లో దయనీయ పరిస్థితులు నెలకొన్నాయని, అక్కడి పిల్లల పరిస్థితి మరింత శోచనీయమని గవర్నర్‌కు రాసిన లేఖలో నొక్కిచెప్పారు. విద్యాసంస్థలు, పాఠశాలలు అన్ని మూసేయడతో అక్కడి విద్యార్థులు తమ భవిష్యత్తుపై ఆందోళన చెందుతున్నారన్నారు. అయితే ఈ అంశాన్ని యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలని ఎంపిల ప్రతినిధిబృందం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేసింది. గత మూడు నెలలుగా ఇంటర్‌నెట్‌ను రాష్ట్రంలో నిషేధించడంతో నిరాధారమైన పుకార్లకు లెక్కలేకుండా పోయిందన్నారు. సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్న మణిపూర్‌లో తక్షణ ప్రాతిపదికన పునరుద్ధరణ, పునరావాస కార్య క్రమాలను మొదలు పెట్టాలని, ప్రజల మధ్య శాంతి, సామరస్యాలను పాదుకొల్పాలని ఎంపిల బృందం గవర్నర్‌కు రాసిన ఉమ్మడి లేఖలో పేర్కొన్నారు. ఈ ప్రతినిధి బృందం ఆదివారం ఢిల్లీకి చేరుకున్నది.

## ఐఐటి బాంబేలో వెజ్, నాన్‌వెజ్ వివాదం

### సామాజిక మాధ్యమాల్లో విద్యార్థుల పోస్టులు!

**ముంబయి, జులై 30:** ఐఐటి బాంబేలో వెజ్, నాన్‌వెజ్ వివాదం రాజుకుంది. హాస్టల్ క్యాంటీన్‌లో మాంసాహారం తిన్నందుకు ఓ విద్యార్థిని మరో విద్యార్థి అవమానించాడు. గత వారం హాస్టల్ 12లో ఘటన చోటు చేసుకోగా తాజాగా ఈ వివాదం వెలుగులోకి వచ్చింది. మాంసాహారం తినే విద్యార్థులపై క్యాంటిన్‌లో వివక్ష చూపు తున్నారని పలువురు విద్యార్థులు ఆం దోళన వ్యక్తం చేశారు. వెజిటేరి యన్లు మాత్రమే ఇక్కడ కూర్చోవడానికి అనుమతిస్తామని రాసిన పోస్టర్లను సైతం ట్విటర్లో పంచుకున్నారు. క్యాంటిన్ గోడలపై ఈ పోస్టర్లు అతికించారని, మాంసాహారులెవరైనా అక్కడ కూర్చుంటే వారిని బలవంతంగా ఖాళీ చేయిస్తున్నారని ఆరోపించారు. వెజ్, నాన్‌వెజ్‌పై నిబంధనలు ఏమైనా ఉన్నాయా? అనే విషయంపై మూడు నెలల క్రితమే సమాచార హక్కు చట్టం ద్వారా విద్యార్థులకు అడిగిన ప్రశ్నకు విద్యార్థులు తినే ఆహారం ఆధారంగా ఎలాంటి విభజన లేదనే సమాధానం వచ్చింది. అయినప్పటికీ విద్యార్థుల ఆహార ఎంపికల ఆధారంగా వారు కూర్చోవాల్సిన చోటును నిర్దేశిస్తున్నారని ఓ విద్యార్థి తెలిపాడు. ఇది తమకు అవమానకరంగా ఉందని కొందరు విద్యార్థులు ట్విటర్‌లో పోస్టులు పెట్టారు. అంబేద్కర్ పెరియార్ పూలే స్టడీ సర్కిల్ పేరిట ఉన్న ట్విటర్ అకౌంట్లో ఆర్టీఐ ద్వారా వచ్చిన సమాధానం ప్రకారం ఇన్‌స్టిట్యూట్‌లో ఆహార విభజన విధానం లేదు. అయినా కొంత మంది వ్యక్తులు అధికారం చెలాయిస్తూ వెజిటేరియన్స్ మాత్రమే అనే పోస్టర్లు ఏర్పాటు చేశారు. ఇతరులెవరైనా అక్కడ కూర్చొంటే బలవంతంగా ఖాళీ చేయిస్తున్నారని పోస్టు చేశారు. ఆధిపత్యం చాటుకోవడానికి, అట్టడుగు వర్గాల విద్యార్థులను అవమానించడానికే ఈ పోస్టర్లు వేశారని కొందరు సామాజిక మాధ్యమాల్లో ఆరోపించారు. తాజా వివాదంపై ఐఐటి పొవాయ్ డైరెక్టర్, అధికారుల నుంచి ఎలాంటి స్పందన రాలేదు. 2018లోనూ మాంసాహారం తీసుకునే విద్యార్థులు విడిగా ప్లేట్‌లు వాడాలని ఓ సర్కులర్ జారీ అయింది. అప్పట్లో దానిపై వివాదం చెలరేగింది. మాంసం తినని విద్యార్థుల నుంచి వచ్చిన డిమాండ్ ఆధారంగానే ఆ నిర్ణయం తీసుకున్నామని మెస్ కౌన్సిల్ మెయిల్‌లో సమాధానం ఇచ్చింది.




## ఉత్తరప్రదేశ్‌లో దివ్యాంగునిపై గస్తీ సిబ్బంది దాడి

### నీళ్లు అడిగాడని చావబాదిన రక్షక్‌దళ్ జవాన్లు



**లక్నో, జులై 30:** కష్టాల్లో ఉన్నప్పుడు చేయూతనందించాల్సిన భద్రతా సిబ్బంది విచక్షణ కోల్పోయి ప్రవర్తించారు. నీళ్లు అడిగాడనే కారణంతో దివ్యాంగుడని కూడా చూడకుండా సచిన్‌సింగ్ అనే వ్యక్తిని ఇద్దరు ప్రాంతీయ రక్షక్‌దళ్ జవాన్లు చావబాదారు. ఈ ఘటన ఉత్తరప్రదేశ్‌లోని డియోరియోలో చోటు చేసుకుంది. అక్కడికి సమీపంలో ఉన్న వ్యక్తి టెర్రస్‌పై నుంచి వీడియో తీసి సామాజిక మాధ్యమాల్లో పోస్టుచేయడంతో వైరల్‌గా మారింది. బాదితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసిన పోలీసులు కారకులపై చర్యలకు ఉపక్రమించారు. వారిద్దరిని విధుల నుంచి తప్పించారు. వివరాల్లోకి వెళితే 26 ఏళ్ల సచిన్‌సింగ్ అనే వ్యక్తి 2016లో జరిగిన రైలుప్రమాదంలో రెండు కాళ్లు కోల్పోయాడు. సిమ్‌కార్డులు విక్రయిస్తూ, స్థానికంగా ఓ రెస్టారెంట్‌లో డెలివరీ బాయ్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. రాత్రి సమయంలో ఇంటికి తిరిగి వస్తుండగా దారిలో ఓ గుడికి సమీపంలో సచిన్‌సింగ్‌కు తాబేలు కనిపించింది. కిందకి దిగి దాన్ని గుడి బయట ఉన్న కొలనులో వదిలి తిరిగి వచ్చాడు. అక్కడ ఇద్దరు ప్రాంతీయ రక్షక్ దళ్ సిబ్బందిని చూసి చేతులు కడుక్కునేందుకు వారిని నీళ్లు అడిగాడు. అంతే వారిద్దరూ దుర్భాషలాడుతూ అతడినిచావగొట్టారు. ఆ జవాన్లను రాజేంద్రమణి, అభిషేక్ సింగ్‌గా గుర్తించిన అధికారులు వారిద్దరినీ పూర్తిగా విధులనుంచి తొలగించారు. పిఆర్‌డితో ఇకపై వారిద్దరికీ ఎలాంటి సంబంధాలు ఉండబోవని ఎస్పీ సంకల్ప్‌శర్మ వెల్లడించారు. ఈ ఘటనపై దర్యాప్తు చేసేందుకు ముగ్గురు అధికారులతో ఓబృందాన్ని ఏర్పాటుచేసినట్లు ఆయన తెలిపారు.

## వెంటిలేటర్‌పై బుద్ధదేవ్, 11 మంది డాక్టర్లతో అత్యవసర చికిత్స



**కోల్‌కతా, జులై 30:** సిపిఎం కురువృద్ధుడు, పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి బుద్ధదేవ్ భట్టాచార్య ఆరోగ్యపరిస్థితి విషమించింది. వెంటిలేటర్‌పై ఆయనకు డాక్టర్లు అత్యవసర చికిత్సను అందిస్తున్నారు. కోల్‌కతాలోని ఉడ్‌ల్యాండ్స్ మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో ఇంటెన్సివ్ కేర్ యూనిట్‌లో చికిత్స తీసుకుంటున్నారు. 79 సంవత్సరాల వయసున్న బుద్ధదేవ్ భట్టాచార్య శ్వాసకోశ సంబంధిత ఇబ్బందులతో బాధపడుతున్నారు. ఆరోగ్యపరిస్థితి విషయ మించ డంతో ఆయనను ఉడ్‌లాండ్ ఆసుపత్రిలో అడ్మిట్ చేశారు. అప్పటి నుంచి ఐసియులోనే ఉంటూ చికిత్స పొందుతున్నారు. డాక్టర్లు అత్యాధునిక చికిత్సను అందిస్తున్నప్పటికీ ఆరోగ్య పరిస్థితి కుదుటపడలేదు. ఈ సాయంత్రం మరింత విషమించింది. దీంతో వెంటిలేటర్‌పై ఉంచారు డాక్టర్లు. లోయర్ రెస్పిరేటరీ ట్రాక్ట్ ఇన్ఫెక్షన్, టైప్ 2 శ్వాసకోశ సంబంధిత ఇబ్బందులతో బాధపడుతున్నట్లు డాక్టర్లు తెలిపారు. కొద్దిసేపటి కిందటే హెల్త్ బులెటిన్ విడుదల చేశారు.

# అప్పుల జాబితాలో అగ్రభాగాన ఎపి

**అమరావతి, జూలై 30, ప్రభాతవార్త ప్రతినిధి:** ఈ ఆర్థిక సంవత్సరంలో మొదటి 4నెలల్లో వివిధ రాష్ట్రాలు ఆర్‌బిఐ నుంచి చేసిన అప్పుల జాబితాలో అగ్రభాగాన ఆంధ్రప్రదేశ్ నిలిచిందని తెదేపా జాతీయ అధికారి ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ అన్నారు.. ఆదివారం ఇక్కడ తెదేపా జాతీయ కార్యాలయంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆర్‌బిఐ నుంచి చేసినఅప్పుల జాబితాలో జగన్‌రెడ్డి మన రాష్ట్రాన్ని ఒక అగ్రగామి రాష్ట్రంగా నిలిపారన్నారు.. ఏప్రిల్ నుంచి జూలై వరకు గత నాలుగు నెలల్లో మన రాష్ట్రం కేవలం ఆర్‌బిఐ నుంచి రూ.29,500 కోట్లు అప్పుచేసిందన్నారు. మనకంటే ఎక్కువగా రూ.40వేల కోట్ల అప్పుతో ఒక్క తమిళనాడు మాత్రమే మొదటిస్థానంలో నిలిచిందన్నారు. తమిళనాడు రాష్ట్రం స్థూలఉత్పత్తి (జిఎస్‌డిపి) సుమారు 28లక్షల కోట్లు కాబట్టి, ఈ ఆర్థిక సంవత్సరం దానిలో మూడు శాతం అంటే దాదాపు రూ.85 వేల కోట్ల దాకా వారికి అప్పుచేసే అవకాశం ఉంద న్నారు. ఆ రకంగా చూస్తే తమిళ నాడు నేటి వరకు వారికి ఉన్న రుణపరిమి తితో కనీసం 50శాతం కూడా వాడుకోలేదన్న విషయం సుస్పష్టమవుతోందని అన్నారు.

> ఈ ఆర్థిక సంవత్సరంలో ఉన్న రుణపరిమితి రూ.30,275 కోట్లు
> ఇప్పటికే ఆర్‌బిఐ నుంచి తీసుకున్న అప్పు రూ.29,500 కోట్లు



### మీడియా సమావేశంలో టిడిపి జాతీయ అధికార ప్రతినిధి పట్టాభిరామ్

ఆంధ్రప్రదేశ్‌కి ఈ ఆర్థిక సంవత్సరంలో ఉన్న రుణపరిమితి రూ.30,275 కోట్లు అని, కానీ ఇప్పటికే దానిలో 97.4 శాతం మనం వాడుకోవటం జరిగిందన్నారు. ఆ రకంగా తమిళనాడు కంటే అత్యంత దారుణస్థితిలో మన రాష్ట్రం ఉందనేది అర్థమవుతోందని అన్నారు. పొరుగున్న ఉన్న కర్ణాటక, ఒడిస్సా రాష్ట్రాలైతే ఈ ఆర్థిక సంవత్సరంలో నేటి వరకు ఆర్‌బిఐ నుంచి నయాపైసా అప్పు చేయలేదని అన్నారు. వెనుకబడిన రాష్ట్రమైన జార్ఖండ్, ఈశాన్య రాష్ట్రాలైన త్రిపుర, అరుణాచల్ ప్రదేశ్ ప్రభుత్వాలు ఈ ఏడాది ఆర్‌బిఐ నుంచి ఒక్క రూపాయి కూడ అప్పు తీసుకోలేదని అన్నారు. కానీ మన రాష్ట్రం మాత్రం దేశంలోనే అత్యధికంగా రూ.29,000 కోట్లు అప్పు ఒక్క ఆర్‌బిఐ నుంచే తీసుకుందన్నారు.

మన రాష్ట్రం కంటే తక్కువగా పెద్ద రాష్ట్రాలైన మహారాష్ట్ర రూ.23వేల కోట్లు, రాజస్థాన్ రూ,20,500 కోట్లు, తెలంగాణ రూ,17వేల కోట్లు, పంజాబ్ రూ.16,500కోట్లు, కేరళ రూ,12,500 కోట్లు, ఉత్తరప్రదేశ్ రూ. 9,500కోట్లు , పశ్చిమబెంగాల్ రూ.6,500 కోట్లు, గుజరాత్ రూ.5,500 కోట్లు, బీహార్ రూ,4వేల కోట్లు అప్పు తీసుకున్నాయని తెలిపారు.

ఈ ఆర్థిక సంవత్సరంలో ఆర్‌బిఐ మొదటి నాలుగు నెలల్లో 17సార్లు స్టేట్ గవర్నమెంట్ సెక్యూరిటీ వేలం ద్వారా రాష్ట్రాలకు అప్పులిస్తే, మన రాష్ట్రం దేశంలోనే అత్యధికంగా 14సార్లు ఆ అవకాశాన్ని వినియోగించుకుని భారీగా అప్పు చేసిందన్నారు.. మరే ఇతర రాష్ట్రాలు ఈ సంవత్సరంలో ఇన్నిసార్లు అప్పుకోసం ఆర్‌బిఐ గుమ్మం తొక్కలేదన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం మొదటి నెల ఏప్రిల్‌లో మొదటి మంగళవారమే జగన్‌రెడ్డి సాధర్యంలోని మన రాష్ట్రం రూ.3వేల కోట్లు అప్పుతో ఆర్‌బిఐ వద్ద బోణీ కొట్టిం దన్నారు. దేశంలో మరే ఇతర రాష్ట్రం ఈ ఆర్థిక సంవత్సరం మొదటి వారంలోనే ఆర్‌బిఐ వద్ద అప్పు చేయలేదన్నారు. ఆ విధంగా కూడ జగన్‌మోహన్‌రెడ్డి ఒక రికార్డు సృష్టించారని అన్నారు. ఒక వ్యాపారి తన దుకాణం తెరిచి పైసా వ్యాపారం చేయకుండానే అప్పుకో సం తన దుకాణం బయట బొచ్చె పట్టుకున్న చందాన ఉందన్నారు. మరే ఇతర రాష్ట్రం ఆర్‌బిఐ గుమ్మం తొక్కనన్నిసార్లు మన రాష్ట్రం ఆర్‌బిఐ గుమ్మం వద్దకు దేనికి వెళ్తుందని అన్నారు..ఎక్కడా లేనంత అప్పుల అవసరం మన రాష్ట్రానికి ఎందుకు వస్తోందని ప్రశ్నిస్తూ.. వీటిన్నింటికీ సమాధానం ఒక్కటే నని, అది జగన్‌రెడ్డి భారీ అవినీతి, విచ్చలవిడిగా దొరికినకాడికి వేల కోట్లు అప్పుచేసి వాటిని దొడ్డిదారిన భారీగా తన సొంత ఖజానాను నింపుకోవటం జగన్‌రెడ్డికి పరిపాటిగా మారిందన్నారు. అందుకే నేడు దేశంలోని అత్యంత సంపన్న సిఎంగా జగన్‌మోహన్‌రెడ్డి అవతరించారన్నారు.

ఒక్కపైసా కూడా అభివృద్ధికి ఖర్చుచేయలేదన్నారు.. అందుకే నేడు రోడ్లు గుంతలమయమై వర్షాలకు పూర్తిగా మునిగిన రోడ్లు దర్శనమిస్తున్నాయని తెలిపారు. పేదవాడి జగన్‌కాలనీలు చెరువులుగా మారిపోయాయని అన్నారు. అసంపూర్తిగా మిగిలి పోయిన ఇరిగేషన్ ప్రాజెక్టులు, పెచ్చులూడిపోతున్న స్కూల్ భవనాల పైకప్పులు మన కళ్లెదురుగా వెక్కిరిస్తున్నాయని అన్నారు.

## పాకిస్థాన్‌లో బాంబు పేలుడు, 35 మంది మృతి

### ఇస్లామిక్ పార్టీ జెయుఐకి గట్టి దెబ్బ



**ఇస్లామాబాద్, జులై 30:** పాకిస్థాన్‌లోని ఖైబర్ ఫఖ్తున్‌ఖ్వాలో భారీ బాంబు పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 20 మంది ప్రాణాలు కోల్పోగా మరో 30 మందికిపైగా గాయపడ్డారు. కాగా ఈ పేలుడులో 35 మందివరకు చనిపోయారని మీడియా కథ నాలు ప్రసారంచేసింది. బజౌర్స్ కౌర్‌లోని జమియత్ ఉలేమా ఇ ఇస్లాం ఫజుల్ అనే రాజకీయ పార్టీ సమావేశంలో ఈ పేలుడు చోటు చేసుకుంది. బాంబు పేలుడులో ఆ పార్టీకి చెందిన స్థానిక నేత కూడా చనిపోయారని సమాచారం. జెయుఐ భేటీకి 500 మంది వరకు హాజరైనట్లు తెలుస్తోంది. గాయపడిన వారిని సమీపంలోని ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు. భద్రతాసిబ్బంది ఈ ప్రాంతాన్ని తమ ఆధీనంలోకి తీసుకున్నారు. జమియత్ ఉలేమా ఇ ఇస్లాం అసలు పేరు జమియత్ ఉలేమా ఇ హింద్. 1919లో బ్రిటిష్ ఇండియాలో దీన్ని ఏర్పాటు చేశారు. షబ్బీర్‌అహ్మద్ ఉస్మానీ మరణానంతరం ఆయన సన్నిహితుడైన జాఫర్ అహ్మద్ దీని బాధ్య తలు చేపట్టారు. 1962లో ముఫ్తీ మహ్మద్ ఈ పార్టీ అమీర్ అయ్యారు. 1980 వరకు ముఫ్తీ మహ్మదే ఆ బాధ్యతు నిర్వర్తించారు. ముఫ్తీ మరణానంతరం పార్టీ ముక్కలైంది. ముహ్మద్ జియా ఉల్ హక్ కాలంలో పార్టీ పేరును జమియత్ ఉలేమా ఇ ఇస్లాంగా మార్చారు. 1953లో జరిగిన అహ్మాదియ వ్యతిరేక అల్లర్లు, 1974లో చోటు చేసుకున్న షియా వ్యతిరేక ఘర్షణల్లో ఈ పార్టీ చురు కైన పాత్ర పోషించింది. పాకిస్థాన్‌లో స్వచ్ఛమైన ఇస్లాంను స్థాపించాలనేది జిహాద్‌కు మద్దతు పలికే ఆ పార్టీ ప్రధాన అజెండా.

## టాస్క్‌ఫోర్స్ అదనపు డిసిపిగా నరసింహారావు



ఎవిఆర్ నరసింహారావు

**హైదరాబాద్, జులై 30, ప్రభాతవార్త:** నగర టాస్క్‌ఫోర్స్ అదనపు డిసిపిగా ఎవిఆర్ నరసింహారావు బాధ్యతలు చేబట్టారు. దక్షిణ, తూర్పు మండలాలతో పాటు కొత్త గా ఏర్పాటైన దక్షిణ...తూర్పు మండలాలకు ఆయన అధిపతిగా వుంటారు. 1991 బ్యాచ్ అధికారి అయిన నరసింహారావు ఉమ్మడి హైదరా బాద్ రేంజికి చెందిన అధికారి. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాతోపాటు సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో ఆయన అనేకచోట్ల పనిచేశారు. ఇంతవరకు ఆయన నగర స్పెషల్ బ్రాంచ్‌లో అదనపు డిసిపిగా వున్నా రు. కాగా ఇంతకుముందు ఇక్కడ డిసిపిగా పనిచేసిన గుమ్మి చక్రవర్తి తెలంగాణ యాంటి నార్కోటిక్ బ్యూరో (టి.నాబ్)లో ఎస్‌పిగా నిమమితులవడంతో నెల రోజులకుపైగా ఈ పోస్టు ఖాళీగా వుంది. ఆయన స్థానంలో టాస్క్‌ఫోర్స్ డిసిపిగా వున్న రాధాకిషన్ రావు బాధ్యతలు నిర్వహించారు, పాతబస్తీలోని పురాని హవేలిలో వున్న టాస్క్‌ఫోర్స్ కార్యాలయం నుంచి నరసింహారావు బాధ్యతలు నిర్వహిస్తారు. కాగా సికిం దరాదాబాద్ కేంద్రంగా వున్న టాస్క్‌ఫోర్స్ విభాగానికి డిసిపిగా రాధాకిషన రావు వుండడం తెలిసిందే. పశ్చిమ, ఉత్తర, మధ్య మండలాలతో పాటు కొత్తగా ఏర్పాటైన దక్షిణ..పశ్చిమ మండలాలకు ఆయన అధిపతిగా వున్నారు.

## హైదరాబాద్‌లో 163 మంది ఇన్‌స్పెక్టర్ల బదలీ

### ఆ అధికారులతో కొత్వాల్ భేటీ

**హైదరాబాద్, జులై 30, ప్రభాతవార్త:** హైదరాబాద్ పోలీసు విభాగంలో 163 మంది ఇన్‌స్పెక్టర్లను బదిలీ చేస్తూ కొత్వాల్ ఆనంద్ ఆదివారం నాడు ఆదేశాలు జారీ చేశారు. బదిలీ అయిన వారు శాంతి భద్రతలతో పాటు ట్రాఫిక్, సిసిఎస్, స్పెషల్ బ్రాంచి, టాస్క్‌ఫోర్స్ విభాగాలకు చెందిన వారు వున్నారు. దీంతో పాటు కొందరు ఇన్ స్పెక్టర్లను మల్టీ జోన్ 2కు బదిలీ చేశారు. కాగా హైదరాబాద్‌లో బదిలీ అయి ఇక్కడే ఉద్యోగాలు పొందిన అధికారులు వెంటనే కొత్త ఉద్యోగాల్లో చేరాలని కమిషనర్ ఆదే శించారు. బదిలీ అయిన అధికారులతో బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్‌లో ఆయన భేటీ అయ్యారు. హైదరాబాద్‌లో ఇటీవల కొత్తగా కొన్ని పోలీసు స్టేషన్లు ఏర్పాటవడంతో వాటికి కొత్త వారిని నియమించడం జరిగిందని, మెగా సిటీ పోలీసింగ్‌లో భాగంగా ఈ బదిలీలు జరిగినట్లు సిపి తెలిపారు. కొత్త ఉద్యోగాల్లో చేరిన వారు మరింత సమర్థవంతంగా పనిచేయాలని, పోలీసు శాఖకు మంచిపేరు తేవాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో శాంతి భద్రతల అదనపు పోలీసు కమిషనర్ విక్రం సింగ్‌మాన్, కో.ఆర్డినేషన్ జాయింట్ సిపి గజారావు భూపాల్, సాయుధ బలగం జాయింట్ సిపి శ్రీనివాసులు, పరిపాలనా విభాగం జాయింట్ సిపి పరిమళ హన్నా నూతన్ తదితరులు పాల్గొన్నారు.

## మానసికంగా వేధిస్తున్న సవతి తండ్రి..

### గొంతులో పొడిచి చంపేసిన కూతురు

**హైదరాబాద్, జులై 30, ప్రభాతవార్త:** సవతితండ్రి మానసిక వేధింపులు తట్టు కోలేని కూతురు అతడిని గొంతులో పొడిచి చంపేసింది. ఘటన ఆదివారం అంబర్‌పేట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ అశోక్ కథనం ప్రకారం.. గోల్నాక తులసీరామ్‌నగర్‌లో సత్తమ్మ తన భర్త 20 యేళ్ల క్రితం మరణించడంతో అదే ప్రాంతంలో నివసించే జగదీశ్ (40)తో సహజీవనం చేస్తున్నది. సత్తమ్మకు ముగ్గురు కుమారులు ఉండగా ఇద్దరికి పెళ్లిల్లు అయ్యాయి. ఆమె చిన్నకూతురు నిఖిత (23) మలక్‌పేట్‌గంజ్‌లో ఓ డ్రైఫ్రూట్ దుకాణంలో పనిచేస్తున్నది. దుకాణం మూసివేశాక రోజూ ఆమె రాత్రి 10 తరువాత ఇంటికి వస్తుండటంతో ఆమెను సవితితండ్రి జగదీశ్ ఎందుకు ఆలస్యంగా వస్తున్నావని అసభ్యంగా దూషించేవాడు. నిత్యం అతను మద్యం సేవించి నిఖితను అనుమానిస్తూ వేధించాడు. శనివారం రాత్రి సైతం నిఖిత ఇంటికి రాగానే జగదీశ్ దూషించడం మొదలుపెట్టాడు. దాంతో డ్రెసింగ్ టేబుల్ అద్దాన్ని ఆమె పగులగొట్టింది. పగిలిన అద్దం ముక్కతో జగదీశ్‌ను గొంతులో పొడవడంతో అతను తీవ్రంగా గాయపడ్డాడు. చుట్టుపక్కల వారు అతన్ని చికిత్స నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించగా పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

### 317 జిఒ వల్ల నష్టపోయిన ఉపాధ్యాయులను

## సొంత జిల్లాలకు కేటాయించాలి

### పిఆర్‌టియు టిఎస్ ప్రధాన కార్యదర్శి కమలాకర్‌రావు

**హైదరాబాద్, జులై 30, ప్రభాతవార్త:** తెలంగాణలో 317 జీవో మూలంగా నష్ట పోయిన ఉపాధ్యాయులకు సొంత జిల్లాలకు కేటాయించాలని పీఆర్‌టీయూ టీఎస్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. చాలా మంది ఉపాధ్యాయులు తమకు న్యాయం చేయాలని కోరుతున్నారని పీఆర్‌టీయూ టీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్‌రావు తెలిపారు. తమ సంఘం దగ్గరకు ఉపాధ్యాయులు వచ్చి 317 జీవో మూలంగా నష్టపోయిన వారికి న్యాయం చేసేలా చూడాలని కోరుతున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో వారికి నష్ట జరగకుండా ప్రభుత్వంతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్టు వారిని కలిసిన ఉపాధ్యాయులు తెలిపారు. ఇప్పటికే 317 జీవోతో నష్టపోయిన వారికి కొన్ని జిల్లాల్లో కేటాయించేలా చర్యలు తీసుకున్నట్టు తెలిపారు. మార్చి 2024 తరువాత ఉద్యోగ విరమణతో ఏర్పడే ఖాళీలతో 317 జీవో వల్ల వేరే జిల్లాలకు పంపబడ్డ ఉపాధ్యాయులను తతీసుకువచ్చే విధంగా ప్రభుత్వాన్ని ఒప్పించి ఆగస్టు 31లోపు ప్రభుత్వ ఉత్తర్వులు ఇప్పిస్తామని కమలాకర్ ఉపాధ్యాయులకు హామీ ఇచ్చారు.

## టాస్క్‌ఫోర్స్‌కు చిక్కిన బైక్‌ల దొంగలు




టాస్క్‌ఫోర్స్‌కు చిక్కిన ద్విచక్ర వాహనాల దొంగలు

**హైదరాబాద్, జులై 30, ప్రభాతవార్త:** జంట నగరాలు, శివారు ప్రాంతాలలో ద్విచక్ర వాహనాలను దొంగిలిస్తున్న ఓ ముఠాను టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి ఆరు ద్విచక్ర వాహనాలను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ అదనపు డిసిపి ఎవిఆర్ నరసింహారావు ఆదివారం మీడియాకు వెల్లడించారు. చాదర్‌ఘాట్ ఆజంపూరాకు చెందిన మహమ్మద్ హైదర్ అలియాస్ సోను (24) ప్రైవేటుగా కొందరికి నీటిని సరఫరా చేస్తుంటాడు. ఇత ని మిత్రుడు యాకూత్‌పురాకు చెందిన సయ్యద్ అర్బాజ్ మెహదీ బాకిరీ (23) స్విగ్గి డెలివరి బాయ్‌గా వున్నాడు. అయితే వీరిద్దరు తమ తమ వృత్తిలో వస్తున్న సంపాద నతో సంతోషంగా లేరు. దీంతో ఇద్దరు దారితప్పి ద్విచక్ర వాహనాలను దొం గిలించసాగారు. ఆయా ప్రాంతాలలో నిలిపివున్న వాహనాలను రాత్రి వేళలో నకిలీ తాళాల తో దొంగిలించి వాటిని కిషన్‌బాగ్‌కు చెందిన మహమ్మద్ అబ్దుల్ సమద్ (36)కు అమ్మసాగారు. ఇలా వచ్చిన సొమ్ముతో ముగ్గురు జల్సా చేయసాగారు. కాగా వీరి గురిం చి పక్కా సమాచారం అందుకున్న దక్షిణ మండల టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ సంతోష్ కుమార్ నేతృత్వంలోని పోలీసు బృందం శనివారం దాడిచేసి పట్టుకుంది. ఈ సంద ర్భంగా వీరి వద్ద నుంచి ఆరు ద్విచక్ర వాహనాలను జప్తు చేసింది, ఈ వాహనాలు మలక్‌పేట్, అబిడ్స్, నాంపల్లి, ఫిల్మ్ నగర్, అల్వాల్, ఘట్‌కేసర్ పరిధుల్లో దొంగిలిం చబడినవి. పట్టుబడ్డ నిందితులను వారి వద్ద లభించిన వాహనాలను తదుపరి విచారణ నిమిత్తం మలక్‌పేట్ పోలీసులకు అప్పగించారు.

# సిఎం కెసిఆర్ చేతిలో మోసపోయిన పాలమూరు

- బిఆర్ఎస్ పాలనలో అక్కడ అభివృద్ధి శూన్యం
- తండ్రీకొడుకులు కెసిఆర్, కెటిఆర్ వేలకోట్ల ఆస్తులు పోగేశారు
- టిపిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి ఆరోపణ

**హైదరాబాద్, జులై 30 ప్రభాతవార్త :** పాలమూరులో లాండ్, సాండ్, మైన్, వైన్ ఏ దందా చూసినా బిఆర్ఎస్ నేతలే, వాళ్ల అరాచకాలే. కెసిఆర్ చేతిలో పాలమూరు మోసపోయిందని టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఆరో పించారు. ఆదివారం ఎఐసిసి కార్యదర్శి సంపత్‌కుమార్ ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్‌లోని రేవంత్‌రెడ్డి ఇంట్లో జరిగిన కార్యక్రమంలో మహబూబ్‌నగర్ బిఆర్ఎస్ నాయకులు పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. మహబూబ్‌నగర్ మాజీ మునిసిపల్ చైర్మన్ రాధ అమర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అమరేందర్‌రాజు కౌన్సిలర్ రమాదేవి, పలువురు బిఆర్ఎస్ నేతలకు రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ బిఆర్ఎస్ అరాచకాలను ఎదిరించడానికి కాంగ్రెస్ పార్టీని ఎంచుకున్న నేతలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు పాలమూరును అద్దంలా మారుస్తామని హామి ఇచ్చి ముఖ్యమంత్రిగా 9 యేళ్లు కొనసాగినా అభివృద్ధి చేసింది శూన్యమని నిష్ఠూరాలు పలికారు. ఎక్సైజ్‌శాఖ మంత్రి శ్రీనివాసగౌడ్ భూకబ్జాలకు పాల్పడుతున్నారని వక్ఫ్‌భూములు సైతం వదలకుండా దురాక్రమణ చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఉద్యమ సమయంలో కెసిఆర్ ఎంపిగా గెలిపిస్తే తన ఇల్లు అమ్మి జిల్లాను అభివృద్ధి చేస్తానని చెప్పారని ఇపుడు ముఖ్యమంత్రి అయినా అభివృద్ధి చేయలేదని కెసిఆర్ వేల ఎకరాల ఫామ్‌హౌజ్, కెటిఆర్ వందల ఎకరాల ఫామ్ హౌజ్ పోగేసుకున్నారని రేవంత్ దుయ్యబట్టారు. వేల కోట్ల ఆస్తులు, వందల ఎకరాల భూములు, పేపర్లు, టివిలు ఎలా వచ్చాయని ఆయన ప్రశ్నించారు. మహబూబ్‌నగర్ జిల్లాలో 14 అసెంబ్లీ నియోజక వర్గాలను గెలిపించుకొందామని మీ అందరికి నేను అండగా ఉంటానని ఆయన భరోసా ఇచ్చారు. పోలీసులు బిఆర్ఎస్ కార్యకర్తలుగా వ్యవహరించ కూడదని ఆయన హెచ్చరించారు. అక్రమ కేసులు పెడితే మిత్తితో తీర్చు కుంటామని చెప్పారు. కాంగ్రెస్ అధికారలోకి రాగానే పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతలను పూర్తి చేసుకుందాం అని ఆయన చెప్పారు. ప్రాజెక్టు ముంపు బాధితులను ఆదుకొనే బాధ్యత కాంగ్రెస్‌దే అని ఆయన చెప్పారు.

## వరద బాధితులకు పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయాలి

**ప్రతి ఇంటికి నెలకు సరిపడా సరకులను పంపిణీ చేయాలి**

**వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన సిపిఎం బృందం**

**హైదరాబాద్, జులై 30, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాలకు ముంపు నకు గురైన గ్రామాల ప్రజల కోసం పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయా లని సీపీఐఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. వరంగల్, హన్మకొండ జిల్లాల్లోని వరద ముంపు ప్రభావిత ప్రాంతాల్లో సీపీఐఎం బృందం ఆదివారం పర్యటిం చింది. బృందంలో సీపీఐఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యు లు ఎస్ వీరయ్య, మాజీ ఎమ్మెల్సీ సీహెచ్ సీతారాములు, వరంగల్ జిల్లా కార్యదర్శి రంగయ్య, హన్మకొండ జిల్లా కార్యదర్శి చక్రపాణి తదితరులు పాల్గొన్నారు. ఇప్పటికీ ఇండ్లలో నీళ్లు నిలిచి ఉన్నాయని.. సరుకులు నీట మునిగాయని సీపీఎం బృందం తెలిపింది. ముంపుప్రాంతంలో బాధితులకు తిండి, బస సమస్యగా మారిందన్నారు. మహిళలు, పిల్లల పరిస్థితి హృదయ విదారకంగా ఉందన్నారు. ఏ ఒక్క చోటికి అధికారులు పర్యటించలేదని బృందం నాయకులు మండిపడ్డారు. కనీస సహాయక చర్యలు లేవన్నారు. వాస్తవ పరిస్థితులను చూడకుండా అధికారులు కాకిలెక్కలు తయారు చేసి వరంగలన జిల్లాలో రూ. 268 కోట్లు, హనుమకొండ జిల్లాలో రూ. 206 కోట్ల మేరకు నష్టం జరిగినట్టు తప్పుడు అంచనాలు వేశారని నాయకులు మండిపడ్డారు. నీరు చేరి ప్రాంతాల ప్రజలకు పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయాలని.. భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న ఇళ్లు, గుడిసెలకు మరమ్మత్తులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రతి కుటుంబానికి నెల రోజుల సరుకులు ఇవ్వాలని, వరద నీటి కారణంగా జబ్బులు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని.. వైద్య సదుపాయాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. అధికారులు క్షేత్రస్థాయిలో సర్వే చేసి వెంటనే తగు నష్టపరిహారం చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని సీపీఐఎం బృందం డిమాండ్ చేసింది.



బిసిల మహాగర్జన పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఆర్.కృష్ణయ్య, గుజ్జ కృష్ణ, ఎర్రసత్యనారాయణ, లక్ష్మీనారాయణ తదితరులు

## వచ్చే ఎన్నికల్లో అన్ని పార్టీలు బిసి సిఎంను ప్రకటించాలి

### ఎంపి ఆర్.కృష్ణయ్య డిమాండ్

**హైదరాబాద్, జులై 30, ప్రభాతవార్త:** వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలోని అన్ని ప్రధాన పార్టీలు బిసి ముఖ్యమంత్రిని ప్రకటించాలని అలాగే 50శాతం సీట్లు బిసి అభ్యర్థులకు ఇవ్వాలని బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి.ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈమేరకు ఆదివారం జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ ఆధ్వర్యంలో కాచిగూడలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆగస్టు 6న నల్గొండజిల్లాలో నిర్వహించే బిసి మహాగర్జనసభ పోస్టర్‌ను రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ, నల్గొండ జిల్లా అద్యక్షులు తొడుగు లక్ష్మీనారాయణలతో కలిసి ఆవిష్కరించారు. ఈసందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ బిసిలకు రాజ్యాధికారంలో వాటా కోసం జరిగే ఈమహాధర్మపోరాటంలో బిసిలందరూ పాల్గొనాలని కృష్ణయ్య పిలుపునిచ్చారు.

76 సంవత్సరాల స్వాంతత్ర్య భారతంలో 56శాతం జనాభా గల బిసిలకు 14శాతం ప్రాతినిధ్యం లేదని కేంద్ర ప్రభుత్వం జరిపిన సర్వేల్లో తేలిందన్నారు. కావున జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు సాధించుకునేంతవరకు పార్టీలకు అతీతంగా పోరాడలని పిలుపునిచ్చారు. ఈసమావేశంలో నాయకులు లక్ష్మణ్, టి.నందగోపాల్, టి.రాజ్‌కుమార్, నీల వెంకటేష్, సుధాకర్, రాజేందర్, అంజి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

**8న చలో ఢిల్లీ.. పార్లమెంట్ వద్ద భారీ ప్రదర్శన**

కేంనరదంలో బిసిలకు బడ్జెట్ 2లక్షల కోట్లు కేటాయించాలని అసెంబ్లీ, పార్లమెంట్‌లో 50శాతం రిజర్వేషన్లు పెట్టాలని డిమాండ్ చేస్తూ ఈనెల 8న ఢిల్లీలోని పార్లమెంట్ వద్ద భారీ ప్రదర్శన నిర్వహించనున్నట్లు కృష్ణయ్య తెలిపారు.

ఈ మేరకు ఆదివారం విద్యానగర్‌లో జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జసత్యం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఛలో ఢిల్లీ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో నాయకులు చౌటుపల్లి సురేష్, పండరీనాథ్, జిల్లెపల్లి కిరణ్, బట్టు మురళీ కృష్ణ, తోటకూర శ్రీకాంత్‌గౌడ్, నాగేశ్వర్‌రావు అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తిగత చట్టాల్లో మార్పులు రావాలి

### సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు బివి రాఘవులు

**హైదరాబాద్ (ధర్నాచౌక్), జులై 30, ప్రభాతవార్త:** ఉమ్మడి పౌరస్మృతి కన్నా ముందు వ్యక్తిగత చట్టాలలో మార్పులు రావాల్సిన అవసరం ఉందని సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు అన్నారు. ఆదివారం దోమలగూడలోని తెలంగాణ రాష్ట్ర ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అధ్యయన వేదిక సమావేశంలో ఆయన పాల్గొని ఉమ్మడి పౌరస్మృతి, మణిపూర్ పరిణామాలపై ప్రసంగించారు. భిన్న మతాలు, సంస్కృతులకు నిలయమైన భారతదేశం లో వివిధ మతాల వ్యక్తిగత చట్టాలలో గల వివక్షను తొలగించిన అనంతరం మాత్రమే ఉమ్మడి పౌరస్మృతి అమలు సాధ్యమవుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు.




ఆదివారం దోమలగూడలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు బివి రాఘవులు

రాజకీయ ప్రయోజనాల కోసం ఎన్నికలకు ముందు పౌరస్మృతిని పాలకులు ముందుకు తీసుకువస్తున్నారని విమర్శించారు. అన్ని మతాల వ్యక్తిగత చట్టాలలో మహిళల పట్ల వివక్ష ఉందని అన్నారు. ఉమ్మడి పౌరస్మృతి ముసాయిదాను విడుదల చేయకుండా చర్చ పెట్టటం కేవలం భావోద్వేగాలను రెచ్చగొట్టి, ప్రజాసమస్యలను పక్కదారి పట్టించటానికేనని ఆరోపించారు. మేధావులు, లౌకిక ప్రజాస్వామిక వాదులు పాలకుల ఎత్తుగడలను అవగాహన చేసుకుని ప్రజల మధ్య ఐక్యతకు కృషి చేయాలని కోరారు. మణిపూర్ మారణహోమానికి డబుల్ ఇంజన్ సర్కార్ వైఫల్యమే కారణమని అన్నారు. మణిపూర్‌లోని మెజారిటీ తెగ మైతీలు కుకీ తెగ ప్రజలపై దాడులు, ఆస్థుల ధ్వసం, మహిళలపై పైశాచిక వేధింపులకు రాష్ట్ర ప్రభుత్వం పరోక్షంగా సహకరించిందని ఆరోపించారు.

గిరిజన ప్రాంతాలలోని అటవీ, ఖనిజ సంపదపై కన్నేసిన కార్పోరేట్ వ్యాపారుల ప్రయోజనం కోసం ప్రజల మధ్య చిచ్చు పెటట్టి దారుణ ఘటలకు పాల్పడుతున్నారని ధ్వజమెత్తారు. దీనిపై ప్రధానమంత్రి మౌనంగా ఉండటం సరికాదని అన్నారు. అఖిలపక్షం పర్యటించి శాంతి, సామరస్యం నెలకొల్పాలని, బాధితులకు బాసటగా నిలవాలని దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. టీఎస్‌యూటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కే.జంగయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి, స్టడీ సర్కిల్ కన్వీనర్ కే.సోమశేఖర్, కోశాధికారి టి.లక్ష్మారెడ్డి, పత్రిక సంపాదకుడు పి.మాణిక్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శులు ఈ.గాలయ్య, కే.రవికుమార్, జి.నాగమణి, ఏ.సింహా చలం, డి.సత్యానంద్, ఎస్.వై.కొండలరావు, వివిధ జిల్లాల అధ్యక్ష ప్రధానకార్యదర్శులు ఉపాధ్యయులు పాల్గొన్నారు.

## నేటి నుంచి ఇసెట్ సర్టిఫికెట్ వెరిఫికేషన్

### ఆగస్టు 4 వరకు వెబ్‌ఆప్షన్లకు అవకాశం

**హైదరాబాద్, జులై 30, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో ఇంజనీరింగ్ ద్వితీయ సంవత్సరంలో నేరుగా అడ్మిషన్లు తీసుకోవడానికి నిర్వహించిన ఈసెట్-2023 మొదటి విడత కౌన్సెలింగ్ ఇప్పటికే ప్రారంభమైన సంగతి తెలసిందే. గత రెండు రోజులుగా ఫీజు చెల్లించి స్లాట్ బుక్ చేసుకున్న విద్యార్థులకు నేటి(సోమవారం) నుంచి సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను ప్రారంభించనున్నారు. ఈసెట్-2023కు సంబంధించి విద్యా ర్థులు స్లాట్‌బుక్ చేసుకోవడానికి శనివారం నుంచి అవకాశం కల్పించారు. నేటి నుంచి సర్టిఫికెట్స్ వెరిఫికేషన్‌ను ప్రారంభించి.. ఆగస్టు 2 వరకు కొనసాగించనున్నారు. జులై 31 నుంచి ఆగస్టు 4 వరకు విద్యార్థులకు వెబ్ ఆప్షన్లు ఇవ్వడానికి అవకాశమిచ్చారు. వెబ్ ఆప్షన్లు ఇచ్చిన వారికి ఆగస్టు 8న సీట్ల కేటాయింపు చేయనున్నారు. రాష్ట్రంలో ఈసెట్‌లో సుమారు 21వేల సీట్లు అందుబాటులో ఉన్నాయి. అవి కాకుండా మరో 20వేల సీట్ల వరకు మిగిలిపోయిన సీట్లు అందుబాటులో ఉండనున్నాయి. మొత్తంగా సుమారు 40వేల సీట్ల వరకు అందుబాటులో ఉండనున్నాయి.

## సంస్థాగత పటిష్టతకే పార్టీ అధ్యక్ష మార్పు

### వరద నష్టంపై నివేదిక రాగానే కేంద్ర సహాయం: బిజెపి ఎంపి లక్ష్మణ్

**హైదరాబాద్, జులై 30, ప్రభాతవార్త:** రాష్ట్రంలో వరద నష్టంపై కేంద్ర బృందం పర్యటన పూర్తవ్వగానే కేంద్రం తరుపున అందిస్తుందని బిజెపి ఎంపి డా.లక్ష్మణ్ పేర్కొన్నారు. ఆదివారం రాష్ట్ర ప్రతినిధుల బృందం కేంద్ర మంత్రి అమిత్ షాను కలిసారు. ఈ సంరద్భంగా రాష్ట్రంలో వర్షాల కారణంగా రైతులు పడుతున్న ఇబ్బందులను అమిత్ షాకు వివరించినట్లు లక్ష్మణ్ తెలిపారు. అనంతరం ఆయన మీడియా మాట్లాడుతూ రోమ్ నగరం తగలబడుతుంటే చక్రవర్తి పిడేలు వాయించినట్లుగా సిఎం కెసిఆర్ వ్యవహరిస్తున్నారన్నారు. రాబోయే ఎన్నికల కోసం రోడ్ మ్యాప్‌పై అమిత్ షాతో చర్చలు జరిపామన్నారు సంస్థాగత బలోపేతంలో భాగంగానే పార్టీ అధ్యక్ష మార్పు జర్గిందన్నారు. బండి సంజయ్‌కు జాతీయ ప్రధాన కార్యదర్శిగా పదోన్నతి వచ్చిందన్నారు. దక్షిణాది రాష్ట్రాలలో బండి సంజయ్‌కి మాత్రమే చోటు దక్కిందన్నారు.

ఒక్కరు పార్టీ నుంచి బయటకు వెళ్లే నలుగురు బిజెపిలో చేరుతున్నారన్నారు. కెసిఆర్ కుటుంబ పాలన, అవినీతి పాలనకు చరమగీతం పాడుతామన్నారు. ఒక్క కుటుంబం నుంచి ఆరుగురికి పదవులు ఇవ్వడం రాచరికారానికి నిదర్శనం అన్నారు. 1600 మంది రక్తపు కూడా కాంగ్రెస్ తింటుందని, తెలంగాణ ఇచ్చింది, తెలంగాణ మేమే తెచ్చామంటూ కాంగ్రెస్ నేతలు ఊకదంపు ఉపన్యాసాలు ఇస్తున్నారన్నారు. 1600 మంది ఆత్మహత్యలకు కాంగ్రెస్ కారణమే అంశం తెలంగాణ ప్రజలు మరువేలదన్నారు. కాంగ్రెస్‌పై తెలంగాణ ప్రజలకు విశ్వాసం లేదని, ఢిల్లీలో కాంగ్రెస్‌కు బిఆర్ఎస్‌కు తోక పార్టీల వ్యవహారిస్తుందని ఆరోపించారు. ప్రజాధనాన్ని వృధా చేయడమే లక్ష్యంగా విపక్షాలు పార్లమెంటులో పనిచేస్తున్నాయన్నారు. మణిపూర్ అంశంపై చర్చకు సిద్ధమని ప్రభుత్వం ప్రకటించినా విపక్షాలు చర్చకు సహకరించడం లేదని మండిపడ్డారు. మణిపూర్ మాత్రమే కాదు, దేశ వ్యాప్తంగా మహిళలు, దళితులపై జరుగుతున్న దాడులపై చర్చ జరపాలని, అప్పుడే పార్టీల రంగు బయటపడుతుందని వ్యాఖ్యానించారు.

## ప్రభుత్వ విద్యాసంస్థల ఆధునీకరణకు నిధులు కేటాయించాలి

### ప్రభుత్వానికి ఎఐఎస్ఎఫ్ డిమాండ్

**హైదరాబాద్, జులై 30, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని సంక్షేమ హాస్టల్స్‌లో మౌలిక సదుపాయాలు కల్పించి శిధిలావస్థకు చేరిన ప్రభుత్వ విద్యా సంస్థల భవనాల ఆధునీకరణకు ప్రభుత్వం వెంటనే నిధులు కేటాయించాలని అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్(ఏఐఎస్ఎఫ్) తెలంగాణ రాష్ట్ర కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. గత వారం రోజులుగా కురిసిన భారీ వర్షాలకు వరదలకు రాష్ట్రంలోని అనేక ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ హాస్టల్స్ ఆవరణలో, తరగతి గదుల్లో నీరు చేరి చెరువులను తలపిస్తున్నాయని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కరిసెడ్డి మణికంఠ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి పుట్టా లక్ష్మణ్ విమర్శించారు.

చాలా ప్రభుత్వ విద్యా సంస్థలు భారీ వర్షాలకు దెబ్బతిన్నాయని తెలిపారు. పాఠశాల స్థాయి నుంచి యూనివర్సిటీ స్థాయి వరకు కనీస సౌకర్యాలు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. డీఈవోలు, డీఐఈవోలు, ఎంఈవోలు, హాస్టల్ వార్డెన్లు పూర్తిస్థాయిలో లేక ఇన్‌ఛార్జీలతో నెట్టుకొస్తున్నారని.. దీంతో విద్యా ప్రమాణాలు బాగా దెబ్బతింటున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు, లెక్చరర్ పోస్టులతోపాటు యూనివర్సిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్ల వరకు అధ్యాపకుల పోస్టులు ఖాళీగా ఉన్నాయని వాటిని భర్తీ చేయాలని మణికంఠ రెడ్డి, పుట్టా లక్ష్మణ్ డిమాండ్ చేశారు. నేడు(సోమవారం) జరిగే కేబినెట్ మీటింగ్‌లో వీటిపై చర్చించి ప్రభుత్వ విద్యాసంస్థల ఆధునీకరణకు నిధులను కేటాయించాలని వారు డిమాండ్ చేశారు.

## అయిటిపాముల ఎస్‌బిఐ ఎటిఎంలో చోరీ


### రూ.23 లక్షల అపహరణ

**కట్టంగూర్, జులై 30, ప్రభాతవార్త:** హైదరాబాద్-విజయవాడ జాతీయరహదారి అయిన నల్లగొండ జిల్లా కట్టంగూరు మండలంలోని ఐటిపాముల గ్రామ పంచాయతీ పరిధిలో గల స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు చెందిన ఎటిఎంలో చోరీ జరిగి రూ.23 లక్షల సొమ్ము అపహరణకు గురైన సంఘటన ఈ ప్రాంతంలో సంచలనం సృష్టించింది. ఈసంఘటనకు సంబంధించి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఐటిపాముల బ్రాంచ్ మేనేజర్ వెంపటి వీరబాబు పోలీసులకు అందించిన ఫిర్యాదు ప్రకారం ఐటిపాముల ఎస్‌బిఐకి చెందిన ఎటిఎంలోని రెండు మిషన్లలో డబ్బులు ఉండగా దుండగులు ఎటిఎంలోని సిసి కెమెరాలను, ఎటిఎం మిషన్‌ను పగులగొట్టి అందులోని ఒక ఒక మిషనులో నుంచి రూ.23లక్షల 16వేల రూపాయలను అపహరించుకుపోయారు. కాగా మరో మిషన్‌ను పగులగొట్టేందుకు విఫల యత్నం చేసినప్పటికీ వారి ప్రయత్నం సఫలంకాలేదు. కాగా బ్యాంకునకు శనివారం, ఆదివారం వరుస సెలవులు కావడంతో దొంగలు పక్కా ప్రణాళికతతోనే ఈ చోరీకి పాల్పడ్డట్లు తెలుస్తోంది. ఈ సంఘటన ఆదివారం తెల్లవారు జామున 2.30గంటల నుంచి 3.00గంటల ప్రాంతంలో జరిగినట్లు తెలుస్తోంది.

**పోలీస్ ఉన్నతాధికారుల సందర్శన..**

కాగా సంఘటన జరిగిన కట్టంగూర్ మండలంలోని అయిటిపాములలోని ఎస్‌బిఐ ఎటిఎంను ఆదివారం మధ్యాహ్నం పోలీస్ ఉన్నతాధికారుల బృందం సందర్శించింది. నల్లగొండ డిఎస్‌పి నర్సింహారెడ్డి, అడిషనల్ ఎస్‌పి ప్రసాద్‌లు సందర్శించి సంఘటన జరిగిన ప్రదేశాన్ని బ్యాంకు అధికారుల నుంచి, స్థానికుల నుంచి వివరాలను సేకరించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు శాలిగౌరారం సిఐ ఆధ్వర్యంలో నేరస్తుల ఆచూకీ కొరకు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటుచేసినట్లు తెలిపారు. ఈమేరకు శాలిగౌరారం సిఐ పర్యవేక్షణలో కట్టంగూర్ ఎఎస్ఐ అంజాద్‌అలీ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు. కాగా ఈ చోరీలో ముగ్గురు వ్యక్తులు పాల్గొని వారు పవర్ గ్యాస్ కట్టర్లతో ఈ చోరీకి పాల్పడ్డట్లు సమాచారం. జాతీయ రహదారిపై ఎటిఎంను పగులగొట్టి ఇంత పెద్దమొత్తంలో చోరీకి పాల్పడటం ఒకింత పోలీసులకు సవాల్‌గానే మారిందని చెప్పవచ్చు.



ఐటిపాముల పంచాయతీ పరిధిలో చోరీకి గురైన ఎస్‌బిఐ ఎటిఎం ఇదే

# పవర్ గ్రిడ్ కార్పొరేషన్ రూ.5,700 కోట్ల సమీకరణ

బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ల ఆమోదం

**హైదరాబాద్, జులై 29, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా తాజాగా 5,700 కోట్ల రూపాయల మేర నిధులను సమీకరించాలని నిర్ణయించింది. ఇందుకు బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ల ఆమోదం తెలిపారు. ఇదే విషయాన్ని స్టాక్ మార్కెట్ ఎక్స్ఛేంజీలకు తెలియ చేస్తూ ఒక లెటర్ పంపించింది. ప్రస్తుత 2023-24 ఆర్థిక సంవత్సరంలో విడతల వారీగా ఈ నిధులను సమీకరించనున్నారు. నిరర ఆదాయానిన పవర్ గ్రిడ్ ఖుజ్ ట్రాన్స్‌మిషన్ లిమిటెడ్, పవర్ గ్రిడ్ ఖేత్రీ ట్రాన్స్‌మిషన్, పవర్ గ్రిడ్ మెదినీపూర్ జీరత్ ట్రాన్స్‌మిషన్ సిస్టమ్ లిమిటెడ్, పవర్ గ్రిడ్ వారాణసి ట్రాన్స్‌మిషన్ సిస్టమ్ లిమిటెడ్ యాజమాన్యంలోని నాలుగు అనుబంధ సంస్థలకు ఇంటర్ కార్పొరేట్ రుణాలను అందించడానికి, సాధారణ కార్పొరేట్ ప్రయోజనాల కోసం ఈ నిధులను ఉపయోగించనున్నారు.

# శ్రీశైలంలో విద్యుదుత్పత్తి ట్రయల్ రన్ విజయవంతం

**హైదరాబాద్, జులై 29, ప్రభాతవార్త:** శ్రీశైలం ఎడమగట్టు జల విద్యుత్ కేంద్రంలో తెలంగాణ జెన్‌కో అధికారులు నిర్వహించిన ట్రయల్ రన్ విజయవంతం అయింది. మూడు సంవత్సరాల క్రితం 2020 ఆగస్టు 20వ తేదీన శ్రీశైలం ఎడమ గట్టు జల విద్యుత్ కేంద్రంలో ప్రమాదవశాత్తూ జరిగిన ప్రమాదంలో 9 మంది ఉద్యోగులు మృతి చెందగా, ఐదు యూనిట్ పాక్షికంగా దెబ్బతింది. నాల్గవ యూనిట్ పూర్తిగా దగ్ధమైంది. ఐదు యూనిట్లను ఆరు నెలల నుండి సంవత్సరంలోగా వినియోగంలోకి తెచ్చారు. అయితే నాలుగో యూనిట్‌ను వినియోగంలోకి తీసుకురావడానికి వందలాది మంది ఇంజనీర్లు, ఉద్యోగలు మూడు సంవత్సరాలు నిర్విరామంగా శ్రమించి మరమ్మతులు చేశారు. తదుపరి పూర్తి స్థాయి ఐదు దశలలో పరిశీలించి, ఆరో దశలో భాగంగా గ్రిడకు అనుసంధానం చేశారు.

# కాస్తంత శాంతించిన గోదారమ్మ

## కొనసాగుతున్న ద్వితీయ ప్రమాద హెచ్చరిక

### రోడ్డుమార్గాల పక్కనే నిర్వహిస్తున్న దహన సంస్కారాలు

### నేటికీ వరద బాధితులకు ప్రకటించని ఆర్థిక సహాయం

**భద్రాచలం, ప్రభాతవార్త :** భద్రాచలం వద్ద గోదావరి ఉప్పొంగి జలప్రళయం సృష్టించి శనివారం అర్ధరాత్రి 2 గంటలకు 56.1 అడుగుల ఎత్తుకు చేరుకుని అక్కడి నుండి క్రమక్రమంగా తగ్గుతూ శాంతించి ఆదివారం రాత్రి 8 గంటలకు 50 అడుగులకు చేరుకుని ప్రవహిస్తుంది. దీనితో గోదావరి పరివాహక ప్రాంతాల ప్రజలు, అధికార యంత్రాంగం ఊపిరి పీల్చుకున్నారు. ఆదివారం మధ్యాహ్నం 2 గంటలకు గోదావరి 52.6 అడుగులకు చేరుకోగానే మూడవ ప్రమాద హెచ్చరికను ఉపసంహరించినట్లు జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా ఉత్తర్వులు జారీ చేశారు. అయితే రెండవ ప్రమాద హెచ్చరిక కొనసాగుతునే ఉన్నది. అర్ధరాత్రికి గంటలకు రెండవ ప్రమాద హెచ్చరిక ఉపసంహరణ జరిగే అవకాశాలు ఉన్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. గోదావరి బేసిన్‌లోని ఉపనదులు శాంతించి సాధారణ స్థాయికి చేరుకోవడంతో కొంత మేరకు గేట్లు మూసేసినట్లు సమాచారం. దీనితో గోదావరి ఎగువ భాగం నుండి వరద నీరు తగ్గుముఖం పట్టడంతో భద్రాచలం వద్ద క్రమక్రమంగా వరద ఉధృతి తగ్గి నేటి ఉదయానికి సాధారణ స్థాయికి చేరుకుంటుందని అధికారులు తెలియజేశారు. గోదావరి వరద తగ్గుముఖం పట్టినప్పటికీ జాతీయ రహదారులు జలదిగ్బంధంలోనే కొనసాగుతున్నాయి. ఛత్తీస్‌ఘడ్, ఒడిస్సా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాల్లో జాతీయ రహదారులపై వరద నీరు చేరడంతో వేలాది వాహనాలు రోడ్లపైనే నిలిచిపోయాయి. నేటి ఉదయానికి రహదారులపై వరద నీరు తొలగిపోవచ్చునని, రాకపోకలు యధావిధిగా కొనసాగుతున్నాయని అధికారులు అంచనా వేస్తున్నారు. గోదావరి ఉధృతితో ముంపుకు గురైన, గురవుతాయని ముందస్తు జాగ్రత్తగా పునరావాస కేంద్రాలకు తరలించిన నిర్వాసితులను గోదావరి సాధారణ స్థాయికి వచ్చి పారిశుద్ధ్య పనులు పూర్తి స్థాయిలో నిర్వహించేంతవరకు నివాసాలకు చేరవద్దని పునరావాస కేంద్రాల్లోనే ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

**రోడ్డు మార్గాల పక్కనే నిర్వహిస్తున్న దహనసంస్కారాలు**

గోదావరి వరదల సమయంలో భద్రాచలం, బూర్గంపహాడ్ మండలాల్లో వైకుంఠ దామాలు వరద ముంపుకు గురవుతూ ఉంటాయి. ఈ సమయంలో మృతిచెందిన మృతదేహాలకు దహన సంస్కారాలు నిర్వహించడం కత్తిమీద సాముగా మారింది. వేరే మార్గం లేక దహన సంస్కారాలను రోడ్డు మార్గాల పక్కనే నిర్వహిస్తూ ఉంటారు. ఇది ప్రతి సంవత్సరం ఈ ప్రాంత వాసులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల్లో ఒకటి. ఆదివారం బూర్గంపహాడ్‌కు చెందిన ముడిగొండ తిరుపతమ్మ అనే వృద్ధురాలు మరణించడంతో బూర్గంపహాడ్ రహదారి పక్కనే దహన సంస్కారాలు నిర్వహించారు. ఇట్టి దహన సంస్కారాలు చూసైనా ఇక్కడి ప్రాంత వాసుల పరిస్థితులు ఏ విధంగా ఉన్నాయో పాలకులు అర్థం చేసుకోవాలని, ఇట్టి వరదల నుండి శాశ్వత పరిష్కారాలను చూపించాలని ప్రజాప్రతినిధులను, ప్రభుత్వాన్ని ప్రజలు కోరుతున్నారు.

**నేటికీ వరద బాధితులకు ప్రకటించని ఆర్థిక సహాయం**

వరదలకు సర్వం కోల్పోయిన నిర్వాసితులకు పునరావాస కేంద్రంలో ఏర్పాటు చేసిన భోజన వసతి తప్ప నేటి వరకు ఎటువంటి ఆర్థిక సహాయం ప్రభుత్వం ప్రకటించకపోవడంపై ప్రతిపక్షాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. వరద ముంపుకు గురై ఇటువంటి రోజువారీ కూలీ పనులు లేకపోవడం, నిర్వాసితులు ఇంటికి చేరుకుని పూర్తి స్థాయిలో శుభ్రం చేసుకోవడానికి



అనుబంధ దేవాలయాల వద్ద తగ్గుతున్న గోదావరి వరద

అవసరం అయిన ఆర్థిక సహాయం ఇంతవరకు ప్రభుత్వం ప్రకటించకపోవడంపై నిర్వాసితులు ప్రభుత్వం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రతిపక్షాలు ప్రతి నిర్వాసిత కుటుంబానికి రూ.25వేల ఆర్థిక సహాయం, రెండు నెలలకు సరిపడా నిత్యావసర వస్తువులు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. వరద బాధిత ప్రజలకు ఆర్థిక సహాయం అందించడంలో ముందుండే ముఖ్యమంత్రి రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పడిన భారీ వర్షాలకు, వరదలకు నష్టపోయిన వారికి ఇంతవరకు ఆర్థిక సహాయం ప్రకటించకపోవడంపై నిర్వాసితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ఫిల్మ్ చాంబర్ అధ్యక్షునిగా దిల్ రాజు

● సెక్రటరీగా డి వరప్రసాద్ ● కల్యాణ్ ఓటమి
● హోరాహోరీగా జరిగిన పోరు ● ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు

**హైదరాబాద్, జులై 30, ప్రభాతవార్త :** ఫిల్మ్ చాంబర్ ఆఫ్ కామర్స్ (తెలుగు చలన చిత్ర వాణిజ్య మండలి)కి దిల్‌రాజు, సి కల్యాణ్ ప్యానళ్ల మధ్య జరిగిన హోరాహోరీ పోరులో నిర్మాత దిల్ రాజు ప్యానల్ విజయం సాధించింది. ఛాంబర్ అధ్యక్షునిగా దిల్ రాజు ఎన్నిక కాగా, ప్రధానమైన పోస్టులను సైతం ఆయన ప్యానెల్ దక్కించుకుంది. సెక్రటరీగా దామోదర వరప్రసాద్, వైస్ ప్రెసిడెంట్‌గా నాగార్జున, ట్రెజరర్‌గా విజయేందర్‌రెడ్డి ఎన్నికయ్యారు. ఆయన ప్యానెల్‌లో పోటీ చేసిన 12 మందిలో 7 గురు ఆధిక్యతను సాధించారు. వీరిలో దిల్ రాజు, దామోదర ప్రసాద్, వల్లపాటి మోహన్, పద్మిని, స్రవంతి, యలమంచిలి రవిశంకర్, మోహన్‌గౌడ్ విజేతలుగా నిలిచారు. అలాగే సి కల్యాణ్ ప్యానెల్ నుండి 5 గురు గెలుపొందారు. ఫిల్మ్ చాంబర్‌లోని నాలుగు సెక్టార్లకు గాను దిల్ రాజు ప్యానెల్‌లో మొత్తం 24 మంది సభ్యులు గెలవగా, సి కల్యాణ్ ప్యానెల్‌లో 20 మంది గెలిచారు. అయితే 25 మంది సభ్యులు గెలిచిన వారికే ఫిల్మ్ చాంబర్ పగ్గాలు దక్కుతాయి. ఈ నేపథ్యంలో ఒక్క మెంబర్ కోసం దిల్ రాజు ప్యానెల్ తీవ్రంగా ప్రయత్నించి ఎట్టకేలకు ఫిల్మ్ చాంబర్‌పై ఆధిపత్యాన్ని సాధించింది.

ఫిల్మ్ చాంబర్‌లో మొత్తం 1,500 మంది సభ్యులు ఉండగా, ఈ ఎన్నికల్లో మొత్తం 1,339 ఓట్లు పోలయ్యాయి. ప్రొడ్యూసర్ సెక్టార్‌లో 891 ఓట్లు, డిస్ట్రిబ్యూషన్ సెక్టార్‌లో 380 ఓట్లు, స్టూడియో సెక్టార్‌లో 68 ఓట్లు నమోదయ్యాయి. ప్రొడ్యూసర్స్ సెక్టార్‌లో దిల్ రాజు ప్యానెల్‌కు 563 ఓట్లు, సి కల్యాన్ ప్యానెల్‌కు 497 ఓట్లు వచ్చాయి. స్టూడియో సెక్టార్‌లో గెలిచిన నలుగురిలో ముగ్గురు దిల్ రాజు ప్యానెల్‌కు చెందిన వారు కావడం గమనార్హం. ఇక డిస్ట్రిబ్యూటర్ సెక్టార్‌లో ఇరువురి ప్యానెళ్ల నుండి చెరో 6 గురు గెలుపొందారు. ఈ నేపథ్యంలో అధ్యక్ష పదవి ఎవరిని వరిస్తుందనే విషయంపై కొంతసేపు ఒకింత గందరగోళం నెలకొంది. దీంతో దిల్ రాజు, సి కల్యాణ్ ప్యానెల్ సభ్యులు డిస్ట్రిబ్యూటర్స్ సెక్టార్‌లో గెలుపొందిన సభ్యులతో చర్చలు జరిపారు. వారిల ఒకరి మద్దతు దిల్ రాజుకు దొరికినా ఆయనే అన్ని సెక్టార్లలో విజేతగా నిలవనుండడంతో ఇరు వర్గాలు దీన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. డిస్ట్రిబ్యూషన్ సెక్టార్‌లో ఫలితాలు టై కావడంతో పదవుల విషయంలో ఇరు ప్యానెళ్లు పట్టుదలగా వ్యవహరించారు. దీంతో ఫలితాలు ప్రకటనలో జాప్యం జరిగింది. చివరకు దిల్ రాజు అధ్యక్షునిగా విజయం సాధించారుజ. కాగా తెలుగు చలన చిత్ర వాణిజ్య మండలికి ఆదివారం ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. ప్రతీ రెండేళ్లకు ఒకసారి జరిగే ఈ ఎన్నికల్లో 2023-25 సంవత్సరానికి నూతన కార్యవర్గాన్ని సభ్యులు ఓటింగ్ ద్వారా ఎన్నుకున్నారు. ఉదయం 8 గంటలకు ప్రారంభమైన ఈ ఓటింగ్‌లో 850 మంది పాల్గొన్నారు. ఫిల్మ్ చాంబర్ ఆఫ్ కామర్స్‌లో నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్లు, స్టూడియో అనే నాలుగు సెక్టార్లు ఉన్నాయి. చాంబర్‌లో మొత్తం సభ్యులు 1,500 మంది ఉండగా, దాదాపు 900 మంది వరకూ ఓటింగ్‌లో పాల్గొన్నారు. పోసాని కృష్ణమురళీ, నిర్మాతలు రాఘవేందర్‌రావు, సురేశ్‌బాబు, జీవిత, సుప్రియ, శ్యాంప్రసాద్‌రెడ్డి, గుణశేఖర్ తదితరులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎగ్జిబిటర్లు, డిస్ట్రిబ్యూటర్లు, ప్రొడ్యూసర్లు, స్టూడియో ఓనర్లు పలువురు ఈ వాణిజ్య మండలి ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉదయం నుండి ఓటు వేసేందుకు పలువురు ఆసక్తి కనపరచారు. ఇరు వర్గాలు ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో ఎక్కువ మంది ఓటింగ్‌లో పాల్గొనేలా ప్రయత్నాలు చేశారు. దీంతో ఫిల్మ్ చాంబర్ ప్రాంగణం సందడి వాతావరణ నెలకొంది. ఉదయం నుండి ప్రారంభమైన ఈ పోలింగ్‌లో ఈవీఎంల ద్వారా ఓటింగ్ ప్రక్రియ కొనసాగింది. అయితే మొదట్లో పలు ఈవీఎంలు మొరాయించడం వల్ల పోలింగ్‌లో కొద్ది సేపు అంతరాయం కలిగింది. తదుపరి సిబ్బంది ఈవీఎం సమస్యలను పరిష్కరించడంతో పోలింగ్ సజావుగా కొనసాగింది. మధ్యాహ్నం 3 గంటల వరకూ ఈ పోలింగ్ జరగింది. తదుపరి సాయంత్రం 4 గంటలకు కౌంటింగ్ ప్రక్రియను ప్రారంభించారు.

**దేని కోసం ఈ పోటీ: నిర్మాత, దర్శకుడు తమ్మారెడ్డి**

ప్రస్తుతం జరుగుతున్న ఫిల్మ్ చాంబర్ ఎన్నికలను చూస్తుంటే చాంబర్ ఎదిగిందని సంతోష పడాలా లేక జనరల్ ఎలక్షన్స్‌గా మారిపోయిందని సిగ్గుపడాలో అర్థం కావడం లేదని నిర్మాత, దర్శకుడు తమ్మారెడ్డి భరద్వాజ వ్యాఖ్యానించారు. సభ్యులు ఎందుకు ఇంతలా పోటీ పడుతున్నారో, దేని కోసం పోటీ పడుతున్నారో తెలియడం లేదన్నారు. ఎన్నికల తీరుపై మీడియాతో మాట్లాడుతూ ఇప్పటి వరకూ తాను చాల ఎన్నికలను చూశానని, చాంబర్‌కు ప్రెసిడెంట్‌గా కూడా గెలిచానని, కానీ ఇలాంటి వాతావరణం ఎప్పుడూ చూడ లేదని తెలిపారు. ఈ ఎన్నికల ప్రచారాలు చూస్తుంటే భయమేస్తోందన్నారు. భవిష్యత్‌లో ఇలాంటివి మళ్లీ జరగకూడదని కోరుకుంటున్నట్లు వెల్లడించారు.

# నీళ్లల్లో 142 ఊళ్లు

## జనావాసాలను ముంచేసిన వరదలు

## గోదావరి-శబరి నదుల ఉగ్రరూపం

## సహాయకచర్యలు ముమ్మరం

### తుఫాను రూపంలో పొంచిఉన్న మరో ముప్పు

**చింతూరు, జులై 30 ప్రభాతవార్త:** గోదావరి-శబరి నదులు ఉగ్రరూపం దాల్చటంతో ఒక్క అల్లూరి సీతారామరాజు జిల్లాలోనే దాదాపు 142 గ్రామాలు నీటమునిగాయాయి. రెండు జాతీయ రహదారులు యన్.హెచ్ 30, యన్.హెచ్ 326 నీటమునిగి తెలంగాణాలోని భద్రాచలంతో ఎపి, ఒరిస్సా, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాలకు రహదారి సౌకర్యం లేకుండా పోయింది. రహదారులు నీటమునిగిపోవటంతో వాహనాల రాకపోకలు ఎక్కడి అక్కడే నిలిచిపోగా అధికారులు సహాయక చర్యలను ముమ్మరం చేశారు. మరపడవలు, లాంచీలను రంగంలోకి దింపిన అధికారులు వరద ముంపుకు గురైన గ్రామాల్లోని ప్రజలకు వైద్య సౌకర్యంతో



శబరి-గోదావరి నదుల ఉగ్రరూపంతో నీటిమునిగిన గ్రామాల చిత్రం

పాటు నిత్యవసర సరుకులను పంపిణి చేస్తున్నారు. భద్రాచలం వద్ద గత 11 రోజులుగా మొదటి ప్రమాద హెచ్చరిక నుండి తోలిసారిగా గోదావరి నది మూడవ ప్రమాద హెచ్చరికను దాటి ఆదివారం తెల్లవారుజామున రెండు గంటలకు 56.10 అడుగులకు చేరింది. భద్రాచలం నుంచి దిగువకు దాదాపు 15,96,899 క్యూసెక్కుల వరద నీరు దిగువకు వెళ్తుంది. దాంతో కూనవరం వద్ద శబరి, గోదావరి నదులు సంగమ ప్రాంతం భయానకంగా మారటంతో పాటు కూనవరం వద్ద ప్రమాద స్థాయిని దాటి 42.31 మీటర్లుకు చేరింది. ఆది వారం ఉదయం నుంచి గోదావరి నది 56 అడుగులు వద్ద నిలకడగా ఉండగా చింతూరు వద్ద శబరి నది 46అడుగులకు చేరింది. దాంతో కూనవరం, వి.ఆర్.పురం, చింతూరు మండల కేంద్రాలతో పాటు మొత్తం 142 గ్రామాలు నీటమునగా వందలాది గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి.

గత మూడు రోజులుగా వర్షం లేకపోవటంతో వరద బాధితులు సురక్షితంగా తమ తమ సామాగ్రిని ఎగువ ప్రాంతాలకు తరలించారు. కొండలు, గుట్టలపై గుడారాలు ఏర్పాటు చేసుకోవటం, వరద ముంపు లేని ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ఫ్లడ్ షల్టర్లలో తలదాచుకుంటున్నారు. గోదావరి ,శబరి ఎగువ ప్రాంతాల్లో మూడు రోజులుగా వర్ష పాతం నమోదు కాకపోవటంతో ప్రస్తుతానికి భారీ గండం నుంచి గట్టెక్కినా ఆగష్టు నెలలోకి ప్రవేశించటం, తెలంగాణాని ఎగువ ప్రాంతాల్లో మూడు రోజుల పాటు ఒక మోస్తరు నుండి భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ హెచ్చరికలతో మరో సారి ముంపు ప్రాంతాలకు పిడుగుపాటు లాంటి వార్త .దాంతో ఇప్పటివరకు 142 గ్రామాలు నీటమునగా అనేక గ్రామాలను వరదనీరు చుట్టుముట్టి ఉంది. మళ్ళి భారీ వర్షాలు కురిస్తే పరిస్థితి వస్తె ఆగమ్య గోచరమే. ప్రజలు సైతం పరిస్థితిని ఎప్పటికప్పుడు అంచానా వేసుకుంటూ గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ముందస్తు జాగ్రత్త చర్యలకు శ్రీకారం చుడుతున్నారు. గోదావరి ,శబరి నదులు వరదపోడుతో అల్లూరి సీతారామరాజు జిల్లాలోని వరరామచంద్రాపురం మండలంలో 76 గ్రామాలు, చింతూరు మండలంలో 7 గ్రామాలు, కూనవరం మండలంలో 48 గ్రామాలు, ఎటపాక మండలంలో 11 గ్రామాలు ముంపునకు గురైనాయి. మొత్తం 103ఫ్లడ్ షల్టర్లలో దాదాపు17778 కుటుంబాలు తలదాచు కుంటున్నాయి. ఇది అల్లూరి సీతారామరాజు జిల్లాలోని నాలుగు విలీన మండలాల్లో పరిస్థితి కాగా ఎలూరు జిల్లా లేదా ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలోని వేలేరుపాడు, కుక్కునూరు మండలాలతో పాటు తెలంగాణాలోని భద్రాచలం, రంపచోడవరం ఐటిడిఎ పరిధిలోని దేవిపట్నం మండలాల్లో వందల సంఖ్యలో గ్రామాలో వరదనీటిలో మునిగాయి. లంకగ్రామాల పరిస్థితి మరింత దాయానీయం.

ఇలా గోదావరి, శబరి నదుల ఉగ్రరూపంతో పాటు పైన కాళేశ్వరం, దిగువన పోలవరం ప్రాజెక్టు బ్యాక్ వాటర్‌తో గత 11 రోజులుగా ముంపు ప్రాంతాల్లో నివశిస్తున్న ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా పోయింది. ఇది తాజా పరిస్థితి కాగా బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడినట్టు వస్తున్న వార్తలు ఆందోళన కలింగించేలా ఉన్నాయి. అయితె ఆదివారం ఉదయం 10గంటల వరకు పెరుగుతూ వచ్చిన గోదావరి. శబరి నదులు ఉధృతి మెల్ల మెల్లగా తుగ్గముఖం పడుతుంది. ఆదివారం రాత్రి 9గం॥ భద్రాచలం వద్ద గోదావరి నది నీటి మట్టం 49 అడుగులకు చేరే అవకాశం ఉండగా చింతూరు వద్ద శబరి నది నీటి మట్టం సైతం 42 అడుగులకు తగ్గవచ్చని అంచనా వేస్తున్నారు. ఇలా నిత్యం వరదలతో వేల కుటుంబాలు అతలాకుతం అవుటం పరిపాటిగా మారింది. దాంతో పోలవరం పరిహారం ఆర్ అండ్ ఆర్ ఇస్తె సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్తాం మాకు ఇధేం ఖర్మరా బాబు అంటు ముంపు ప్రాంతాల ప్రజలు తలలు పట్టుకుంటున్నారు. ఇది ముంపు ప్రాంతాల ప్రజల తాజా పరిస్థితి.

# 22 సంఘాల మద్దతు ఉంది

## రేపే అభ్యర్థులను ప్రకటిస్తా: బ్రిజ్‌భూషణ్

**న్యూఢిల్లీ, జులై 30:** దేశవ్యాప్తంగా 25 రెజ్లింగ్ యూనిట్లలో 22 యూనిట్ల మద్దతు తనకు ఉందని భారత రెజ్లింగ్ సమాఖ్య మాజీ అధ్యక్షుడు బ్రిజ్ భూషణ్ చరణ్‌సింగ్ తెలిపారు.



డబ్ల్యుఎఫ్ఐ ఎన్నికకు సమయం దగ్గర పడుతుండటంతో ఢిల్లీలోని ఓ స్టార్ హోటల్‌లో రెజ్లింగ్ వివిధ రాష్ట్రాల రెజ్లింగ్ సంఘాల నేతలతో ఆయన సమావేశమ్యారు. ఎన్నికపై ఎలా ముందుకు వెళ్లాలన్న దానిపై చర్చించారు. అనంతరం మీడియతో మాట్లాడుతూ తన తరపు అభ్యర్థులను సోమవారం ప్రకటించనున్నట్లు చెప్పారు. లైంగిక ఆరోపణలు ఎదుర్కొంటున్న బ్రిజ్ భూషణ్ సమాఖ్య అధ్యక్షుడిగా ఇప్పటికే 12 యేళ్ల పూర్తి చేసుకున్న నేపథ్యంలో మరోసారి ఆయన్ను పోటీకి అనుమతించకూడదని డిమాండ్ చేస్తూ భజరంగ్ పునియా, సాక్షిమాలిక్, వినేష్ ఫొగాట్ తదితర స్టార్ రెజ్లర్లంతా జంతర్‌మంతర్ వద్ద ఆందోళనకు దిగిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో అతడి అల్లుడు బీహార్ రెజ్లింగ్ సంఘం అధ్యక్షుడు విశాల్‌సింగ్‌ను బరిలోకి దించుతారని వార్తలు వచ్చాయి. అయితే డబ్ల్యుఎఫ్ఐ అధ్యక్ష బాధ్యతలను నిర్వర్తించే అనుభవం తనకు లేదని, అందుకే ఎన్నికల్లో పోటీ చేయబోనని ఆయన ఇదివరకే ప్రకటించారు. ఈ నేపథ్యంలో అధ్యక్ష రేసులో బ్రిజ్ భూషణ్ ఉంటారో? లేదా? వేరేవాళ్లకు ఈసారి అవకాశం కల్పిస్తారో చూడాలి. కేంద్రపాలిత ప్రాంతాలైన ఢిల్లీ, చండీగఢ్, సహా డబ్ల్యుఎఫ్ఐకి 25 గుర్తింపు ఉన్న సంఘాలు ఉన్నాయి. ప్రతి రాష్ట్ర సంఘం ఇద్దరు ప్రతినిధులను పంపవచ్చు. ఇద్దరికి ఓటు హక్కు ఉంటుంది. అంటే డబ్ల్యుఐఎఫ్ ఎన్నికల్లో మొత్తం 50 ఓట్లు ఉంటాయన్నమాట. సమాఖ్య నిబంధనల ప్రకారం రాష్ట్ర సంఘాలు తమ కార్య వర్గాల సభ్యులను మాత్రమే నామినేట్ చేయాలి. మరి అర్హత ఉండి, బ్రిజ్‌భూషణ్‌కు సన్నిహితులైన వారు ఎన్నికల్లో నామినేషన్లు వేస్తే ఏం జరుగుతుందో చూడాలి. బ్రిజ్‌భూషణ్ కొడుకు కరణ్ రద్దయిన డబ్ల్యుఎఫ్ఐ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌లో ఉపాధ్యక్షుడు ఉత్తరప్రదేశ్ రెజ్లింగ్ సంఘంలో కూడా అతడు ఉన్నాడు. ఇతడు కూడా ఎన్నికల్లో పోటీ చేసేందుకు అర్హుడే.

# దేశ ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలి

## కేంద్రమంత్రి డాక్టర్ భారతీప్రవీణ్

**తిరుమల.జులై 30ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి కరుణాకటాక్షా లతో దేశప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకున్నట్లు కేంద్ర ఆరోగ్యశాఖ సహాయమంత్రి డాక్టర్ భారతీప్రవీణ్ సవార్ సారే తెలిపారు. ఆది వారం ఉదయం కేంద్రమంత్రి దంపతులు ఆలయం వద్దకు చేరుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్‌లో స్వామివారిని దర్శించుకున్నారు. టిటిడి అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# తెలంగాణలో టమాటా రూ.200

**హైదరాబాద్, జులై 29, ప్రభాతవార్త:** టమాటా మంట పెడుతోంది. రోజురోజుకూ ఈ కూరగాయ ధరలు సామాన్యులకు దూరమవుతోంది. ఇటీవల కేజీ 10 రూపాయలకు లభ్యమైన టమాటాలు ఇప్పుడు 200 రూపాయలకు చేరింది. గత నెలో టమాట ధర 326.13 శాతం పెరిగింది. కొన్ని చోట్ల డబుల్ సెంచరీ కూడా దాటేశాయి. ఇక సమాన్యులు అయితే వాటిని కొనడమే మానేశారు. మొన్నటి వరకూ కిలో టమాటాలు 150 రూపాయల మేర ధర ఉండగా, తాజాగా 200 రూపాయలకు చేరింది. రాష్ట్రంలోని మెదక్ మార్కెట్‌లో రికార్డు స్థాయిలో కిలో టమాటా 200 రూపాయలకు పలికింది. భారీ వర్షాలతో టమాటా సరఫరా తగ్గిపోవడంతో ధర ఒక్కసారిగా పెరిగిపోయిందని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి.

# ఉక్రెయిన్ పైచేయి సాధిస్తే అణ్వాయుధ ప్రయోగం తప్పదు!

**మాస్కో, జులై 30:** యేడాదిన్నరగా ఉక్రెయిన్‌పై దురాక్రమణకు పాల్పడుతోన్న రష్యాపై ప్రపంచ దేశాలు ఎంత ఒత్తిడి తెచ్చినా వెనక్కి తగ్గే సూచనలు కనిపించడంలేదు. ఈ క్రమంలో నాటో మద్దతుతో తమపై కొనసాగుతోన్న ఎదురు దాడుల్లో ఉక్రెయిన్ పైచేసి సాధించినట్లయితే కీవ్‌పై అణ్వా యుధప్రయోగం చేయకతప్పని పరిస్థితులు ఎదురవుతాయని రష్యా మాజీ అధ్యక్షుడు దిమిత్రి మెద్వెదేవ్ పేర్కొన్నారు. ఒకవేళ నాటో మద్దతుతో ఉక్రెయిన్ చేస్తోన్న ఎదురు దాడులు విజయవంతమై మా భూభాగాన్ని ఆక్రమించుకుంటాయని భావిస్తే మేం అణ్వాయుధం వినియోగించక తప్పని పరిస్థితి ఎదురవుతుంది. అటువంటి సమయాల్లో మాకు మరో అవకాశం ఉండదు. అందుకే మేం విజయం సాధించాలని మా శత్రువులు కోరుకోవాలి. అణ్వాయుధం పేలకుండా ఉండటం వారి చేతుల్లోనే ఉంది అని అధికారిక సోషల్ మీడియాలో దిమిత్రి మెద్వదేవ్ వెల్లడించారు. రష్యా సెక్యూరిటీ కౌన్సిల్ డిప్యూటీ చైర్మన్‌గా ఉన్న ఆయన అటువంటి పరిస్థితులు ఎదురైతే అణ్వాయుధ వినియోగంపై రష్యా తన సొంత నిర్ణయంపైనే ఎవనక్కి తగ్గాల్సి వస్తుందన్నారు.



# తక్కువ ధరలకే వస్తువులంటూ ఆన్‌లైన్ మోసం

## నకిలీ కంపెనీ పేరుతో కోట్లాది రూపాయలు కొల్లగొట్టాడు

## రాష్ట్రవ్యాప్తంగా 19 కేసుల నమోదు

## సిరిసిల్లలో అంతర్రాష్ట్ర ఘరానా మోసగాడి అరెస్ట్



మీడియాతో మాట్లాడుతున్న ఎస్పీ అఖిల్ మహాజన్


**సిరిసిల్ల బ్యూరో, జులై 30, ప్రభాతవార్త:** ఆన్‌లైన్‌లో కంటే తక్కువ దరలకే వస్తువులను ఇప్పిస్తానని పెద్ద మొత్తంలో రాష్ట్ర వ్యాప్తంగా నమ్మించి కోట్లాది రూపాయలు కాజేశాడు ఓ కేటుగాడు. తక్కువ దరలకే వస్తువులని నమ్మిన భాదితులు డబ్బులు ఇచ్చి మోసపోవడంతో ఈ వ్యవహారం రాజన్న సిరిసిల్ల జిల్లాలో వెలుగులోకి వచ్చింది. ఇలాంటి మోసాలపై పోలీసులు అవగాహన కల్పిస్తున్న నేరాలు మాత్రం తగ్గడం లేదు. తక్కువ దరలకే వస్తువులని నమ్మి మోసపోయిన బాధితులు ఫిర్యాదు చేయడంతో ఘరానా మోసం బట్టబయలైంది. ఈ సంఘటనకు సంబందించిన వివరాలను ఆదివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ అఃల్ మహజన్ వెల్లడించారు. మన తెలంగాణ ఫుడ్స్ అండ్ ఎలక్ట్రానిక్స్ ప్రొడక్ట్స్ పేరిట మల్టీ లెవల్ బిజినెస్ చేస్తూ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో సులువుగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశ్యంతో వ్యాపారం పేరుతో అమాయక ప్రజలను మోసం చేస్తున్న అంతరాష్ట్ర మోసగాడిని అరెస్ట్ చేసి అతని బ్యాంక్ ఖాతాలను సీజ్ చేసినట్లు జిల్లా ఎస్పీ అఃల్ మహజన్ తెలిపారు. పెద్దపల్లి జిల్లా దర్మారం మండలం మల్లాపూర్‌కు చెందిన కట్టుకోజుల రమేష్ అలియాస్ రమేష్‌చారి (37)ను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఈ ఏడాది రమేష్ చారిపై 11 కేసులు, 2018లో కరీంనగర్, జగిత్యాల, సిద్దిపేట జిల్లాల్లో 8 కేసుల్లో ఆన్‌లైన్ ప్లాట్‌పారం వేదికగా చేసుకుని తక్కువ దరలకే ఎలక్ట్రానిక్ వస్తువులు, గోల్డ్ ఇప్పిస్తానంటూ చేసిన మోసాలలో నిందితుడుగా ఉన్నట్లు ఆయన తెలిపారు. గతంలో రమేష్‌చారిపై పిడి యాక్ట్ కూడ నమోదు చేశారని తెలిపారు. రమేష్ చారి ప్రైవేటు టీచర్‌గా దర్మారం మండలం మల్లాపూర్ గ్రామంలో పని చేసేవాడని, ప్రస్తుతం ఫుడ్ ప్రాసెసింగ్ వర్క్ చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడని దీని ద్వారా వచ్చే డబ్బులు సరిపోక సులువుగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశ్యంతో ఆన్‌లైన్‌లో ఆయా వస్తువులను ఆపర్‌లో పెట్టినపుడు తక్కువ దరకు కొనుగోలు చేసి తన పేస్‌బుక్, వివిధ సోషల్ మీడియాలో అతి తక్కువ దరకు పోస్ట్ పెట్టేవాడని తెలిపారు. ఇవి చూసిన చాల మంది పోన్‌లు చేసి వస్తువులను డెలివరీ చేస్తూ వారి నుంచి డెలివరీ డబ్బులను మాత్రమే తీసుకునే వాడని ఎస్పీ వివరించారు. ఇలా డబ్బులు రావడం చూసి తానే ఒక మార్కెటింగ్ వెబ్‌సైట్ ఏర్పాటు చేసి మోసాలకు పాల్పడ్డాడని తెలిపారు. తన పేస్‌బుక్ ఐడిని చూసి చాల మంది తనకు పోన్లు చేసి పూర్తి వివరాలు చెప్పడంతో కొద్ది సమయం తీసుకుని అతనికి ఉన్న బ్యాంక్ ఖాతాలో డబ్బులు జమ చేసి ప్రొడక్ట్స్ ఆర్డర్ చేసేవారని తెలిపారు. ఈ వ్యాపారం సుమారుగా గత 14 నెలలుగా చేస్తూ చాల మంది నుంచి పెద్ద మొత్తంలో డబ్బులను కాజేశారని తెలిపారు. కొద్ది మందికి మాత్రమే వస్తువులను డెలివరీ చేసేవాడని మిగత వారికి మాయమాటలు చెప్పేవాడని పెర్కొన్నారు. తాను గోల్డ్‌స్మిత్ అని తన వద్ద గోల్డ్ స్మిత్ కార్డు ఉందని దీని ద్వారా తక్కువ దరకు బంగారం కొనిస్తానంటూ ప్రజలను రమేష్‌చారి నమ్మించి డబ్బులు తీసుకుని సగం డబ్బుల వరకు బంగారం కొనిచ్చి మిగతా డబ్బులతో ఎంజాయ్ చేసేవాడని తెలిపారు. ఈ మోసాల కోసం హైదరాబాద్‌లోని ప్రగతినగర్‌లో మన తెలంగాణ ఫుడ్స్ అండ్ ఎలక్ట్రానిక్స్ ప్రొడక్ట్స్ పేరిట ఆఫీస్ నెలకొల్పి రిజిస్ట్రేషన్ కూడ చేయించుకున్నాడని ఎస్పీ తెలిపారు. జిల్లాలోని ముస్తాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఆదర్శ్ గౌడ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని, ఈ సంఘటనపై పూర్తి స్థాయిలో సిఐ సాదన్ కుమార్, సైబర్ క్రైం ఆర్ఎస్ఐ జునైద్‌లతో స్పెషల్ టీమ్ ఏర్పాటు చేసి దర్యాప్తు చేపట్టమన్నారు. కొద్ది రోజుల తరువాత తన వద్ద డబ్బులు అన్ని అయిపోవడంతో తిరిగి ఎవరినైనా మోసం చేయాలనే ఉద్దేశ్యంతో ముస్తాబాద్ మండలం ఆవునూర్ గ్రామానికి చెందిన ఆదర్శ్ గౌడ్ వద్దకు రాగా ఆధునిక సాంకేతికత ఆదారంగా శనివారం సాయంత్రం రమేష్‌చారిని అరెస్ట్ చేసినట్లు ఎస్పీ తెలిపారు. తమ దర్యాప్తులో బాగంగా తెలంగాణ వ్యాప్తంగా సుమారు 9 కోట్ల మేర లావాదేవీలు జరిగినట్లు తేలిందన్నారు. రమేష్ చారికి సంబంధించిన నాలుగు బ్యాంక్ ఖాతాలను సీజ్ చేసినట్లు తెలిపారు. ప్రజలు సైబర్ మోసాల పట్ల, మల్టీ లెవల్ బిజినెస్ చేసే వారికి దూరంగా ఉండాలని మీడియాలో వచ్చే ఉద్యోగ ప్రకటనలు చూసి మోసపోద్దని ఎస్పీ కోరారు. రమేష్ చారి చేతిలో మోసపోయిన వారి వివరాలను పోలీసులు వెల్లడించారు. ఈ సమావేశంలో డిఎస్పీ ఉదయ్ రెడ్డి, సిఐ సాదన్ కుమార్, ఎస్ఐ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# వెంకటేష్‌చే రజనీకాంత్ 'జైలర్' సాంగ్ రిలీజ్



సూపర్‌స్టార్ రజనీకాంత్, దర్శకుడు నెల్సన్ తొలిసారి కలిసి చేస్తున్న ప్రాజెక్టు 'జైలర్'తో ఫుల్ మీల్ ట్రీట్‌ను అందించబోతున్నారు.. యాక్షన్,కామెడీ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈచిత్రంలో రజనీకాంత్ టైటిల్ రోల్‌లో కన్పించనున్నారు.. ఈచిత్రాన్ని సన్ పిక్చర్స్‌పై కళానిధి మారన్ నిర్మిస్తున్నారు.. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నారు. ఈచిత్రం నుంచి సెకండ్ సింగిల్ ' హుకుం' పాటను మేకర్స్ విడుదల చేశారు. తెలుగు వెర్షన్ పాటను విక్టరీ వెంకటేష్ లాంచ్ చేశారు.. ప్రేక్షకులను ప్రతిసారి అలరించే అనిరుధ్ హుకుం.. పాట కోసం థంపింగ్ ట్యూన్ చేశారు.. బీట్‌లు వోకల్స్ హైలీ ఎనర్జిటిక్‌గా ఉన్నాయి... ఈ పాటకు భాస్కరభట్ల చక్కటి సాహిత్యం అందించారు.. రజనీకాంత్ పూర్తి మాస్ అవతార్‌లో తుపాకులు పేల్చుతూ కన్పించారు.. రజనీకాంత్ పవర్‌పుల్ స్క్రీన్ ప్రెజెన్స్ , స్వాగ్, డైలాగ్ డెలివరీ కచ్చితంగా అభిమానులను ఉర్రూతలూగిస్తాయని అంటున్నారు.. కావాలయ్య పాట ఇప్పటికే బ్లాక్ బస్టర్‌గా నిలిచింది.. హుకుం ..పాట ఇన్‌స్టెంట్ హిట్ అయ్యింది... బిగ్ స్క్రీన్స్‌పై పూర్తి విజువల్స్‌తో పాటను చూసినపుడు డబుల్ ఇంపాక్ట్‌ని ఇస్తుందని అంటున్నారు. ట్రైలర్‌లో ప్రధాన తారాగణం కన్పించారు.. జాకీష్రాఫ్, శివ రాజ్‌కుమార్, సునీల్, రమ్యకృష్ణ, వినాయకన్, మర్నా మీనన్ కీలకపాత్రల్లో నటిస్తున్నారు..మోహన్‌లాల్ అతిథి పాత్రలో కన్పించనున్నారు.. ఈచిత్రం ఆగస్టు 10న విడుదల కానుంది.. ఏషియన్ మల్టీప్లెక్స్ ప్రై.లి. ఈసినిమాను తెలుగు వెర్షన్‌లో విడుదల చేస్తోంది.

# ఎపి ఫిల్మ్ ఛాంబర్ ఎన్నికల్లో దిల్‌రాజు ప్యానల్ విజయంన



తెలుగు ఫిల్మ్ ట్రేడ్ కౌన్సిల్ ఎన్నికల సందడి పూర్తయింది. ఆదివారం ఉదయం 7 గంటల నుంచి ఆయా ప్రాంతాల్లో సందడి చోటుచేసుకుంది.. ఈసారి అధ్యక్ష పదవి కోసం సి.కళ్యాణ్, దిల్ రాజు మధ్య వార్ నడిచింది.. ప్రతి రెండేళ్లకోసారి జరిగే ఈ కీలక ఎన్నికల్లో మొత్తం 1567 మంది సభ్యుల ఓటర్లతో దిల్‌రాజు 563, సి.కళ్యాణ్‌కు 497 వచ్చాయి.. ఈ క్రమంలో జరిగిఆన ఫోటీలో దిల్‌రాజు గెలుపొందారు.. ఎగ్జిబిటర్లు, డిస్ట్రిబ్యూటర్లు, డైరెక్టర్లు, స్టూడియో ఓనర్లతో సహా పరిశ్రమలోని వివిధ విభాగాలకు చెందిన ఈ ఎన్నికైన సభ్యులు 2023 నుంచి 2025మధ్య కాలానికి సేవలందిస్తున్నారు. ప్రొడ్యూసర్ సెక్టార్‌లోని మొత్తం 12 స్థానాల్లో ఏడింటిని దిల్‌రాజు ప్యానల్ గెలుపొందింది. డిస్ట్రిబ్యూషన్ సెక్టార్‌లో రెండు ప్యానల్స్ నుంచి చెరో ఆరుగురు గెలపును అందుకున్నారు. ఎగ్జిబిటర్స్ సెక్టార్స్‌లో ఏకగ్రీవంగా ఎన్నికైనవారు కూడ దిల్‌రాజుకు మద్దతు ఇచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది.. స్టూడియో సెక్టార్‌లో గెలిచిన ఐదుగురిలో ముగ్గురు దిల్‌రాజు ప్యానల్ వారే కావటం విశేషం.. నిర్మాతల విభాగంలో దిల్‌రాజు ప్యానల్ నుంచి 12 మందిలో ఏడుగురు గెలుపొందారు.. దిల్‌రాజు, దామోదర ప్రసాద్, మోహన్ వడ్లపాటి, స్రవంతి రవికిశోర్, రవిశంకర్ యలమంచిలి, మోహన్‌గౌడ్‌లు నిర్మాతల విభాగంలో దిల్‌రాజు ప్యానెల్ నుంచి గెలిచారు. .దీంతో ఫిల్మ్ ఛాంబర్ వద్ద పండుగ వాతావరణం నెలకొంది.

# దుల్కర్ సల్మాన్ 'కింగ్ ఆఫ్ కోత'

దుల్కర్ సల్మాన్ హీరోగా నటిస్తున్న పాన్‌ఇండియా మాస్ ఎంటర్‌టైనర్ 'కింగ్ ఆఫ్ కోత'. జీ స్టూడియోస్, వేపేరర్ ఫిల్మ్స్ నిర్మిస్తున్న ఈచిత్రానికి అభిలాష్ జోషి ఈచిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు.. ఇప్పటికే విడుదలైన ఈచిత్రంలోని ప్రమోషనల్ కంటెంట్‌కు మంచి స్పందన వచ్చింది.. తాజాగా మ్యూజికల్ జర్నీని ప్రారంభించారు.. జేక్స్ బిజోయ్ సంగీతం అందిస్తున్నారు.. ఈచిత్రం నుంచి హల్లా మచారే అనే పాటను విడుదల చేశారు.. ఎనర్జిటిక్ ఫుట్ ట్యాపింగ్ నెంబర్‌గా ఈ పాటను బిజోయ్ స్వరపరిచారు.. ఎల్‌వి రేవంత్, సింధూజ శ్రీనివాసన్



ఎనర్జిటిక్‌గా పాడిన పాటకు కృష్ణకాంత్ సాహిత్యం అందించారు.. ఈ పాటలో దుల్కర్ సల్మాన్ మాస్ డ్యాన్స్ మూమెంట్స్ ఎంతగానో ఆకట్టుకున్నాయి.. జీ స్టూడియోస్, వేఫేరర్ ఫిల్మ్స్ నిర్మించిన ఈచిత్రం యూనిట్ కంటెంట్ యూనిక్ కంటెంట్... ఎంటర్‌టైన్‌మెంట్‌తో ప్రేక్షకులను అలరించనుంది.. ఈచిత్రంలో డ్యాన్సింగ్ రోజ్, ప్రసన్న, ఐశ్వర్యలక్ష్మి, నైలా ఉష, చెంటన్ వినోద్, గోకుల్ సురేష్ , షమ్మి తిలకన్, శాంతికృష్ణ, వడ చెన్నై శరణ్, అనిఖా సురేంద్రన్ వంటి ప్రముఖ తారాగణం ఉంది.. ఈచిత్రాన్ని ఈ ఏడాది ఓనం పండుగ కానుకగా విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నారు.

# ప్రతి ప్రేక్షకుడు చూడాల్సిన సినిమా: చిరంజీవి



టాలీవుడ్ లేటెస్ట్ సెన్సేషనల్ మూవీ 'బేబీ' మెగా కల్ట్ సెలబ్రేషన్స్, మెగాస్టార్ చిరంజీవి అతిథిగా ఘనంగా జరిగాయి.. ఈ కార్యక్రమంలో హీరోలు ఆనంద్ దేవరకొండ, విరాజ్ అశ్విన్, హీరోయిన్ వైష్ణవి చైతన్య, నిర్మాత ఎస్కేయన్,. దర్శకుడు సాయిరాజేష్., దర్శకుడు మారుతి తదితరులు పాల్గొన్నారు. చిరంజీవి మాట్లాడుతూ, టాలీవుడ్ లేటెస్ట్ సెన్సేషనల్ నుంచి 'బేబీ' మెగా కల్ట్ సెలబ్రేషన్స్ మెగాస్టార్ చిరంజీవి అతిథిగా ఘనంగా జరిగాయి.. కార్యక్రమంలో హీరోలు ఆనంద్ దేవరకొండ, విరాజ్ అశ్విన్, హీరోయిన్ వైష్ణవి చైతన్య, నిర్మాత ఎస్కేయన్, దర్శ కుడు సాయి రాజేష్, దర్శకుడు మారుతి తదితరులు పాల్గొన్నారు.. ఈసందర్భంగా మూవీ టీంకు షీల్డులను అందించి మెగాస్టార్ విషెస్ తెలిపారు.. అనంతరం మెగాస్టార్ చిరంజీవి మాట్లాడుతూ, నేను బేబీ సినిమా విజయోత్సవ సభకు వచ్చానా? లేక నా సన్మాన సభకు వచ్చానా? అర్థం కావటం లేదన్నారు. నన్ను అభిమానిస్తూ, ప్రేమిస్తూ వాళ్ల మనసులో మాటను నాకు చెబుతున్న నా అభిమానుందరికీ ధన్యవాదాలు అన్నారు.. పుత్రోత్సాహం ఎలా ఉంటుందో అనుభవిస్తున్నానని అన్నారు. అలాగే తముళ్ల అభివృద్ధిని చూసి ఆనందిస్తున్నానని అన్నారు. మమ్మల్ని మా సినిమాలను చూసి పొందిన స్ఫూర్తి ద్వారా సినిమా రంగంలోకి వచ్చానని, ఇలా తనకంటూ గుర్తింపు తెచ్చుకుంటూ విజయాలు సాధిస్తున్నారంటే అందుకు నాకంటే సంతోషించే వారు ఉండరని అన్నారు. కార్యక్రమంలో సినిమాటోగ్రాఫర్ బాల్‌రెడ్డి, సంగీత దర్శకుడు విజయ్ బుల్గానిస్, సంపూర్ణేష బాబు, హీరో విరాజ్ అశ్విన్, హీరోయిన్ వైష్ణవి చైతన్య, హీరో ఆనంద్ దేవరకొండ, దర్శకుడు సాయి రాజేష్, నిర్మాత ఎస్కేయన్, ప్రముఖ దర్శకుడు మారుతి ప్రసంగించారు.




# ఆడియెన్స్ స్పందన హ్యాపీగా ఉంది

## -'స్లమ్‌డాగ్ హజ్బెండ్' సక్సెస్‌మీట్‌లో యూనిట్

సంజయ్‌రావు, ప్రణవి మానుకొండ జంటగా నటించిన చిత్రం స్లమ్‌డాగ్ హజ్బెండ్... రీసెంట్‌గా విడుదలై హిలేరియస్ ఎంటర్‌టైనర్‌గా మంచి స్పందన అందుకుంది.. మైక్ మూవీస్ బ్యానర్‌లో మరో సక్సెస్‌ఫుల్ సినిమా అయ్యింది.. డాక్టర్ ఏఆర్ శ్రీధర్ దర్శకత్వం వహించారు.. ఈచిత్రం సూపర్ హిట్ టాక్ తెచ్చుకున్న నేపథ్యంలో సినిమా టీం తమ సంతోషాన్ని మీడియాతో పంచుకుంది. నిర్మాత అప్పిరెడ్డి మాట్లాడుతూ, మా సినిమాకు ఇంతమంచి విజయాన్ని అందించిన




తెలుగు ప్రేక్షకులకు థాంక్స్ అన్నారు.. యూనిక్ కాన్సెప్ట్‌తో సినిమాను చేసినట్టు తెలిపారు.. బి,సి సెంటర్లలో యూత్ నుంచి మంచి స్పందన వస్తోందన్నారు.. సిటీలో ఇంకా పికప్ కావాలన్నారు.. మాలాంటి నిర్మాతలకు సక్సెస్ వస్తే మరిన్ని మంచి చిత్రాలు చేస్తామన్నారు. దర్శకుడు శ్రీధర్ సినిమాను అందరికీ నచ్చేలా రూపొందించారని అన్నారు. ఈ వీకెండ్‌లోనూ మా సినిమా చూసి ఎంజాయ్ చేయండి అని అన్నారు. దర్శకుడు ఏఆర్ శ్రీధర్ మాట్లాడుతూ, మంచి సినిమా చేస్తే ప్రేక్షకులు ఆదరిస్తారు అనేందుకు మా చిత్రం నిదర్శనం అన్నారు.. ఒక కొత్త పాయింట్‌తో సినిమా చేశామన్నారు. అది ప్రేక్షకులకు రీచ్ అయ్యిందన్నారు. కలెక్షన్లు బాగున్నాయని తెలిపారు.. కార్యక్రమంలో హీరో సంజయ్‌రావు, హీరోయిన్ ప్రణవి, కమెడియన్ యాదమ్మరాజు, నిర్మాత వెంకట్ అన్నపరెడ్డి, బిజినెస్ హెడ్ రాజేందర్ తదితరులు మాట్లాడారు.

# 'ఖుషి' టైటిల్ సాంగ్‌కు అనూహ్య స్పందన

టాలీవుడ్ యంగ్ హీరో విజయ్ దేవరకొండ, స్టార్ హీరోయిన్ సమంత ప్రధాన పాత్రల్లో నటించిన లేటెస్ట్ మూవీ ఖుషి. శివ నిర్వాణ దర్శకత్వం వహిస్తున్నారు.. ఈచిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ నిర్మిస్తు



న్నారు.. ఈచిత్రాన్ని సెప్టెంబర్ 1న ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేయనున్నారు.. ఈమేరకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.. ఇప్పటికే ఈసినిమా నుంచి విడుదలైన ప్రచార చిత్రాలకు మంచి స్పందన వచ్చింది. ఈచిత్రం నుంచి రిలీజైన టైటిల్ సాంగ్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుం టోంది. ఈసాంగ్ ఇప్పటి వరకు 10 మిలియన్ వ్యూస్‌కు పైగా సొంతం చేసుకుంది..

# ఆ నలుపు పోవాలంటే !



ముఖంపై చిన్న మచ్చ వచ్చినా అది తగ్గే వరకూ ఏవేవో క్రీములు రాస్తుంటాం. అందమైన చేతులు, కాళ్ల కోసం మానిక్యూర్, పెడిక్యూర్ చేయిస్తూ ఉంటాం. ముఖంపై చిన్న మచ్చ వచ్చినా అది తగ్గే వరకూ ఏవేవో క్రీములు రాస్తుంటాం. అందమైన చేతులు, కాళ్ల కోసం మానిక్యూర్ పెడిక్యూర్ చేయిస్తూ ఉంటాం. కానీ మోకాళ్లు, కాలి మడమలు, మోచేతుల్ని మాత్రం నిర్లక్ష్యం చేస్తుంటాం. దీనివల్ల అక్కడి చర్మం గరుకుగా, నల్లగా మారుతుంది. ఇలాంటప్పుడు ఇంటి చిట్కాలతో ఈ సమస్యనెలా దూరం చేయొచ్చంటే..

**పచ్చిపాలు-బాదం :** ఐదు బాదం గింజలను తీసుకుని నాలుగు గంటలు పచ్చి పాలల్లో నానబెట్టి పేస్టులా చెయ్యాలి. దీనిని మోచేతులు, కాళ్లు, నల్లగా ఉన్న చోట రాసి ఆరాక శుభ్రం చేస్తే సరి. బాదంలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు చర్మాన్ని మెరిసేలా చేస్తాయి.

**కలబంద గుజ్జు :** చర్మ సమస్యలకు కలబంద మంచి మాయిశ్చరైజర్ లాగా పని చేస్తుంది. ఈ గుజ్జుని గురుకుగా ఉన్నప్రదేశాల్లో రాసి మృదువుగా మర్దన చేయాలి. ఆరాక చల్లటి నీటితో కడిగితే ఫలితం ఉంటుంది.

**నిమ్మరసం..** ఇది సహజ క్లీనరుగా పని చేస్తుంది. శరీరంపై పేరుకున్న మృతకణాలను సులభంగా తొలగిస్తుంది. నిమ్మచెక్క పై కొద్దిగా ఉప్పు వేసి మోచేతి, కాళ్లు, మడమలు పై రుద్దాలి. కొంత సేపు ఆగాక గోరువెచ్చని నీటితో శుభ్రం చేస్తే సరి. ఇలా వారానికి రెండు సార్లు చేస్తే మేలు.

**వెనిగర్:** పెరుగులో ఉండే లాక్టిక్ యాసిడ్ చర్మాన్ని కాంతిమంతం చేయడమే కాకుండా తేమగా ఉంచుతుంది. రెండు చెంచాల పెరుగులో మూడు చుక్కల వైట్ వెనిగర్ కలిపి నల్లగా ఉన్న ప్రాంతంలో రాయాలి. ఆరాక వేడి నీటితో కడిగితే సరి.

**చక్కెర..** స్పూన్ చక్కెరలో నాలుగైదు చుక్కలు ఆలివ్ ఆయిల్ వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని మోచేతులపై పదిహేను నిమిషాలు స్క్రబ్ చేసి గోరువెచ్చని నీటితో కడగాలి. ఆలివ్ ఆయిల్ చర్మాన్ని తేమగా ఉంచుతుంది. చక్కెర మృత కణాలను తొలగిస్తుంది. ❑

# ప్రపంచవ్యాప్తంగా అభిమానులు..



**కుస్తీ పోటీలకు డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ (వరల్డ్ రెజ్లింగ్ ఎంటర్‌టైన్‌మెంట్) పెట్టింది పేరు. ఈ టెలివిజన్ రియాలిటీ షోకు ప్రపంచవ్యాప్తంగా అభిమానులున్నారంటే అతిశయోక్తి కాదు. ఇందులో పాల్గొనే రెజ్లర్లకు గ్లోబల్ స్థాయిలో గుర్తింపు లభిస్తుంటుంది. అయితే ఈ పోటీల్లో పురుషుల హవానే ఎక్కువగా కొనసాగుతుంటుంది. మహిళలు ఇందులో అరుదుగా రాణిస్తుంటారు.**

కానీ కెనడాకు చెందిన నటాలియా మాత్రం ఈ రంగంలో 15 ఏళ్లకు పైగా రాణిస్తూ సూపర్‌స్టార్‌గా పేరు సంపాదించుకుంది. ఈ క్రమంలో ఆరు గిన్నిస్ రికార్డులను తన ఖాతాలో వేసుకుంది.


రెజ్లర్. అంతేకాదు ఆమె తాత స్టువర్ట్ కూడా ప్రముఖ రెజ్లర్. ఇతని పేరు మీద కెనడాలో రెజ్లింగ్ ఈవెంట్లు జరుగుతుంటాయి. వీరి స్ఫూర్తితోనే నటాలియా చిన్నప్పటి నుంచే రెజ్లింగ్‌పై మక్కువ పెంచుకుంది. ఇందుకోసం ప్రొఫెషనల్ రిజ్లింగ్‌తో పాటు మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణ తీసుకుంది. ఆ కుటుంబంలో రెజ్లింగ్‌లో శిక్షణ తీసుకున్న మొదటి మహిళ నటాలియానే కావడం విశేషం.

**మొదటి ఛాంపియన్‌షిప్‌లోనే....** నటాలియా తన రెజ్లింగ్ కెరీర్‌ను 2003లో ప్రారంభించింది. స్థానికంగా జరిగిన ఛాంపియన్‌షిప్‌లో పాల్గొనడం ద్వారా రెజ్లింగ్‌లోకి అడుగుపెట్టింది. ఆ తర్వాత ఇంగ్లాండ్, జపాన్‌లలో జరిగిన పలు ఛాంపియన్‌షిప్‌లలో పాల్గొంది. ఈ క్రమంలో 2005లో మొదటిసారి జరిగిన 'స్టాంపీడ్ ఉమెన్స్ ఫసిఫిక్ ఛాంపియన్షిప్'లో విజయం సాధించి తనకంటూప్రత్యేక గుర్తింపును తెచ్చుకుంది.

**అలుపెరగని ప్రయాణం...** నటాలియా రెజ్లర్‌గా గుర్తింపు తెచ్చుకోవడంతో 2007లో డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ (వరల్డ్ రెజ్లింగ్ ఎంటర్‌టైన్ మెంట్)తో ఒప్పందం చేసుకుంది. అప్పటి నుంచి దాదాపుగా 15 ఏళ్లుగా తన ప్రయాణాన్ని కొనసాగి స్తోంది. ఈ క్రమంలో అనేక పోటీల్లో పాల్గొంది. 2008 విక్టోరియాతో కలిసి మొదటిసారి స్మాక్‌డౌన్ పోటీల్లో పాల్గొంది. ఈ క్రమంలో 2010లో 'దివస్ ఛాపియన్ షిప్' 2017లో స్మాక్‌డౌన్ ఛాంపియన్‌షిప్'లను సొంతం చేసుకుంది. తద్వారా ఈ రెండు ఛాంపియన్ షిప్‌లు గెలుచుకున్న మొదటి మహిళగా ఘనత సాధించింది.

**గిన్నిస్ రికార్డులు ఇలా ....** నటాలియా రెజ్లింగ్‌లో ఎన్నో మరపురాని విజయాలను సొంతం చేసుకుంది. ఆమె ప్రతిభకు గుర్తింపుగా ఆరు గిన్నిస్ రికార్డుల్లో చోటు దక్కింది. ఇటీవలే జరిగిన ఓ కార్యక్రమంలో ఆమెకు ఈ అవార్డులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆమె గిన్నిస్ రికార్డుల గురించి తెలుసుకుందాం..

- డబ్ల్యూ డబ్ల్యూలో భాగంగా నటాలియా 1514 మ్యాచ్‌ల్లో పాల్గొంది. ఇందులో 663 విజయాలను సొంతం చేసుకుంది. అ క్రమంలో ఎక్కువ మ్యాచ్‌ల్లో



పాల్గొనడంతో పాటు అధిక విజయాలను నమోదు చేసిన మహిళగా రెండు గిన్నిస్ రికార్డులను దక్కించుకుంది.

- వరల్డ్ రెజ్లింగ్ ఎంటర్‌టైన్‌మెంట్‌లో భాగంగా స్మాక్‌డౌన్, రా (ఆర్ఎడబ్ల్యూ) మ్యాచ్‌లు జరుగుతుంటాయి. ఈ క్రమంల నటాలియా 200 స్మాక్‌డౌన్ మ్యాచ్‌లు, 174 రా మ్యాచ్‌ల్లో పాల్గొంది. వీటిలో కూడా అత్యధిక మ్యాచ్‌ల్లో పాల్గొన్న మహిళగా మరో రెండు గిన్నిస్ రికార్డులను సొంతం చేసుకుంది.
- డబ్ల్యూడబ్ల్యూఇలో లైవ్ మ్యాచ్‌లు కూడా జరుగుతుంటాయి. వీటిని 'రెజిల్ మేనియా'. ప్రీమియం లైవ్ ఈవెంట్ (పిఎల్ఇ)'గా పిలుస్తుంటారు. నటాలియా 8 రెజిల్ మేనియా, 75 ప్రీమియం లైవ్ ఈవెంట్స్‌లో పాల్గొంది. అలా మరో రెండు గిన్నిస్ రికార్డులను కొల్లగొట్టింది. దీంతో మొత్తంగా ఆరు గిన్నిస్ ఆరు గిన్నిస్ రికార్డులను తన ఖాతాలో వేసుకుంది.

**రెజ్లర్‌నే పెళ్లాడి !**

- నటాలియా తన చిన్ననాటి స్నేహితుడు టైసన్ కిడ్‌ని 2013లో పెళ్లి చేసుకుంది. ఇతను కూడా రెజ్లరే కావడం విశేషం.
- నటాలియా రింగ్ బయట కూడా మంచి పేరు సంపాదించుకుంది. ఆమె డబ్ల్యూడబ్ల్యూకి సంబంధించిన 8 వీడియో గేమ్స్‌లో పాల్గొంది.
- నటాలియా పలు సిరీస్‌ల్లోనూ నటించి మెప్పించింది. ప్రముఖ సిరీస్ 'టోటల్ దివాస్'లోని అన్ని భాగాల్లోనూ నటించింది.
- నటాలియా యుక్త వయసులో ఉన్నప్పుడు సేల్స్ ఉమన్‌గానూ పని చేసింది.
- నటాలియాకు పిల్లులంటే చాలా ఇష్టం తన పెంపుడు పిల్లుల కోసం ప్రత్యేకంగా ఇన్‌స్టాగ్రామ్ ఖాతను కూడా నిర్వహిస్తోంది. ❑

## చెలి చిట్కా

శ్వాస సంబంధ సమస్యలకు పుదీనా చక్కటి ఔషధంలా పనిచేస్తుంది. జలుబూ, గొంతునొప్పి లాంటి వాటిని వెంటనే తగ్గిస్తుంది. ఒక గిన్నెలో వేడినీటిని తీసుకుని దాంట్లో కొన్ని చుక్కల పుదీనా నూనె వేసి ఆవిరి పట్టు కున్నా ఉపశమనం లభిస్తుంది. ❑

# నిద్రపోయాక మాట్లాడండి !

**అతికోపం. ఏదైనా చెడ్డ అలవాటు.. మార్చుకోమని పిల్లలకు చెబితే ఓ పట్టాన మారరు. దీంతో ఒక్కోసారి చేయి చేసుకుంటూ ఉంటాం. అలాంటప్పుడు వాళ్ల నిద్రలోకి జారుకున్నాక చెప్పిచూడండి. లాభముంటుంది అంటున్నారు మానసిక నిపుణులు.**

❖ పిల్లల్లో మార్చాలనుకుంటున్న అలవాట్లేంటి? ఉదాహరణకి



తిండి దగ్గర పేచీలు, అతికోపం, కొట్టడం, పక్కతడిపేయడం.. ముందు వీటిని ఓ జాబితాగా రాసుకోవాలి. వాటిని వారు పడుకున్నాక తల, ఒళ్లు నిమురుతూ తీరు మార్చుకోమని చెప్పాలి. జాబితా అయిదు దాటకుండా చూసుకోవాలి. మరీ ఎక్కువైతే చిన్నారికి ఇబ్బందే.

❖ గొంతు మంద్రంగా ఉండాలి. నెమ్మదిగా మాట్లాడాలి. మీ ప్రేమనూ మాటల్లో వ్యక్తం చేస్తూ చెబితే ఇంకా మంచిది. కన్నా.. నేనూ అమ్మని. నువ్వంటే నాకు చాలా అంటే చాలా ఇష్టం. నీకు కొన్ని కబుర్లు చెప్పనా అంటూ మొదలు పెట్టండి.

❖. తర్వాత తనలో ఏవి మారితే బాగుంటుందో వాటిపై మాట్లాడాలి. అయితే మాటల్లో సానుకూలత కనిపించాలి. నీకు కోపం ఎక్కువగా వస్తోంది కన్నా. అది తగ్గించుకుంటే అందరూ నిన్ను ఇష్టపడతారు. తగ్గించుకో సరేనా.. కూరగాయలన్నింటినీ తినాలి. అప్పుడే కదా..నీకు బలమొస్తుంది. తినాలి సరేనా అంటూ మాట్లాడండి.

❖ ఇలా రోజూ 5 నిమిషాలు మాట్లాడితే సరిపోతుంది. అయితే రోజూ ఎంచుకున్న వాటినే చెప్పాలి. నెగెటివ్ వాక్యాలకు చోటివ్వొద్దు. కావాలంటే పేపర్ మీద రాసుకున్నా మంచిదే. ఇలా కనీసం నాలుగు వారాలు చెబితే మార్పు స్పష్టంగా కనిపిస్తుందట. బిడ్డ పడుకున్న గంట లోపు అయినా.. నిద్ర లేచే గంట ముందు అయినా మాట్లా డొచ్చు. నిజానికి ఇది ప్రపంచ వ్యాప్తంగా ఎప్పట్నుంచో వాడుకలో ఉన్నదేనట. ఆ సమయంలో మెదడు అంతశ్చే తనంగా పనిచేస్తూనే ఉంటుంది. మనం మాట్లాడే మాటలు మెదడులో నిక్షిప్తమై కోరుకున్న మార్పునకు కారణమవు తాయన్న మాట. ❑

# మొటిమలకు మంచి మందు

- టీ ట్రీ నూనె మొటి మలకు మంచి మం దు. ఇది చర్మంలో త్వరగా ఇంకి పోతుంది. దీంతో ముఖాన్ని రాత్రి సమ యాల్లో మృధువగా మర్దనా చేసుకుంటే మొటిమలు రాకుండా పరిరక్షిస్తుంది.
- తలలో చుండ్రు కూడా మొటి మలకు ప్రభావాన్ని చూపుతాయి. మరికొందరికి సబ్బు, షాంపూవంటివి మారినప్పుడు కూడా మొటిమలు వస్తాయి. కొందరిలో హార్మోన్ల ప్రభావమూ కారణమవుతుంది. వైద్యులను సంప్రదించి ఈ సమస్యనుంచి బయటపడాలి.
- మొటిమలు తగ్గుముఖం పడుతున్నప్పుడు చాలామంది గోటితో గిల్లుతుంటారు. దీన్ని వల్ల ఆ ప్రాంతంలో మచ్చలేర్పడి శాశ్వతంగా ఉండి పోతాయి. వీటిపై రోజుకి రెండుసార్లు పుచ్చకాయ రసం లేదా తేనె రాస్తే చాలు. మటుమాయం అవుతాయి. ముఖమూ కాంతులీనుతుంది. ❑

# చినుకుల్లో చింత లేకుండా..











**రెండు రోజులు గట్టిగా మబ్బేస్తే.. దుస్తులు ఆరబెట్టడం ఎలా? అనే చింత మొదలవుతుంది. ఆరని బట్టలు ముక్క వాసన వస్తుంటే ఇంట్లో ఉండటం కష్టమే. ఈ చిక్కులేకుండా చేస్తున్నాయీ స్టాండులు. తక్కువ స్థలంలోనే పిల్లల దుస్తులు, సాక్సులు, జేబురుమాళ్లు, లోదుస్తులు, చొక్కాలని ఇలా తేలిగ్గా ఆరేసుకోవచ్చు. బాల్కనీకి తగిలించుకొనే స్టాండులు కూడా వస్తున్నాయి. పెద్ద పెద్ద దుప్పట్లు ఆరబెట్టుకోవడానికీ స్పైరల్ స్టాండులు వస్తున్నాయి. మీరు ఓ సారి ప్రయత్నించండి..**





# శ్మశానంలో శివుడు



ఒకసారి పార్వతి 'నాథా కడిగిన ముత్యంలా కాకుండా ఒళ్లంతా బూడిద పులుముకుని శ్మశానాల్లో తిరుగుతావు. కపాలాలు, ఎముకలు, పాములు కంఠంలో ధరిస్తావు. ఆ దుర్వాసన ఎలా భరిస్తున్నావు? అనడిగింది. పార్వతీ భూతాలు శ్మశానాల్లో తిరుగుతూ ప్రజలను పీడిస్తున్నాయని బ్రహ్మదేవుడు కోరడంతో నేనొక తరుణోపాయం ఆలోచించాను వాటిని కఠినంగా శిక్షించాను. శరణుకోరిన వాటికి అభయమిచ్చి భూత గణాల్లో చేర్చుకున్నాను. ఆ సమస్య తీరడంతో ప్రజలు సంతోషించారు. కానీ మోక్షం మీద అనురక్తితో యోగులు శ్మశానాల్లో యోగసాధన చేయడం ఆరంభించారు. వాళ్లకి సాయపడాలని నేనూ అక్కడే ఉంటున్నాను. లోకంలో శీతలం. ఉష్ణం అని రెండు తత్వాలుంటాయి. ఈ జగత్తు అంతా సౌమ్యం (పొడిగా ఉండేవి, ఆహ్లాదకరమైనవి, చల్లనివి) ఆగ్నేయం (అగ్ని సంబంధం తీవ్రత కలిగినవి, భీకరమైనవి) అనే రెండింటి కలయికతో ఏర్పడుతున్నాయి. వాటిలో సౌమ్యతకు విష్ణువు, ఆగ్నేయానికి నేను అధిపతులం, రెండూ కలిసిన జగత్తును భరించడం వల్ల ఆగ్నేయ తత్వంతో పాతుకుపోయిన ఆకృతిని ధరించాను. లోక శ్రేయస్సే లక్ష్యం కదా! అంటూ బదులిచ్చాడు శివుడు. ❑

ఆధ్యాత్మికం

# టిఫిన్ అంటే విసుగొస్తోందా..

ఉదయాన్నే పిల్లలకు పెట్టే అల్పాహారం ఆరోగ్యంగానూ, రుచిగాను ఉండాలి. ఏ మాత్రం రుచి తగ్గినా తినేందుకు ఇష్టపడరు. రోజూ ఇదే ఇడ్లీ, దోశ పెట్టినా తినడానికి మారాం చేస్తారు. తృణధాన్యాలతో టిఫిన్లు ప్రయత్నిస్తే రుచితోపాటు పోషకాలూ అందుతాయంటున్నారు నిపుణులు.



**సజ్జలు :** సజ్జపిండిలో, పెరుగు, తాజా కూరగాయ ముక్కలు, తగినంత ఉప్పువేసి బాగా కలపాలి. ఈ పిండితో ఊతప్పం, పునుగులు వేసుకోవచ్చు. గ్రీన్ చట్నీతో తింటే చాలా బాగుంటుంది. కావాల్సినన్ని పోషకాలూ అందుతాయి.

**జొన్నలు..** వీటిలో ఫైబర్, ప్రొటీన్లు అధికం, దీన్ని రవ్వ పట్టిస్తే, ఉప్మా చేసుకొని కొబ్బరి చట్నీతో తినొచ్చు. గ్లూటెన్ రహిత పోషకాలు ఆరోగ్యంతో పాటు రోగనిరోధక శక్తిని పెంపొందిస్తాయి.

**అరికెలు :** వీటిల్లో క్యాల్షియం ఎక్కువ. కీళ్లనొప్పులు ఉన్నవారు క్రమం తప్పక తీసుకుంటే మంచి ఔషదం లాగా పనిచేస్తాయి. అరికెల్లో కొద్దిగా మెంతులు, మినపప్పు వేసి రాత్రంతా నానబెట్టి ఉదయాన్నే దోశలు వేసుకుంటే సరి.

వీటితో ఇడ్లీ, దోశ తెలిసిన విషయమే. ఇప్పుడు రాగుల సేమ్యా అమ్ముతున్నారు. దాంతో సాధారణ సేమ్యాతో ఉప్మా చేసుకున్నట్టే తేలికగా చేసుకోవచ్చు. దీంట్లో ఇనుము, క్యాల్షియం, ఫైబర్ అధికం. రక్తహీనతను కూడా దూరం చేస్తుంది. ❑

# బియ్యాన్ని ఇలా కూడా వాడచ్చు !




**సాధారణంగా బియ్యంతో ఏం చేస్తాం? అన్నం వండుకోవడం, ఇతర వంటకాలు తయారుచేసుకోవడం.. ఇవే మనకు తెలిసినవి! కానీ బియ్యాన్ని ఇంటి అవసరాల్లో భాగంగా వివిధ రకాలుగా వాడుకోవచ్చంటున్నారు నిపుణులు. అదెలాగో తెలుసుకుందాం రండి..**

- మొబైల్ ఫోన్, రిమోట్.. వంటి ఎలక్ట్రానిక్ పరికాలు అప్పుడప్పుడూ పొరపాటున నీళ్లలో పడిపోవడం లేదంటే తడవడం.. వంటివి జరుగుతుంటాయి. ఇలాంటప్పుడు వీటిని బియ్యం నింపిన డబ్బాలో బియ్యంతో కప్పి రెండు గంటల పాటు ఉంచాలి. తద్వారా వాటిలోని తేమను బియ్యం పీల్చుకోవడం గమనించచ్చు.
- బియ్యపు గింజల్ని పేర్చుతూ వివిధ రకాల అలంకరణ వస్తువులు తయారుచేయడం మనం అప్పుడప్పుడూ చూస్తుంటాం. ఓపిక ఉంటే మీరూ ఇలాంటివి సిద్ధం చేసుకోవచ్చు. ఇక ఈ గింజలకు రంగులు అద్దితే మరింత ఆకర్షణీయమైన డెకరేటివ్ పీసెస్ సిద్ధమవుతాయి. వీటికి సంబంధించి యూట్యూబ్‌లో బోలెడన్ని వీడియోలు చూడచ్చు. లేదంటే మీలోని సృజనకు పదును పెట్టచ్చు.
- కిచెన్ కప్‌బోర్డులు, రిఫ్రిజిరేటర్ల నుంచి అప్పుడప్పుడూ దుర్వాసనలు రావడం గమనిస్తాం. ఇలాంటప్పుడు బియ్యం నింపిన బౌల్‌ను ఆయా అల్మరాలు, ఫ్రిజ్‌లో ఓ మూలన ఉంచితే ఆ వాసనను బియ్యం పీల్చేసుకుంటుంది.



- డబ్బాలో నిల్వ ఉంచిన ఉప్పుకు తడి తగిలితే గట్టి పడుతుంది. అలా జరగకుండా ఉండాలంటే అందులో కొన్ని బియ్యపు గింజలు వేసి చూడండి!
- మామిడి, సీతాఫలం.. వంటి పండ్లను త్వరగా పక్వానికి తీసుకురావడానికి కొన్ని రకాల రసాయనాలను వాడుతుంటారు. అలాకాకుండా వాటిని బియ్యంలో కప్పి ఉంచితే సహజంగానే అవి త్వరగా పండుతాయి.
- బియ్యం కడిగిన నీళ్లు, అన్నాన్ని ఉడికించేటప్పుడు వేరు చేసిన గంజిలో బోలెడన్ని పోషకాలుంటాయి. ఈ నీటిని ముఖం, జుట్టు పాదాలు, గోళ్ల సంరక్షణకు.. వేర్వేరు పద్ధతుల్లో ఉపయోగించచ్చు.
- ఇక బియ్యం కడిగిన నీళ్లను కాయగూరలు, పండ్లను శుభ్రం చేసుకోవడానికి వాడుకోవచ్చంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో ఆ నీళ్లలో కాయగూరలు, పండ్లను పావుగంట పాటు ఉంచి.. ఆపై సాధారణ నీటితో మరోసారి శుభ్రం చేస్తే సరిపోతుంది.
- బియ్యాన్ని ఉడికించిన నీటి (గంజి)లో ప్రొటీన్లు, ఫైబర్, మెగ్నీషియం, మాంగనీస్, జింక్.. వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. కాబట్టి ఈ నీటిలో కాస్త ఉప్పు వేసుకొని తాగితే.. అందులోని పోషకాలు శరీరానికి అంది సంపూర్ణ ఆరోగ్యం సొంతమవుతుంది.
- గంజిని మొక్కలకు ఎరువుగా కూడా వాడచ్చంటున్నారు నిపుణులు. ఇందులో ఉండే పోషకాలు మొక్కల్ని చీడపీడల నుంచి రక్షిస్తాయని చెబుతున్నారు.



10 తేమ వల్ల కత్తులు, కత్తెర, వంటి కొన్ని వస్తువులు తుప్పు పట్టడం చూస్తుంటాం. అయితే వీటిని బియ్యం నిల్వ ఉంచే డబ్బాలో వేస్తే ఈ సమస్య ఉండదు.

- తేమ, హ్యుమిడిటీ ప్రభావం వెండి ఆభరణాల పైనా ఉంటుంది. తద్వారా అవికళ తప్పినట్లుగా కనిపిస్తాయి. అలాంటప్పుడు ఒక మెష్ బ్యాగ్‌లో బియ్యాన్ని నింపి.. వీటిని భద్రపరిచే బాక్సులో ఉంచితే ఆ తేమను బియ్యం పీల్చేసుకుంటుంది. అలాగే నిర్ణీత వ్యవధుల్లో ఆ బియ్యాన్ని మార్చడం మర్చిపోవద్దు. ❑




# ఫ్యాన్‌ను మంచితనంతో ఏడిపించేసిన కోహ్లీ...

## చిన్నారి కళ్లలో ఆనందం చూసి హ్యాపీ!

**ముంబయి:** వెస్టిండీస్‌తో జరిగిన రెండో వన్డేలో భారత జట్టు ఘోరంగా ఓడింది. అయితే ఈ మ్యాచ్ అనంతరం భారత సూపర్ స్టార్ విరాట్ కోహ్లి చేసిన పని ఎంతో మంది మనసులు గెలుచుకుంది. ఈ మ్యాచ్ చూసేందుకు వచ్చిన ఓ కుటుంబాన్ని కోహ్లి కలిశాడు. స్టేడియంలో నిలబడి కోహ్లి, కోహ్లి అంటూ ఒక చిన్నారి కేకలు వేయడం చూశాడీ మోడ్రన్ గ్రేట్. దీంతో అక్కడకు వెళ్లిన అతను ఆ కుటుంబాన్ని, చిన్నారిని కలిశాడు. ఈ సమయంలో తను స్వయంగా చేసిన బ్రేస్‌లెట్‌ను ఆ చిన్నారి కోహ్లికి అందచేశాడు. ఇది నేను వేసుకోనా? అంటూ దాన్ని తీసుకున్న కోహ్లి ఆ కుటుంబం ముందే దాన్ని తన చేలికి వేసుకున్నాడు. అనంతరం ఆ కుటుంబంతో కలిసి సెల్ఫీ తీసుకున్నాడు. టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ, సూర్యకుమార్ యాదవ్‌కూడా ఈ కుటుంబాన్ని కలవడం గమనార్హం. దీనికి సంబంధించిన వీడియోను బిసిసిఐ తన సోషల్ మీడియా ఖాతాలో పంచుకుంది. ఇది చూసిన ఫ్యాన్స్ కోహ్లి మంచి మనసును తెగ మెచ్చుకుంటున్నారు. ఈ ఘటన గురించి ఆ చిన్నారి పాప కూడా మాట్లాడింది. నేను కోహ్లి కోసం అరుస్తుంటే తను విని నా దగ్గరకు వచ్చాడు. అప్పుడే నేను నా చేతుల్తో చేసిన బ్రేస్‌లెట్‌ను తనకు ఇచ్చా అని ఆ పాప చెప్పింది. కోహ్లి ఇలా ఆ బ్రేస్‌లెట్ తమ ముందు వేసుకోవడం చూసి ఆనందంతో తన కళ్లలో నీళ్లు తిరిగాయని ఆ పాప తండ్రి చెప్పారు. తమ కుటుంబానికి క్రికెట్ అంటే చాలా ఇష్టమని, కోహ్లి అంటే ఇంకా ఇష్టమని అన్నారు.

# క్రికెటర్లకు అహంకారం ఎక్కువైంది!

## టీమిండియాపై మండిపడ్డ మాజీ లెజెండ్!





**న్యూఢిల్లీ:** విండీస్‌తో రెండో వన్డే ఓడిపోయిన టీమిండియాపై మాజీ లెజెండ్ కపిల్ దేవ్ మండిపడ్డారు. డబ్బు, స్టార్‌డమ్‌చూసే సరికి భారత క్రికెటర్లకు అహంకారం పెరిగిపోయిందని చెప్పాడు. తాజాగా ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో కపిల్ ఈ షాకింగ్‌కామెంట్స్ చేశాడు. తన సహచర ఆటగాడు సునీల్ గవాస్కర్ చేసిన వ్యాఖ్యలను కూడా గుర్తుచేశాడు. కొన్నిరోజుల క్రితం డబ్ల్యుటిసి ఫైనల్‌లో భారత జట్టు ఓడింది. ఆ సమయంలో సునీల్ గవాస్కర్ మాట్లాడుతూ ప్రస్తుతం జట్టులోని ఒక్క ప్లేయర్ కూడా సలహాల కోసం తన వద్దకు రాలేదని చెప్పాడు. అసలు మాజీ వద్ద సలహా తీసుకోవడానికే ఎవరూ ప్రయత్నించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశాడు. దీనిపై మాట్లాడిన కపిల్‌దేవ్ భారీగా డబ్బులు సంపాదించేసరికి భారత కుర్రాళ్లకు అహంకారం పెరిగిందని మండిపడ్డాడు. ఈ టీంలో పాజిటివ్ విషయం ఏంటంట వాళ్లు చాలా కాన్ఫిడెంట్‌గా ఉన్నారు. నెగిటివ్ ఏంటంటే మేం ఎవరిని ఏం అడగాల్సి న పనిలేదు అనే ధోరణి ఈ జట్టులో కనిపిస్తోంది. మా తరంలో అనుభవం ఉన్న వాళ్లు మనకు సాయం చేయగలరని నమ్మేవాళ్లం అనిచెప్పాడు. మనదగ్గర భారీగా డబ్బులు ఎక్కువైనప్పుడు కొన్నిసార్లు యారొగెన్స్ వచ్చేస్తుంది. ఈ క్రికెటర్లు తమకు అంతా తెలుసు అనుకుంటున్నారు. అదే తేడా. నన్నడిగితే చాలా మంది ఆటగాళ్లకు సాయం అవసరం ఉందనిచెప్తా. సునీల్ గవాస్కర్ అక్కడ ఉన్నప్పుడు తనతో ఎందుకు మాట్లాడరు? అక్కడ ఇగో ఏముంటుంది? అని నిలదీశాడు. ప్రస్తుతం క్రికెటర్లు మేం అద్భుతమైన ప్లేయర్లం, మాకు ఎవరి సలహా అక్కర్లేదు అనుకుంటున్నారు. వాళ్లు నిజంగానే సత్తా ఉన్న క్రికెటర్లే కావచ్చు. కానీ అదనంగా లభించే సహాయం ఇంకొంచం ఉపయోగపడుతుంది కదా. యాభై సీజన్ల క్రికెట్ చూశాడంటే తనకు ఏవో కొన్ని విషయాలు తెలిసే ఉంటాయి. ఒక్కసారి అవి వింటే మన ఆలోచన మారొచ్చు అని కపిల్ అన్నాడు.

# డేవిడ్ వార్నర్ ప్రపంచ రికార్డు

**న్యూఢిల్లీ:** ఆసీస్ వెటరన్ ఓపెనర్ డేవిడ్ వార్నర్ ప్రపంచ రికార్డు నెలకొల్పాడు. టెస్ట్‌ల్లో అత్యధికసార్లు 100 పరుగుల ఓపెనింగ్ భాగస్వామ్యాలు నెలకొల్పిన ఆటగాడిగా చరిత్ర సృష్టించాడు. యాషెస్ సిరీస్ 2023లో భాగంగా ఇంగ్లండ్‌తో జరుగుతున్న అయిదో టెస్ట్ నాలుగో రోజు ఆటలో ఉస్మాన్ ఖ్వాజాతో తొలి వికెట్‌కు సెంచరీ భాగస్వామ్యాన్ని నమోదు చేయడంతో వార్నర్ ఈ రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. ఈ క్రమంలో అతను జాక్‌హాబ్స్, గ్రేమ్ స్మిత్, అలిస్టర్ కుక్‌ల పేరిట సంయుక్తంగా ఉన్న రికార్డును అధిగమించాడు. ఈ జాబితాలో మైఖేల్ అథర్టన్, వీరేంద్ర సెహ్వాగ్ మూడో స్థానంలో ఉన్నారు. కాగా, యాషెస్ ఆఖరి టెస్ట్‌లో ఇంగ్లండ్ నిర్దేశించిన 384 పరుగుల లక్ష్యాన్ని ఛేధించేందుకు బరిలోకి దిగిన ఆసీస్ 38 ఓవర్లలో వికెట్ నష్టపోకుండా 135 పరుగులు చేసింది. ఈ దశలో వర్షం మొదలు కావడంతో అంపైర్లు మ్యాచ్‌ను నిలిపివేశారు. ఆసీస్ గెలుపుకు ఇంకా 249 పరుగుల దూరంలో ఉంది. డేవిడ్ వార్నర్, ఉస్మాన్ ఖ్వాజా క్రీజ్‌లో ఉన్నారు. యాషెస్ 2017,18 సిరీస్ తర్వాత తొలిసారి శతక భాగస్వామ్యం నమోదైంది.

# ధోని నిద్రపోతుండగా విడియో తీసిన ఎయిర్‌హోస్టెస్

## మండిపడుతున్న నెటిజన్లు



**న్యూఢిల్లీ:** టీమిండియా మాజీ కెప్టెన్ మహేంద్రసింగ్ ధోనీకి ఎంతటి ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంటుందో తెలిసిందే. ప్రపంచవ్యాప్తంగా క్రీడాభిమానులే కాకుండా ఇతర జట్లలోని ఆటగాళ్లు అతడిని ఆరాధిస్తారు. అతడి కనిపిస్తే చాలు ఫొటోలు, వీడియోలు తీసుకునేందుకు ఉత్సాహం చూపిస్తారు. ఈ క్రమంలో పలువురు హద్దులు దాటి కూడా ప్రవర్తిస్తున్నారు. ఈ నేపథ్యంలో ధోనీకి సంబంధించిన ఓ వీడియో బయటకు రాగా దీనిపై సామాజిక మాధ్యమాల్లో చర్చ జరుగుతోంది. ఇటీవల ఓ విమానంలో ధోనీ భార్య సాక్షితో కలిసి ప్రయాణించాడు. అయితే అతడు నిద్రపోతున్న సమయంలో ఎయిర్‌హోస్టెస్ ఒకరు ధోనీకి తెలియకుండా వీడియో తీసి సామాజిక మాధ్యమాల్లో షేర్ చేశారు. ఈ వీడియోలో ధోనీ ప్రశాంతంగా నిద్రపోతుండగా పక్కనే సాక్షి కనిపిస్తున్నారు. ధోనీ ఇక్కడే ఉన్నారు. చూడండంటూ ఈ వీడియో తీసిన ఎయిర్ హోస్టెస్ ఆ పక్కనే నవ్వుతూ కనిపిస్తున్నారు. అయితే ఇది ఎప్పుడు ఎక్కడ జరిగిందో తెలియరాలేదు. తమ అభిమాన ఆటగాడు ప్రశాంతంగా నిద్రపోతున్న వీడియోను చూసి పలువురు సంతోషం వ్యక్తం చేస్తుండగా విమాన సిబ్బంది ప్రవర్తనపై మరికొందరు విమర్శలు గుప్పిస్తున్నారు. దోనీ ప్రైవసీని గౌరవించాలని సూచిస్తున్నారు. ధోనీ, సాక్షిల ప్రైవసీపై ఇది దాడిలాంటిది. ఇది పూర్తిగా తప్పు అని మండిపడుతున్నారు. ఆ ఎయిర్ హోస్టెస్‌కు బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని ఎవరైనా చెప్పండి. ఇతరుల గోప్యతకు భంగం కలిగించకుండా ఉండేలా అవగాహన కల్పించండి అంటూ ఆ విమానయాన సంస్థపై ధ్వజమెత్తుతున్నారు. ఇక మహీ ఈ ఐపిఎల్‌లో చెన్నై జట్టును విజేతగా నిలబెట్టిన విషయం తెలిసిందే. ఆ తర్వాత అతడు మోకాలి సర్జరీ చేయించుకున్నాడు. ధోనీ కోలుకుంటున్నాడని సాక్షి ట్విటర్‌లో వీడియో పోస్టు చేసి తెలిపింది.

# ఐటి కంపెనీల్లో తగ్గుతున్న ఉద్యోగులు

**ముంబై, జులై 30:** గత వారం రోజులుగా దేశంలోని టాప్ టెక్ దిగ్గజ కంపెనీలు తమ త్రైమాసిక ఆర్థిక ఫలితాలను విడుదల చేస్తున్నాయి. అవి కంపెనీల వాస్తవ పరిస్థితులకు అద్దంపడుతున్నాయి. ముఖ్యంగా కంపెనీలు భవిష్యత్తుపై కంపెనీలు ప్రధానంగా ఉత్తర అమెరికా, యూరప్ మార్కెట్లపై తమ ప్రాజెక్టులకోసం భారీగా ఆధార పడి ఉన్నాయి. వివరంగాపరిశీలిస్తే, తొలి త్రైమాసికంలో టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్, ఎల్‌అండ్‌టి టెక్నాలజీ సర్వీసెస్, పెర్సిస్టెంట్ ఈ త్రైమాసికంలో ఉద్యోగుల సంఖ్యను పెంచిన నాలుగు కంపెనీలుగా ఉన్నాయి. ఈ క్రమంలో



ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. మొదటి త్రైమాసిక ఫలితాల్లో అన్ని కంపెనీల్లో కామన్‌గా కనిపించిన అంశాలు ఉద్యోగుల నియామకాలు, ఖర్చుల మదింపు, తగ్గిన ఆదాయపు అంచనాలు, ఏఐపై పెరుగుతున్న కంపెనీల ఫోకస్. అయితే ఇప్పుడు ఎక్కువ మంది టెక్కీలను ఆందోళనకు గురిచేస్తున్న అంశం మాత్రం ఆగిపోయిన నియామకాలు, పెరుగుతున్న ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ వినియోగం. ఈ క్రమంలో టాప్-10 భారతీయ ఐటి కంపెనీలు తమ ఉద్యోగుల సంఖ్యను గత యేడాది ఇదే కాలంతో పోలిస్తే తక్కువగా నమోదు చేశాయి. తొలి త్రైమాసికంలో ఈ కంపెనీల్లో మొత్తం ఉద్యోగుల సంఖ్య 21,327 తగ్గగా, కొత్తగా 69,634 మందిని మాత్రమే రిక్రూట్ చేసుకున్నాయి. నాస్కామ్ మార్చి నెలలో విడుదల చేసిన నివేదిక ప్రకారం భారత టెక్ రంగంలో మొత్తం 54 లక్షల మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. పైగా దేశీయ ఐటి టిసిఎస్ నికరంగా 523 మందిని, పెర్సిస్టెంట్ నికర ప్రాతిపదికన 241 మందిని, ఎల్‌టిటిఎస్ అత్యధికంగా 1,159 మంది టెక్కీలను రిక్రూట్ చేసుకున్నాయి. ఇదే క్రమంలో చాలా కంపెనీలు ప్రాజెక్టులు లేక ఎంపిక చేసిన టెక్కీలను ఆన్‌బోర్డ్ చేయకుండా ఆలస్యం చేస్తున్నాయి. ఇదిలా ఉండగా, బయటి పరిస్థితులతో భయపడుతున్న చాలా మంది టెక్కీలు ఉద్యోగాలు మారేందుకు వెనకడుగు వేస్తున్నారు. దీని కారణంగా అట్రిషన్ రేటు గంలో కంటే తక్కువగా నమోదైంది. అయితే అట్రిషన్ కారణంగా మానేసిన ఉద్యోగుల స్థానాల్లో కొత్త వారిని నియమించుకోకుండా కంపెనీలు ఖాళీలను అలాగే ఉంచుతున్నాయి. రానున్న త్రైమాసికంలో కూడా పరిస్థితులు ఇలాగే కొనసాగవచ్చని, నియామకాల్లో ఎలాంటి దూకుడు కనిపించడం లేదని స్టాఫింగ్ సంస్థలు చెప్పనడం టెక్కీలను ఆందోళనకు గురిచేస్తోంది. చాలా కంపెనీలు ఇప్పటికే తమఉద్యోగుల వేతన పెంపులను వాయిదా వేయగా, వేరియబుల్ పే విషయంలోనూ కోతలు విధించిన విషయం విదితమే.

# ఎల్‌ఐసి నుంచి 'జీవన్ కిరణ్'

**న్యూఢిల్లీ, జులై 30:** ప్రభుత్వ రంగ అతి పెద్ద బీమా సంస్థ ఎల్‌ఐసి కొత్త టర్మ్ పాలసీని విడుదల చేసింది. జీవన్ కిరణ్ పేరుతో తెచ్చిన ఈ పాలసీ నాన్-లింక్డ్, నాన్-పార్టిసిపేటింగ్ ఇండివిడ్యువల్ సేవింగ్స్ అండ్ లైఫ్ ఇన్సూరెన్స్ ప్లాన్. ఈ టర్మ్ ప్లాన్ తీసుకున్న పాలసీదారులకు మెచ్యూరిటీ పూర్తయిన తర్వాత ప్రీమియం మొత్తం వెనక్కి ఇచ్చేస్తారు. ఒకవేళ పాలసీ సమయంలో అనుకోని ప్రమాదం జరిగితే కుటుంబ సభ్యులకు ఆర్థికంగా భద్రత ఉంటుంది. సాధారణ టర్మ్ పాలసీల తరహాలో కాకుండా ఇందులో పాలసీ సమయంలో బీమా మొత్తానికి హామీతో పాటు మెచ్యూరిటీ సమయంలో ప్రీమియం సొమ్మును వాపసు ఇవ్వడం జరుగుతుంది. ఎల్‌ఐసి జీవన్ కిరణ్ పాలసీకి 18 యేళ్లు అర్హత వయసు. గరిష్టంగా 65 యేళ్లు ఉండొచ్చు. మెచ్యూరిటీ కనీస వయసు 28 సంవత్సరాలుగా నిర్ణయించగా, గరిష్టంగా 80 సంవత్సరాలుగా ఎంచుకోవచ్చు. 10 నుంచి 40యేళ్ల పాలసీ టర్మ్‌తో ఇది అందుబాటులో ఉంటుంది. బీమా హామీ కనిష్టంగా 15 లక్షల రూపాయలు కాగా, గరిష్ట మొత్తానికి పరిమితి లేదు. ప్రీమియం 3వేల రూపాయలు ఉండగా, సింగిల్ ప్రీమియం 30వేల రూపాయలు. యేడాది లేదా ఆరు నెలలకు ఒక సారి ప్రీమియం చెల్లించే వీలుంటుంది. ఇంకా ఈ పాలసీని నేరుగా లేదా సంస్థ అధికారిక వెబ్‌సైట్ ద్వారా తీసుకోవచ్చు.







# ఐటిఆర్ దాఖలుకు ముగుస్తున్న గడువు!

**న్యూఢిల్లీ, జులై 30:** ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు మొత్తం 5.03 కోట్ల పన్ను రిటర్నులు దాఖలయ్యాయని ఐటి శాఖ వెల్లడించింది. జులై 31తో ఆదాయ పన్ను రిటర్నుల దాఖలు చేయడానికి గడువు ముగియనుంది. ఈ నేపథ్యంలో రిటర్నులు దాఖలు చేయని పన్ను చెల్లింపుదారులు ఫైల్ చేయాలని ఐటి శాఖ ట్విట్టర్ ద్వారా తెలియచేసింది. ఇదే సమయంలో రిటర్నుల దాఖలు చేసే గడువును పొడిగించాలని పన్ను చెల్లింపుదారుల నుంచి అభ్యర్థనలు వస్తున్నాయి. ఇప్పటి వరకు దాఖలైన రిటర్నులలో 4.46 కోట్ల రిటర్నుల ఇ-వెరిఫికేషన్ పూర్తయిందని, అందులో 2.69 కోట్ల ఐటిఆర్‌లను ప్రాసెస్ చేసినట్లు ఐటి శాఖ తెలిపింది. ఐటిఆర్ దాఖలుకు సంబంధించి చెల్లింపులు కానీ, ఇతర సందేహాలు, సహాయానికి ఐటి విభాగం హెల్ప్‌డెస్క్‌లు అందుబాటులో ఉంచనున్నట్లు స్పష్టం చేసింది. కాల్స్, లైవ్ చాట్‌ల, వెబ్‌ఎక్స్ సెషన్‌లు, సోషల్ మీడియా ద్వారా సహకారం అందిస్తున్నామని ఐటి శాఖ పేర్కొంది. గడువు లోగా ఐటి రిటర్నులను చెల్లించకపోతే ఆదాయ పన్నుచట్టంలోని సెక్షన్ 234ఏ ప్రకారం, చెల్లించాల్సిన పన్ను మీద నెలకు ఒకశాతం సాధారణ వడ్డీ విధించబడుతుంది. అదే విధంగా రూ.5 లక్షల కంటే తక్కువ ఆదాయం ఉన్న వారికి రూ.1000 జరిమానా ఉంటుంది. రూ.5 లక్షల కంటే ఎక్కువ ఆదాయం ఉన్న పన్నుచెల్లింపు దారులకు రూ.5వేలవరకు ఫైన్ అమలవుతుంది.




# క్రెడిట్ సూసీ బ్యాంకులో కొలువుల కోత!

**వాషింగ్టన్, జులై 30:** సంక్షోభంలో చిక్కుకున్న క్రెడిట్ సూసీ బ్యాంకు ఉద్యోగులకు త్వరలో ఉద్వాసన తప్పదని ఒక నివేదిక వెల్లడించింది. ఈ క్రెడిట్ సూసీ బ్యాంకును స్విట్జర్లాండ్ దిగ్గజ బ్యాంకు యుబిఎస్ టేకోవర్ చేస్తున్న విషయం విదితమే. ఈ రెండు బ్యాంకుల విలీనాన్ని యుబిఎస్ ప్రారంభించిందని, క్రెడిట్ సూసీలోని వేలాది మంది ఉద్యోగులు త్వరలో తొలగింపు నోటీసులు అందుకోనున్నారని కూడా ఆ నివేదిక వెల్లడించింది. క్రెడిట్ సూసీ బ్యాంకును 3.5 బిలియన్ డాలర్లకు కొనుగోలు చేయడానికి గత మార్చి నెలలో యుబిఎస్ అంగీకరించింది. ఇక అప్పటి నుంచి దీని ప్రభావం ఉద్యోగాలపై కచ్చితంగా ఉంటుందని ఊహాగానాలు ఊపందుకున్నాయి. విలీనం అనంతరం క్రెడిట్‌సూసీలోని చాలామంది ఉద్యోగులను తొలగించే యోచనలో యుబిఎస్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ సెర్గియో ఎర్మోట్టి ఉన్నట్లు పేర్కొంది. ప్రపంచవ్యాప్తంగా క్రెడిట్ సూసీకి చెందిన 30వేల నుంచి 35వేల ఉద్యోగాల కోత ఉంటుందని ఊహాగానాలు వ్యక్తం అవుతున్నాయి. గత సంవత్సరం చివరి నాటికి యుబిఎస్, క్రెడిట్ సూసీ బ్యాంకుల్లో కలిపి ప్రపంచవ్యాప్తంగా 1,20,000 మంది ఉద్యోగులు ఉన్నారు. వీరిలో 37 వేల మంది స్విట్జర్లాండ్‌లోనే పని చేస్తున్నారు. దీనిపై వ్యాఖ్యానించడానికి యుబిఎస్ నిరాకరించింది.




# పెరిగిపోతున్న సైబర్ మోసాలు..

**న్యూఢిల్లీ, జులై 30:** డిజిటల్ ఇండియా మిషన్ వేగవంతమైన పురోగతిని సాధించింది. ఇది ఆర్థిక లావాదేవీలను మరింత సులభతరం చేసింది. ప్రస్తుతం ప్రజలు చిన్న చిన్న లావాదేవీలను కూడా డిజిటల్‌గా చేస్తున్నారు. దీంతో పాటు దేశంలో సైబర్ దుండగుల మోసాల వల కూడా వేగంగా విస్తరిస్తోంది. ఈ అంశంపై ఆర్‌బిఐ నివేదిక నిజంగా ఆందోళన కలిగిస్తోంది. డిజిటల్ మోసాలను అరికట్టేందుకు ఆర్‌బిఐ పట్టు బిగించింది. అన్ని రకాల మోసాల కేసులను రిపోర్ట్ చేయడం ఇప్పుడు తప్పనిసరి అని సెంట్రల్ బ్యాంకు తెలిపింది. ఆన్‌లైన్ మోసాలను నిరోధించేందుకు బ్యాంకులు ఎలాంటి ఏర్పాట్లు చేశాయని గట్టిగా ప్రశ్నిస్తోంది. ఆర్‌బిఐ 2022-23 వార్షిక నివేదిక ప్రకారం 2021-22 ఆర్థిక సంవత్సరంలో మొత్తం 9,097 మోసాలు జరిగాయి. 2022-23లో ఈ సంఖ్య 13,530కి పెరిగింది. కాబట్టి మోసాల సంఖ్య దాదాపు 48 శాతం పెరిగింది. అయితే ఈ మోసాల్లో నష్టపోయిన మొత్తం 49 శాతం తగ్గింది. మోసంలో నష్టపోయిన డబ్బు మొత్తం తగ్గింది అంటే దేశంలో చిన్న చిన్న మోసాల సంఖ్య పెరిగింది అని అర్థం. డిజిటల్ మోసాల గురించి చెప్పుకుంటే, 2021-22 సంవత్సరంలో మొత్తం 3,596 డిజిటల్ మోసాలు నమోదయ్యాయి. ఇది 2022-23 ఆర్థిక సంవత్సరంలో 6,659 కేసులకు పెరిగింది. ఆ విధంగా డిజిటల్ మోసాలకు సంబంధించిన కేసులు చాలా సంవత్సరాలలో రెట్టింపు అయ్యాయి. 2022-23 సంవత్సరంలో దేశంలో మొత్తం 30,252 కోట్ల రూపాయల విలువైన బ్యాంకింగ్ సంబంధిత మోసాలు జరిగాయని ఆర్‌బిఐ నివేదిక పేర్కొంది. ఇందులో లోన్స్‌కు సంబంధించిన మోసాలు 28,792 కోట్ల రూపాయలు. ఇది 95 శాతానికి సమానం. వీటిలో చాలా వరకు లోన్స్ పేరుతో మోసం చేశారు. దేశంలో ఎక్కువ మోసాలు డిజిటల్ చెల్లింపుల ద్వారా అంటే ఆన్‌లైన్ లావాదేవీల ద్వారా జరుగుతున్నాయి. సైబర్ దుండగులు ఒటిపి అడగడం ద్వారా ప్రజల కార్డులు అలాగే వారి యుపిఐ ఉపయోగించి మరిన్ని మోసాలకు పాల్పడుతున్నారు.








Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.